FOR the figures and word "4th January 1954" SUBSTITUTE the figures and word '9th January 1954" in the amendment recommended by the Governor.

[9th January 1954

III Point of order re: GOVERNOR S MESSAGE

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— On a Point of order, Sir ఈ message మనకు గవర్నరు పంపించటానికి వీలులేదని అంటున్నాను. ఎందుకంటే reconsideration కు పంపించటానికి యిది మనబిల్లుకాదని, అందుచే వీలులేదనే నా contention. ఇక్కడికి పంపించటానికి వీలులేదని నా point of order.

Mr. SPEAKER :—Governor has no power under the Constitution అని point of order raise చేయ్యండి. దీనికి మీరు పంపించుకొనే objections, amendments, సాయంకాలము 8 గంటల లోపుగా పంపించమని నేను చెబుతున్నాను.
(Interruption)

Point of Order సంగతి నేను చెప్పాను. That can be raised at the time when the Bill is placed before the House for consideration. కనుక మీ amendments మాత్రం యీదినం 3 గంటలలోపుగా దయచేసి పంపించండి.

Sri T. NAGI REDDI — దీనిలో ఒక చిన్న information కావాలి. Reconsideration of clause of the Bill అని పెట్టారు. కాని నా ఉద్దేశ్యము reconsideration of the Bill అని కాకుండా, మిగతా clauses తో బాటు మా amendments పెట్టటానికికూడా అవకాశముంటుందని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే ఆ anomaly ప్రకారం, Chief Minister కు 5 వందలు, Parlia - ment Secretary కు 6 వందలు జీతాలు అని పాసుచేశాము. ఈనాడు Ministers కు 750/- రూపాయలు Chief Secretary కు నాలుగువందలో, మూడువందలో, ఒకవందో గా pass చేయటానికి యీ సభకు అధికారముపుందని చెబుతున్నాను. ఎందుకంటే, దానికి దీనికి లంకె కలిగిన బిల్లుకాబట్టి clause 8 మాత్రమే సవరించాలని చెప్పటం అసమంజసమని అంటున్నాను.

Mr. SPEAKER:—ఏ ఏవిషయాలపైన reconsider చేయవలసివుంటుందంటారో, అలాంటప్పుడు అసలు పంపించటానికి వీలులేదని అంటున్నారో as and when each question comes up for decision of the House, I will give my ruling.

Sri M. VEERABHADRAM:—ఈ బిల్లు ఎప్పుడు చర్చకు వస్తుంది ?

Mr. SPEAKER:—ఇవ్వాళ 6 గంటలకు తీసుకుంటాము.

Sri. VAVILALA GOPALAKRISHNAIAH —,— తమరు చెప్పిందిఅంతా సరే, ఒకచిక్కుమాత్రం వస్తుంది. "Anomoly" అని అంటున్నారే 'Anomaly" అని మారిస్తే, సరిపోతుందేమో.

Mr. SPEAKER . I have only read the message received from the Governor. All questions connected with it and all points of order can be raised when the Bill comes before the House.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఇది అసలు జీవితంవరకు అయితే, మాకుఅభ్యంతరములేదు. Amendments మీరు పంపించమని చెప్పుతున్నారు. అవి పంపిస్తే శాసనసభలో introduce చేయడం జరుగుతుందా ? ఏ ఏ clauses చేసారో వాటిని బట్టి మేము పంపించే amendments నిలబడతాయా ?

Mr. SPEAKER :— ఇందాక సమాధానం చెప్పాను. Either relevant or irrelevant అన్ని amendments కూడా పంపించదలిస్తే, పంపించండి. All those will be considered. There is nothing useful in putting further questions or raising points of order in this గనుక మీరు పంపించ దలచుకుంటే పంపించండి. The Bill has already been placed before the House. మీరు పంపించే amendments అన్నీకూడాconsideration కు వస్తవి.

III Budget For 1953—54.—(contd.)

Voting of Demands For Grants —(contd.)

Demand No XVII - Public Health

The Hon. Sri D. SANJIVAYYA — On the recommendation of the Governor, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 21,33,000 under Demand XVII-Public Health."

అధ్యక్షా! ఇప్పుడు మనము చర్చించనున్న అంశము ప్రజా ఆరోగ్యానికి సంబంధించినది. ఈ ఆరోగ్యశాఖక్రింద రెండు ఉపశాఖలున్నవి. ఒకటి వైద్యము, రెండవది ప్రజా ఆరోగ్యం. సాధారణంగా ఈ వైద్యశాఖ బడ్జటు సమావేశాలలో చర్చకు వచ్చేది. ఈనాడు ఆరోగ్యశాఖ చర్చకురావడం నాకు సంతోషముగాఉంది. పార్టీలీడర్లు అంశాలకలసి ఆరోగ్యశాఖకు ప్రాముఖ్యంఇచ్చినందుకు వారిని అభినందించుచున్నాను. Prevention is Better Than Cure అన్నట్లు రోగాలు రాకపోతే డాక్టరులు, ఆసుపత్రులు అవసరంఉండదు. ముఖ్యముగా ఈప్రివెంటివ్ మెజర్సు ఏ విధముగా తీసుకుంటున్నారో అందరకు తెలిసినదే. వాటిలో ముఖ్యమైనవ్యాధులు ఏవిధముగా వస్తున్నవో వాటిని ఆరోగ్యశాఖ ఏవిధముగా అరికట్టుచున్నదో అది చెబుతాను. డైరెక్టరు, జిల్లాఅధికార్లు, హెల్తుఇనస్పెక్టర్లు, శానిటరీ ఇనస్పెక్టర్లు రూరలు పార్ట్సుకుపోయి బాధ్యతవహించలేదు. స్థానిక సంస్థలకు ఆ పూచీ ఇచ్చివున్నారు. కాని ప్రభుత్వం కొంతఖర్చు భరిస్తుంది. జీతాలకు 75%, కొంత మందులమీద భరిస్తుంది. ఇప్పుడు కలరా, ప్లేగు, ఏవిధముగావస్తూవున్నవి చూచాము. ఆంధ్రరాష్ట్రంలో ఎక్కువగా రావడానికి వీలులేదు. ప్రస్తుతం రెండుజిల్లాలలోమాత్రం ప్లేగుఉంది. అనంతపురంజిల్లా మడకసిరా, హిందూపురం. చిత్తూరుజిల్లా మదనపల్లి, పుంగనూరు, కుప్పం తాలూకాలలో ప్లేగుఉంది. అధికారుల శ్రద్ధ, చర్యల వల్ల ఈ వ్యాధిని అరికట్టకలిగినాము.

ఇక కలరా, స్ఫోటకం ఎక్కువగా లేవు. ఈ సంవత్సరం చాలా విపరీతముగా వ్యాపించినవి. దానికి కారణము; 5, 6 సంవత్సరాలుగా వర్షాభావంగా ఉండి ఇప్పుడు కుంభవృష్టిగా వర్షాలు పడడమే అని చెబుతున్నారు. గోదావరి వరదల తరువాత వ్యాధి ఏ విధముగా ప్రబలిందో మనము చూసేము.

ఇంకొకటి ముఖ్యము. మలేరియా ఎక్కడ పడితేఅక్కడే ఉంది. అయితే కొన్నిప్రాంతాలకు మాత్రం హెచ్చుగాఉంది. ఇటువంటి ప్రాంతాలలో దోమలబాధనుండి ప్రజలను కాపాడడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. చిత్తూరు, బళ్ళారి

Regional Offices ఉన్నవి. 7000 స్క్వేరు మైళ్ళువారికి రివార్డు ఇస్తున్నాము. ఇదిగాక ఏజన్సీ ప్రాంతాలు ఉన్నవి. నేనుఇంకా చూడలేదు. అక్కడవ్యాధులు విపరీతముగా ఉన్నవి. మలేరియాకాక ఇంకావ్యాధులు ఉన్నవి అంటున్నారు. ప్రభుత్వం శ్రద్ధతీసుకొంటునేఉన్నది. పాడేరు, క్రిష్ణాదేవిపేట, చింతపల్లి, అరకు వేలీరోడ్డు మలేరియా నివారణా పనులు జరుగుచున్నవి. అరకు వేలీలో భూమిని సేద్యానికి తయారు చేసినారు. చిన్నచిన్న స్కీములు 17 ఉన్నవి. Technical Co-operative Aid అని ఒకటిఉంది. దానివల్ల మనకు ఎంతోలాభముకల్గుతుంది. D. D. T. ట్రాన్సుపోర్టు స్ప్రేయింగు ఎక్విప్మెంటు ఉచితముగా ఇస్తారు. 20000 ప్రజలకు లాభము అధికముగా ఉంటుంది. భారత ప్రభుత్వంతో సంప్రతింపులుజరుగు తున్నవి.

యాజు (yoz) అనే రోగము ఒకటిఉం . అది కోయవారికే వస్తుంది. కాబట్టి దానిని కోయరోగం అంటారట. 36000 మందికి ఉంది. ఈవిషయాలలో ప్రభుత్వం శ్రద్ధతీసుకొనడమేకాక W.H.O. శాఖ వారు కొంతసహాయము చెస్తామన్నారు. ప్రస్తుతం భద్రాచలం, నూగూరు తాలూకాలలలో ఉపయోగపరచటానికి ప్రయత్నంచేస్తాము. పాడేరు, క్రిష్ణాదేవిపేట, ఎల్విను పేటలకు కూడా ఇస్తాము. W.H.O. వారు 5 జీపులు కావలసినంత పెన్సిలును ఇచ్చినారు. తక్కిన పరికరములు కూడా ఇచ్చారు. ఇవి మద్రాసునుంచి వచ్చిన తరువాత పని ప్రారంభించుతాము.

తరువాత ఈ ఆరోగ్యశాఖ క్రింద rural water supply ఉన్నది. పల్లెప్రాంతములలో నీటి వసతి సంకల్పించుటకుగాను ఈ scheme ఉద్దేశింపబడినది. ఈ scheme కు ఆరోగ్యశాఖక్రింద 6 నెలలకు 9 లక్షల 20 వేల రూపాయల మొత్తం కేటాయించ బడినది. కాని ఈ rural water supply scheme క్రింద జరిగే అంతా Revenue Board Supervision క్రింద District Collector ల యాజమాన్యంక్రింద జరుగుచున్నది. ఆరోగ్యశాఖ వారికి బాధ్యతలేదు, Supervision తప్ప మునిసిపాలిటీలు, మేజర్ పంచాయితీలు, వీనిలో నీటిసరఫరా schemes కూడా ఈ

schemes క్రిందకే వస్తాయికానీ, వీటికి ఖర్చయ్యే మొత్తం ఈ Demand క్రింద చేర్చలేదు. ఇంక Municipalities లో Drainage Schemes, water Supply Schemes ఏర్పాటు చేసే విషయంలో 1948 వ సంవత్సరంలో ఒక committee ని ఏర్పాటుచేయడమైనది. ఆ కమిటీ వారు ఇచ్చిన Priority List ఉన్నది, ఆ List ప్రకారం పనిజరగవలసి వున్నది. చాలా కాలం స్థానిక సంస్థలదగ్గర డబ్బులేని కారణాన పనులు మొదలు పెట్టబడలేదు. ఆంధ్రప్రభుత్వాన్ని 1 కోటిరూపాయలు యివ్వవలయునని కోరడమైనది. విశాఖపట్టణంలో 12 వేలరూపాయలను loans corporation అనే దానిక్రింద పెట్టిఉన్నారు. 1 కోటి రూపాయలతో water supply, Drainage schemeలు పెట్టాలని అనుకొంటున్నాము. ఇక దీనిమీద చర్చసాగించవలసినదని సభ్యులను స్పీకర్ గారి ద్వారా కోరుతున్నాను.

Mr. SPEAKER :- The motion is—

"That the Government be granted a sum not exceeding Rs. 21, 33, 000 under Demand XVII—Public Health"

Sri M. VEERABHADRAM-Mr. Speaker, Sir, I move "that the allotment of Rs. 21, 33, 000/— under Demand No. XVII—Public Health be reduced by Rs. 100/—"

(524) Sri K. KRISHNA RAO,— Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To discuss the failure of the Government

1. to tackle the recent out-break of cholera epidemic in Nellore District,
2. to provide quick motor transport to persons in rural parts of Nellore District affected with cholera, to isolation hospital in Nellore,
3. to take quick steps to improve the sanitary conditions, or to provide water supply to all parts of Nellore Town).

(167) Sri S. VEMIAH.

(168) Sri B. APPALASWAMY— Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To urge the Government to abolish the State wide transfers of Health Inspectors, (2) to express disagreement for the inadequate allotment of money (3) to urge on the Government for B. C. G. campaign to wipe out T.B. and (4) to establish Lepers Home in each district Head-quarters hospital)

(41) Sri VAVILALA GOPALAKRISHNAIAH- Sir, I move To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

విధానం చర్చించుటకు.

Sri K. RAMIAH CHOWDARY— Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000 for Public Health by Rs. 100

ప్రభుత్వ విధానమును చర్చించుటకు.

(99 and 114) Sri B. LAKSHMINARSA RAJU- Sir, I move To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(1) ఆరోగ్యమును గురించి ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు.

(2) ఆరోగ్యమును గురించి పల్లెటూళ్ళలో జరుగు అశ్రద్ధను గూర్చి ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు.

(228) Sri P. NARASIMHA REDDI— Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To discuss the failure of the Government to take effective steps to prevent the spread of leprosy)

(239) Sri N. SIVARAMI REDDI— Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To discuss the failure of the Government to take effective measures to prevent outbreak of cholera, typhoid and other epidemics)

(265) Sri Y. V. KRISHNA RAO—Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To discuss the Public Health policy in so far as it relates to Agency Tracts)

(270) Sri T. LAKSHMINARAYANA REDDI—Sir, I move To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To discuss the failure of the Government to take immediate steps to Stop Cholera deaths in Kottacheruvu and surrounding villages. (2) Failure of the Government to take up Penukonda water supply scheme).

(440) Sri S. KASI REDDI —Sir, I move

To reduce the allotment of Rs. 21,33,00/- for Public Health by Rs. 100

(To discuss the failure of the Government to provide the staff with the minimum equipment of medicines and also jeeps at urgent times, to attend cholera patients.)

(500) Sri A NEELADRIRAO REDDI—Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Rs. 100

(To draw the attention of the Government to the urgent necessity of sinking drinking water wells in the rural areas.)

(541) Sri R. SIDDANNA GOWD — Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000 for Public Health by Rs. 100

(To discuss the need for starting anti-malarial operations by spraying D.D.T. in the Madakasira Taluk of Anantapur.)

(472) Sri C. V. K. RAO —Sir, I move

To reduce the allotment of Rs. 21,33,000/- for Public Health by Re. 1

(To take immediate steps to improve the Government Headquarters Hospital at Kakinada.)

Mr. SPEAKER :—All other cut motions on the Demand will be deemed to have been moved and discussion will take place on all.

Sri T. POTHA RAJU— అధ్యక్షా ! ఈ ప్రజారోగ్యానికి సంబంధించినటువంటి ఈ Demand పై చర్చచేయునపుడు ప్రజారోగ్యశాఖవిషయం చెప్పవలసియున్నది. ఈ ఆరోగ్యశాఖ చాలా అనారోగ్యంగా పనిచేస్తోందని చెప్పవలసివస్తుంది. ఉదాహరణకు ఈ బడ్జెట్‌లో Provision చూచినట్లైతే మొత్తం ఆంధ్రదేశంలోఉన్నటువంటి 2కోట్ల జనాభాయొక్క ఆరోగ్యానికి బాధ్యతవహించి చూడవలసినదానికి ప్రభుత్వం మొత్తం 2 లక్షల రూపాయలను కేటాయించినది. 9 లక్షల 20 వేల రూపాయలను Rural Water Supply Scheme నకు కేటాయించబడింది. కాని పల్లెప్రాంతములలో అసలు ఈ Schemes క్రింద ఏమీ పనులు ఇంకా ప్రారంభించడమే లేదు. Rural ప్రాంతములలో Health Propaganda కు 4వేల రూపాలను, గ్రామాలలో ప్రజారోగ్యవిషయములనుగురించి, ఆరోగ్యమును కాపాడుకొనే విధానములను ప్రజలలో ప్రచారంచేయుటకు 4 వేలరూపాయలు, Development Schemes కు 12 వేల 400 రూపాయలును, అంతాకలిసి 9 లక్షల 50 వేలరూపాయలు ప్రజారోగ్యం విషయమై ఖర్చుపెట్టబడుతుంది. అంటే ప్రభుత్వం ప్రజలయొక్క ఆరోగ్యం విషయంలో చాలాఅశ్రద్ధ చూపిస్తోందో, వేరే చెప్పవలసిన అవసరంలేదు,

ఆరోగ్య విషయంలో మంత్రిగారు లెక్కలు చూపి కొన్ని అంటు వ్యాధులను గురించి మాత్రం చెప్పి వాటి నివారణకు మాత్రమే ప్రభుత్వం పూనుకొంటున్నట్లు సూచించారు. మంత్రిగారు చెప్పిన ప్రధానమైనటువంటి అంటువ్యాధులు మన రాష్ట్రంలో విపరీతంగా ఉన్నాయని, వాటి నివారణోపాయములను సూచిస్తూ వాటిని గురించి చెప్పారు. మన రాష్ట్రంలో ఉన్న కొన్నివ్యాధులను గురించిచెప్తూ వాటిని గురించే ప్రభుత్వం శ్రద్ధతీసుకుని నివారణకు ప్రయత్నములు చేస్తున్నారని తెలుస్తున్నది. మన రాష్ట్రంలో తీవ్రరూపంలో ఉన్న వ్యాధులు చాలా ఉన్నాయి. ఇపుడు మనరాష్ట్రంలో చాలాప్రాంత

ములలో బోద అనే వ్యాధి వ్యాపించి యున్నది. ఈ వ్యాధి అటు విశాఖపట్నంనుంచి తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లాలలో వ్యాపించి ఇప్పుడు కృష్ణాజిల్లాలోనికి కూడా ప్రాకుతోంది. ఇది మన రాష్ట్రంలో చాలా తీవ్రంగా వ్యాపించియున్నది.' ఈ వ్యాధికి సంబంధమైన కొన్ని ఫొటోలు తీసుకువచ్చాను. అవి నర్సాపురం తాలూకా ఆచంట గ్రామమునకు సంబంధించినవి. ఆ గ్రామంలోను ఆ చుట్టుపట్ల గ్రామాలలోను ఈవ్యాధి ఎంత తీవ్రమైన రూపంలో నున్నదో తెలుస్తుంది.

వీటిని ఆరోగ్యశాఖామంత్రిగారికి యిస్తున్నాను. ఈ వ్యాధి తీవ్రమైన రూపందాల్చింది. అందుచేత ఈ ఫొటోలను మంత్రిగారికి సమర్పిస్తూ ప్రభుత్వదృష్టికి ఈ వ్యాధినిగురించి కొన్ని విషయాలను తెస్తూ ఈ వ్యాధిని నిర్మూలించుటకు సత్వరమైన చర్యలను తీసుకోవాలని కోరుతున్నాను. తరువాత మనరాష్ట్రంలో క్షయవ్యాధి అతి తీవ్ర పరిస్థితిలో నున్నది. బడ్జెట్‌నుబట్టి చూస్తే ఈ క్షయవ్యాధి నిర్మూలనానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకుంటున్నట్లు కన్పించదు క్షయవ్యాధి ఇప్పుడు దేశంలో చాలా విపరీతంగా వ్యాపిస్తోంది. దీనిని వ్యాపించకుండా నిరోధించడానికి ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొనవలసి యుంటుంది. ఇక పోతే శిశుమరణాలు, బాలింత మరణాలు మనరాష్ట్రంలో విస్తారంగా ఉన్నాయి. ఈ మధ్యవచ్చిన రిపోర్టులనుబట్టి చూస్తే ప్రతి 1000 మందికి 5 మంది చనిపోతున్నారు. 51 రిపోర్టులో ప్రతి 1000 మందికి 118 మంది చనిపోతున్నట్లు తెలుస్తున్నది. వీటిని తగ్గించడానికి ప్రభుత్వ ఆరోగ్యశాఖ వారు ఏమీ సరైన చర్యలు తీసుకోనట్లు స్పష్టమౌతోంది. తరువాత ఏజన్సీ ప్రాంతంలోని ప్రజలు చాలామంది Malaria జబ్బుతో బాధపడుతున్నారు. అక్కడ "యాస్" వ్యాధికూడా చాల తీవ్రమైన రూపం దాల్చుతున్నది. అక్కడి ప్రజలు ఈ రెండు వ్యాధులతోను చాలా బాధలు పడుతున్నారు. వీటి బారినుండి ఏజన్సీ ప్రజలను తప్పించడానికి ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలి ప్రపంచ ఆరోగ్య సంస్థతోనో, అమెరికాతోనో జరిగిన ఒప్పందంవల్ల వచ్చిన సహాయంవల్లనో మన రాష్ట్రంలోగల వ్యాధులను సత్వరమే నిర్మూలించుటకు మన ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవలసి యుంటుంది. ఇంతవరకు ఏమీ చర్యలు తీసుకొంటున్నట్లు కన్పించదు. ఇపుడు కృష్ణాజిల్లాలో దివితాలూకాలో దివిసీమలలోని ప్రజలు Malaria తో చాలా విపరీతంగా బాధపడుతున్నారు. అక్కడ ప్రభుత్వారోగ్యశాఖవా

లేమీ చర్యలు తీసుకోబడంలేదు. అసలు fundamental గా అక్కడ ఆరోగ్య విషయకమైన పనులు ఏమీ చేయుడంలేదు.

తరువాత కలరావ్యాధి మనరాష్ట్రంలో చాలాచోట్ల చాలా ఉధృతంగా ఉంటున్నది. ఈ కలరావ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం తీసుకొంటున్న ఇప్పటి చర్యలు ఏ మాత్రం చాలవు. బోద, మలేరియా, క్షయవ్యాధుల నివారణకు ఎలాంటి Measures తీసుకోబడలేదు. పల్లెప్రాంతములలో ఏజన్సీ ప్రాంతములలో ప్రభుత్వం శ్రద్ధవహించి అక్కడి ప్రజలకు ఆరోగ్యసౌకర్యములను కలుగజేయవలయునని నేను మనవిచేస్తున్నాను ఇపుడు మనరాష్ట్రంలో ప్రజల ఆరోగ్యపరిస్థితులు చాలాక్లిష్టమైనవి.

ఆరోగ్యశాఖ Department వారు ప్రమాదకరమైన పెద్ద పెద్ద ప్రధానమైన వ్యాధులను అరికట్టడానికి సరియైన ప్రయత్నములను చేస్తున్నట్లు కనబడదు. ఇంక పల్లె ప్రాంతములలోని గ్రామాలలో నీటి సప్లయికి సరైన పనులు ఇంకా జరగడంలేదు. అచ్చటి ప్రజలు మంచినీటి సరఫరాలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ళకు మంచినీటి సరఫరా వెంటనే చేయవలసిన బాధ్యత ఈ Department పైనున్నది. ఈ ప్రజారోగ్యం విషయంలో ఈ బడ్జెట్‌ను బట్టిచూస్తే ప్రభుత్వం ప్రధాన విషయములపై శ్రద్ధచూపి సరియైనచర్యలు తీసుకొనడంలేదని స్పష్టమవుతోంది.

కాబట్టి వుదాహరణకు ఒక Bezwada Muinicipality విషయం చెప్తున్నాను. పూర్వం చాలా తీర్మానాలు వచ్చినవి. ప్రజలు ఇచ్చే విరాళలమీద ఆధారపడి తీర్మానాలుచేశారు. Bezwada 1,60,000 జనాభావున్నారు. వారికి water supply చాలకుండావుంది. వారువిపరీతమైన వ్యాధులతో బాధపడుచున్నారు. కావున protected water supplyగూర్చి ప్రభుత్వంఅశ్రద్ధచూపుతున్నా municipalities local boards కొంత డబ్బుయిస్తున్నా ప్రభుత్వం grant చేయకుండా వున్నారు. ప్రజలు తరవున municipality water supply సరిగాలేదు. కాబట్టి నీటిని క్లోరినేట్‌చేసి సరఫరా చేయమని ప్రభుత్వమును కోరియున్నా యింతవరకు ప్రభుత్వం దీని విషయమైన శ్రద్ధ తీసుకోలేదు. సుమారు floating population 2 లక్షల జనభా వున్న యీ విజయవాడ municipality వారు ప్రభుత్వమును మంజూరు చేయమంటే ధానికీ ప్రభుత్వము వారు

డబ్బులేదు, కాబట్టి grant చేయు వీలులేదని చెప్పారు. కనుక బెజవాడ ప్రాంతాలలో protected water supply చేయవలసిందని, water chlorinate చేయవలసిందని కోరుచున్నాము. దీనికి municipality యున్నా, ప్రజలును వారు పూర్తిసహాకారము యిస్తారు కాబట్టి వాటిని పూర్తిచేయడానికి వీలుంటుంది. files లో యివన్నీ వుంటాయి. గాని యీ water supply scheme అమలు పర్చుకొనుటకు ప్రజలను loans raise చేసుకొంటామని చెప్పినప్పుడు కూడా అలాంటివాటిని అమలుపర్చడానికి ప్రభుత్వమునకు grant చేయుటకు యేమి యిబ్బందులు ఆటంకములు వున్నాయో, నాకు కనబడడంలేదు. వచ్చే వేసవికాలంలో నీరులేక ప్రజలు యెట్టి విపరీత కష్టాలకు లోనవుతారో ప్రభుత్వము గుర్తించడంలేదు. కనుక ప్రభుత్వము grant యిచ్చినయెడల, మంజూరుకాబడే 9 వేలరూపాలతో ఒక వెయ్యిబావులు త్రవ్విస్తామని. నీటిని chlorinate చేయమని, ముందు మీరు Protected Water Supply Scheme అమలు పర్చమని, అందుకు ప్రభుత్వం తీవ్రంగా అలోచించ వలసిన అవసరంవుంది.

Sanitation కు సంబంధించిన సూచనలు కొన్ని వున్నవి. మ్యునిసిపల్ కార్మికులవిషయంలో ప్రధానమైన బాధ్యత, ప్రభుత్వమునకు ప్రజలకు మధ్యవుంది. 1953 సంవత్సరం మార్చి నెలలో కార్మికులందరు తీవ్రమైన సమ్మెకట్టి, ఆందోళనచేయగా, ప్రభుత్వము వాళ్ళకు యింటి అద్దె యలవెన్సుకుగాను మూడురూపాయలు మంజూరుచేశారు. ఈవిషయంలో విశాఖపట్టణంలోగూడ కార్మికుల మహాసభ జరిపి వాళ్ళ అభిప్రాయాలు తీర్మానాలరూపంలో యివ్వాళో, రేపో, తెలియజేయబోతున్నారు. సమ్మెకూడా ప్రారంభంచేయబోతున్నారు. వీరికి 3 రూపాయలు యింటి అలవెన్సుయిస్తె, యీ కొద్దిసొమ్ముకు వాళ్ళకు యిల్లు ఎక్కడదొరుకుతుంది? ఈమధ్య వాళ్ళకు జీతాలుగూడా ఆలస్యముగా యిస్తూవచ్చారు. ప్రస్తుతపరిస్థితులనుపట్టి వాళ్ళకుయిచ్చే యింటిఅద్దె యలవెన్సు, వారికియిచ్చేజీతములో కలిపివేస్తె కొంతవరకు ఆందోళన తగ్గుతుంది. విజయవాడ నగర పారిశుద్ధ్యాన్ని కాపాడే మ్యునిసిపల్ పాకీపనివారి పరిస్థితి చాలా దుర్భరముగావుంది. వారు యింటింటికి తిరిగే వారుగనుక వారు అనారోగ్యముగా వుండకుండావుండాలంటే వారికి తగినదుస్తులను, చెప్పులను ఇవ్వవలసి యుంటుంది. వారు పారిశుద్ధ్యము కొఱకై యింటింటికి వెళ్ళవలసియుంటున్నప్పుడు వారు రోగాలను,

క్రిములను (germs) యింటింటికి మోసుకొని పోయే అవకాశము వుంటుంది గనుక వారికి ప్రభుత్వము రక్షణదుస్తులు పరికరాలు ఇవ్వవలసి వుంటుంది కాబట్టి ప్రభుత్వము municipality కి తగిన గ్రాంట్సునిచ్చి యీ కార్మికులకు కలుగజేయవలసిన సౌకర్యాలు ఏర్పాటుచేయాలి. ప్రభుత్వం ఈ విషయములో సరియైన దృక్పథముతో ఆలోచించి అన్ని విధములా, ప్రజల శ్రేయస్సుదృష్ట్యా సదుపాయాలు, వసతులు కలుగ జేయాలి. డ్రైనేజిస్కీమునుగురించి చూస్తే ఆంధ్రప్రాంతములో ఏపట్టణమునకును డ్రైనేజిస్కీము అనేది ఇంతవరకు లేనేలేదు. విజయవాడ మునిసిపాలిటీవారు ఎన్నోఏండ్లనుంచి దీని విషయములో ప్రపోజల్సు ప్రభుత్వానికి పంపి దాన్ని సమ్మతించమనిన్నీ, డబ్బువిషయములోగూడా నగరప్రజలవద్ద సేకరించుటకు వీలగుతుందనిన్నీ. చెప్పి, ఆందోళన పరచి నప్పటికి, ప్రభుత్వము యింతవరకు ఏవిధమైన చర్య తీసుకోకుండా, యీ స్కీమును శాంక్షనుచేయక కాలయాపన చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో విజయవాడకన్న పెద్దపట్టణము వేరేలేదు. నేను యీమధ్య తమిళనాడులో మధుర పట్టణము చూచివచ్చాను. అక్కడమాదిరిగా విజయవాడలోగూడా యీ స్కీమును అమలుకుతెస్తే, ప్రజలకు సౌకర్యము ఏర్పడుతుంది. ప్రజలు funds యివ్వటానికి సిద్ధంగావున్నారని ఎన్నోసార్లు ప్రభుత్వదృష్టికి తెచ్చియున్నాము. ప్రభుత్వము యీ విషయములో శీఘ్రగతిని తగుశ్రద్ధ వహిస్తేనేగాని, యీ స్కీమును అమలులోనికి తీసుకురావటానికి వీలుండదు. విజయవాడ నగరఅభివృద్ధి విషయములో ప్రజలు ప్రభుత్వానికి అప్పుయిస్తామని చెబుతున్నప్పుడు ప్రభుత్వానికి తగిన encouragement ప్రజలనుంచి లభిస్తున్నప్పుడు, కావలసినధనం సేకరించి యీ స్కీములు అమలుకుపెట్టడము అవసరము. యీ స్కీములకుగాను 160 పంపులు శానిటరీ యింజనీయరుగారిని అడగగా, వారు యిప్పుడు డబ్బులేదు, అందుచేత యీ స్కీమును అంగీకరించేఅవకాశము లేదంటున్నారు. ప్రజలు యీ విషయము ప్రభుత్వ దృష్టికి తెమ్మనమని యింజనీయరును అడిగారు. దానిమీద 30 పంపులు మాత్రమే. శాంక్షనుఅయి వచ్చినవి. ఇది నగరమునకు ముఖ్యమైనది. పెద్దస్కీము అయియున్నది. మ్యునిసిపాలిటీవారుగూడ డబ్బుయిస్తాము. అనిగూడ ప్రభుత్వానికి తెలియజేశారు. యీ స్కీమును త్వరలో అమలుపరచకపోతే, ప్రజల ఆరోగ్యానికి భంగముకలుగుతుంది. గనుక ప్రభుత్వము వారు ఇందుకుగాను ఒక లక్ష రూపాయలు ఇచ్చినట్లైతే, పదిలక్షల రూపాయలు ప్రజలవద్దనుంచి లోన్సును raise చేయు

టానికి అవకాశమువుంటుందని తెలియజేశారు. కాబట్టి యీ స్కీములన్ని త్వరలో ప్రభుత్వము అములుపరిస్తే ప్రజల ఆరోగ్యపరిస్థితి అరికట్టడానికి వీలవుతుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ఈ డిమాండును నేను అంగీకరించడమనేది అక్రమమని భావిస్తున్నాను. ప్రజారోగ్యము విషయములో ప్రభుత్వము చేసినటువంటి, చేస్తూవున్నటువంటి పనులకుగాను యిప్పుడు ప్రభుత్వము కేటాయించిన పదిలక్షలరూపాయల పద్దులో తొమ్మిదిలక్షలరూపాయలు నేను చెప్పిన డ్రైనేజిస్కీమున్నూ Protected Water Supply-Scheme న్నూ, మొదలైన స్కీములకుగాను ఖర్చుచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ స్కీములు ఇదివరకెన్నడో చేయాల్సియున్నది. ఇంతవరకు చేయకపోవడము చాలా విచారకరమైన విషయము కాబట్టి ప్రభుత్వము ఇప్పుడైన దీని అవసరము గుర్తించాలి. కనుక నేను యీ cut motion ను బలపరుస్తూ యీ డిమాండును త్రోసివేయాలనిచెబుతూ యింతటితో ముగిస్తున్నాను.

Mr. SPEAKER :— The number of speakers is large and hence I am allowing five minutes' time to each member.

Sri G. LATCHANNA:— అధ్యక్షా, ఇప్పుడు యీ Health మీద మాట్లాడుకోవలసి వచ్చినపుడు మనకు వ్యవధి తక్కువ, విషయాలు యెక్కువగాను వున్నవి. ఈ విషయాలనన్నిటిని ప్రభుత్వదృష్టికి తీసుకురావలెనని నేను అనుకొంటున్నాను. ముఖ్యంగా గ్రామీణప్రాంతాలలో వైద్యసహాకార విషయములో మనకు చాల బాధలు వున్నాయని చెప్పకోక తప్పదు. అందుచేత మా జిల్లాలోని, ప్రజలు కొందరు చాలకష్టాలు అనుభవించవలసి వస్తోంది. శ్రీకాకుళం జిల్లాలో (ఇచ్చాపురం పట్నంలో) రెండుmajor Panchayat Boards వున్నవి. అక్కడదాదాపు 20 వేల జనాభా వున్నారు. డానికి ఒక Government dispensary వుంది. ఆ Dispensary కు డాక్టరును 10 మాసాలవరకు appoint చేయలేదు. ఆ విధంగా appointment చేయడానికే చాలకాలం పడుతూవుంటే, యింక అక్కడ ప్రజల దుస్థితి యెట్లావుంటుందో, ఆ గ్రామాలలో ప్రజలు యెంతెంత కష్టాలు పడవలసి వస్తుందో యిప్పుడు యిక్కడ చెప్పనవసరంలేదు.

రెండవది ఆ గ్రామములలో సరియైన రోడ్లులేవు. అందుచేత ఒక్కొక్క ఫిర్కాలో, రెండు మూడు కేంద్రాలు తీసుకొని, వాటికి ఒక పది గ్రామాల

లను attach చేస్తే పని బాగాజరుగుతుంది. కనుక ఒక Centre యేర్పాటుచేసి, దానికి ఒక mobile medical van యిచ్చి, ఒక్కొక్క 6 centres కు ఒక doctor ను నియమించిన యెడల, అంటే కనీసము ఒక experienced and fully qualified doctor, ఒక ఆరు centres కు యేర్పాటుచేసి, యీ mobile van ద్వారా వారానికి ఒక్కొక్క రోజున ఒక్కొక్క Centre ను visit చేసే యేర్పాట్లు చేస్తే ఆ ప్రాంత ప్రజలకు వ్యాధులను నివారించడంలో చాల సహాయము అందుతుంది. అప్పుడే, యిప్పుడున్న దానికంటె కనీసము ఒక 20 గ్రామాలకైన వైద్య సహాయము చేయడానికి అవకాశము వుంటుంది. ఈ centresలో Permanentగా ఒక Componder ను, ఒక boy ని యేర్పాటుచేసి, ఆ centres doctor ను యేర్పాటుచేసి, mobile van ద్వారా 4 centres visit చేసేటట్లు యేర్పాటుచేస్తే. గామాలకు తగినవైద్య సహుపాయాలుచేసే అవకాశం వుంటుంది. శ్రీకాకుళం జిల్లా యేర్పాటై మూడేండ్లు కావస్తున్నది. అక్కడ First Grade College పెట్టుటకు proposals pending వున్నాయి. అక్కడవున్న hospital ను headquarters hospital గా మారుస్తే 20 లక్షుల జనాభాకు వైద్యసదుపాయాలు కలుగుతవి. దీనికి యిప్పుడు surgeon మాత్రమే వున్నాడు. కనుక దీనికి D. M. O. office........(interruption)

The Hon. Sri D. SANJIVAYYA — The Demand under discussion is Public Health and not Medical The Hon. Member is referring to the demand under Medical. I don't think it is in order.

Mr. CHAIRMAN :— the hon. member is requested to speak on the Demand for Public Health.

Sri G. LATCHANNA :— On a point of order, Sir. క్రిందకు వస్తుంది. కాని వెనుకబడిన ప్రాంతాలలో medicineగురించి కూడా మాట్లాడడానికి అవకాశము యిస్తే మీకు నేను కృతజ్ఞుడను. Srikakulam జిల్లాలలో rural villages లో health centres, firka development scheme క్రింద యేర్పాటుచేసి చాలారోజులు అయింది. ఇంతవరకు అవి యేరూపం దాల్చలేదు. Health Department ఒక స్థలము సూచించారు. అది చీపురుపల్లి తాలూకాలోను, సత్యవరంలోను, పాలకొండ తాలూకాలోను, బొబ్బిలి తాలూకాలో

గోల్కొండలోను అక్కడగాని, యిక్కడగాని అవి యేరూపం తాల్చలేదు కనీసం యీ march మాసంలోగా దానికి వారుచూచి వచ్చినచోట్లు ఒక రూపం దాలిస్తే, ముఖ్యంగా అక్కడవున్న గ్రామస్తులు యీ public health ను గూర్చి పదేపదే చేస్తున్న విజ్ఞపనులు ఫలిస్తవి. 100 కి 80 మంది చొప్పున కుగ్రామాలలోవున్న ప్రజలకు వైద్యసదుపాయాలకొరకు, అటువంటి 20 గ్రామాలకు ఒక Centre యేర్పాటు చేయవలసివుంటుంది. ఈ విషయములో ప్రభుత్వం తగుశ్రద్ధతీసుకోనేందుకు ప్రార్థిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Sri G. ANJANEYULU — అధ్యక్షా! ఇప్పుడు మనము చర్చించబోయే బిల్లుసందర్భములో కొంత చెప్పాలి. మనము ఎన్నికలలో చెప్పిందిఏమిటంటే, మా పార్టీ గెలిస్తే మీ ఇబ్బందులను తీరుస్తామని చెప్పినవారమే. కాని ఇక్కడకువస్తే, ప్రజల యిబ్బందులను గురించి చెప్పుకోడానికైనా అవకాశములేకుండా పోతున్నది.

మంత్రిగారు తెచ్చిన బిల్లుసందర్భములో మనము మందులకు బదులు ప్రజల తిండిగురించి ఏర్పాట్లుచేస్తే బాగుంటుందని చెబుతున్నాను. అసలు అన్నిరోగాల నివారణకు అది మొదటిమార్గం. గవర్నమెంటు ఉద్యోగస్తులు ప్రజలకు సమయంలో ఉపయోగ పడలేకపోతున్నారు అని నేను చెబుతున్నాను. మా నియోజకవర్గంలో కలరావచ్చినప్పుడు ఆమర్దాతో ప్రజలు మావద్దకురావడం హెల్తుఆఫీసర్లకు చెప్పడం జరిగింది. 40 కుటుంబాలుకల fishermen గ్రామం (కృత్తివెన్ను) బందరు తాలూకాలో షుమారు వారంరోజులలో 29 మంది చనిపోయినారు. ఆ గ్రామానికి రావలెనంటే కాలినడకను 10 మైళ్ళు రావలెను. గ్రామాధికారి 3 మైళ్ళ దూరములోఉంటాడు. జిల్లాఅధికారివద్దకుపోతే గ్రామాధికారి సర్టిఫికేటు కావాలంటాడు. మేము అర్జంటుగా రావడానికి తగినంత మందులు సిబ్బంది లేదుకాబట్టి వీలులేదన్నారు. హెల్తు ఇన్స్పెక్టరు ఆ గ్రామానికి వచ్చినసమయానికి 7 శవాలు పడిఉన్నాయి. హెల్తుఇనస్పెక్టరు భయపడిపోయి ఇంకొకగ్రామానికి వెళ్ళిపోయినాడు. ఇటువంటిపరిస్థితులు అనేకగ్రామాలలో మా తాలూకాలో యీ సంవత్సరం జరిగినఘటనలు ఉన్నాయి. తిండికరువు కారణంగా ఈ వ్యాధి ప్రబలటానికి కారణం అని హెల్తు డిపార్టుమెంటువారు వ్రాసినారు. వెంటనే కృష్ణాజిల్లా కలెక్టరుగారిని మేము కలుసుకున్నాం. వారు బియ్యం, పాలడబ్బాలు, వగైరా ఇచ్చి డిప్యూటీ తహశీలుదారుగార్ని

పంపి పంచిపెట్టించారు. (కృత్తివెన్ను, చినగొల్లపాలెం వగైరా) మరల డిప్యూటీ కలెక్టరుగారినిపంపి, కృత్తివెన్నుగ్రామం మునసబుగారు కూడా ఆహారంలేక ప్రజలు చస్తున్నారు అని వ్రాసినరిపోర్టును, యెందుకు వ్రాశావు నీ వుద్యోగం తీసేస్తాను అని బెదిరించి మరల ప్రజలదగ్గర కలరామూలంగానే మేము చచ్చిపోయాము అని బెదిరించి చెప్పించుకున్నట్టు తెలుస్తున్నది. సెంట్రల్ గవర్నమెంటువారు కోటిరూపాయలు ఇస్తారని చెప్పారు. దానిలో కొంత జోదకాలు, బుడ్డలువగైరా నివారణకు ఉపయోగిస్తే, బాగుండును. గోదావరిజిల్లాలో వ్యాధి జాస్తిగాఉంది. అక్కడ ఒక కేంద్రాన్ని పెట్టి ఆ వ్యాధి నిర్మూలనానికి కృషి చెయ్యవలయును అని మనవిచేస్తున్నాను.

కోతల కాలములో కూలీలు వేలకొద్ది మా ప్రాంతాలకు వస్తారు. రైలుపెట్టెలలో స్థలములేక చాలా కష్టపడుతారు. అప్పుడే కలరా వచ్చేదికూడా. వైద్యసౌకర్యాలు లేవు. పచ్చిధాన్యంతింటారు. ఒక van నప్లైచేసి ఆ సీజనులో వైద్యసౌకర్యాలు గ్రామగ్రామం కలుగచెయ్యాలి. హెల్తు డిపార్టుమెంటువారు మేము ఎక్కువదూరము ప్రయాణసౌకర్యములు లేక తొందరలో చేరలేకపోతున్నాము అంటున్నారు. ఒక van అయినా యుంటే బాగుంటుంది అంటున్నారు. ప్రభుత్వం ఈవిషయం చాలా శ్రద్ధగా ఆలోచనచేయాలని యిది ప్రజల ప్రాణాలతో చెలగాటమని చెబుతూ విరమించుచున్నాను.

Sri K. BAPANNA DORA :— అధ్యక్షా ! మా ఏజన్సీ ప్రాంతాలలోవున్న కష్టాలనుగురించి అధ్యక్షులవారిద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తాను. మా ఏరియాలో అనుపత్రులు చాలాతక్కువ.

The Hon. Sri D. SANJIVAYYA:—ఈడిమాండు హెల్తును గురించి. ఆసుపత్రుల విషయం మాట్లాడితే ఎలాగ.

Sri M. VEERABHADRAM :— (On a point of order) ఆరోగ్యము వైద్యశాఖ ఒకదానినుండి ఇంకొకటి వేరు చెయ్యలేని విషయాలు సందర్భంవచ్చినప్పుడు మాట్లాడడానికి అనుమతించాలని కోరుచున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU — రివెన్యూ ఇర్రిగేషను రెండు డిమాండులు ఒకటే, అవి overlapping subjects, ఆరోగ్యం maintain చెయ్యడానికి మందులు కావాలి

కాబట్టి ఈ రెండు విషయాలు డిసకసు చెయ్యడానికి అవకాశం ఇవ్వాలి అని మనవిచేస్తున్నాను.

Mr. SPEAKER :— ఆరోగ్యం గురించి మాత్రం మాట్లాడండి.

Sri K. BAPANNA DORA:— మా ఏజన్సీలో మలేరియా యాజు జబ్బులు ఉన్నవి. మలేరియా గురించి పను లు కొంతవరకు బాగా జరుగుతున్నది. తక్కిన చోట్లకూడా ఈ కార్యక్రమము అమలులో పెడతారని నమ్ముచున్నాను. ఈ యాజు జబ్బుకు అసుపత్రులలో ఇంజక్షనుల ఇచ్చే ఏర్పాట్లుచేస్తే బాగుండును. మాకు అసలు ఆసుపత్రులులేవు. రోడ్లులేవు. మందులుకూడాలేవు. అవి సప్లైచేసి ఈ యాజు ఇంజక్షన్లకు డాక్టర్లను పంపవలెను. రోడ్లు ప్రక్క గ్రామాలకే డాక్టర్లు వెళతారు. నడచివెళ్ళమని ఉత్తర్వులు చెయ్యవలెను. Interior గ్రామాలకు వైద్యసౌకర్యాలను కలుగ చేయవలయును. హెల్తు ఇన్స్పెక్టర్లు అయిన వారేవెళ్ళి ఈ ఇంజక్షన్లు ఇచ్చేట్లు చేయించవలెను. ఈ యాజు నిర్మూలనకు ఎక్కువ శ్రద్ధ పుచ్చుకొనవలెనని కోరుచున్నాను.

Sri K. VEERANNA PADAL:— ధ్యక్షా! సామాన్యంగా ఈ Demand Agency ప్రాంతమునకు ఎక్కువగా సంబంధించినది కాబట్టి మా ఏజన్సీ ప్రాంత పరిస్థితులను చెప్పుకొనుటకు నాకు ఇంకా 10 నిమిషముల time యివ్వగలరని ఆశిస్తున్నాను.

అధ్యక్షా! విశాఖపట్టణం జిల్లా ఏజన్సీ ప్రాంతలోని ఏజన్సీ ప్రాంతంలో Malaria తో ప్రజలు చాలా ఎక్కువగా బాధపడుతున్నారు. అక్కడ Malaria ను నిర్మూలించుటకు నెలకొల్పబడిన Centre లు ఆ ఏజన్సీ ప్రాంతమునకుచాలవు. ఆ centre లు పని చేయుటకు సరియైన వస్తుసామగ్రి, అక్కడ staff కు తగిన సౌకర్యములు లేవు. మంత్రిగారు ఏజన్సీ ప్రాంతమునకు ఎప్పుడూ రాలేదని సెలవిచ్చారు. మంత్రిగారు సాధ్యమైనంత త్వరలో మాఏజన్సీప్రాంతంలో పర్యటనచేసి అక్కడ ప్రజా రోగ్యమునకు పనులు సక్రమంగా జరుగునట్లు ఏర్పాట్లు చేయించవలెనని నేను కోరుచున్నాను. అక్కడ Malaria జ్వరమును అరికట్టుటకు ఏర్పరచిన Centres లోని ఆ డిపార్టమెంటు ఉద్యోగులకు ఉండుటకు యిండ్లులేక బాధపడుచున్నారు. అక్కడ వారు నివసించుటకు సరియైన యిండ్ల వసతిలేక కుటుంబములతో చాలా అవస్థలు పడుతున్నారు. ఆ ప్రాంతములలో D. D. T. స్ప్రే చేయుటకు

జీపులు కాని, van లు కాని ఎక్కువగా సప్లై చేయవలయును. ఇపుడు జీపులు ఏ కొద్ది మాత్రమో ఉన్నాయి. ఆ జీపులు అన్ని గ్రామాలకు పోవుటకు వీలుగా రోడ్లులేవు, అందుచేత జీపులు అన్ని villages కు పోవుటకు వీలుగా అక్కడ రోడ్లు వేయించవలసియున్నది. అక్కడ ఉన్న Centre లకు van లు సప్లై చేయువలయును. అక్కడ ఆCentres లో పనిచేసే సిబ్బందికి యిండ్లు కట్టించవలయును. వారికి van కనుక సప్లై చేస్తే వారు ప్రతీ village కి పోయి అక్కడ D. D. T. మందు స్ప్రే చేసి ఆ ప్రాంతంలో Malaria నిర్మూలన చేయగలరు. అక్కడ D.D.T మందును గ్రామాదులలో కొట్టుటకు ఆ ప్రాంతంలోని ఏజన్సీ వారిని ట్రయినింగుచేసి ఉద్యోగము లివ్వవలయును. ఆ ప్రాంతములలో కృష్ణదేవిపేట చింతపల్లి గంగరాజు మాడుగులు పాడేరు అనేచోట్ల ఇప్పుడు Malaria centre లు ఉన్నాయి. వాటి క్రింద బ్రాంచీలు లమ్మశింగి, లోతుగడ్డ పెదవలసగూడెం గ్రామములలో ఎక్కువగా పెట్టించి మలేరియా నిర్మూలించు ప్రయత్నం చేయించవలెను.

ప్రభుత్వ ఆరోగ్యశాఖవారు గంగరాజు మాడుగులు, మాకవరపుకోట అరకు, దారకొండ, గూడెం, కొయ్యూరు, శరభన్నపాలెం ప్రాంతములలో Malaria నివారణకు చాలా సులభంగా ఉండగలదు. అరకు, దారకొండ, గూడెం ప్రాంతములలో Malaria centre, DDT. స్ప్రే చేసే centre పెట్టినట్లయితే ఆ చుట్టుపట్లగల గ్రామాదులకు సులభంగా ఆరోగ్యశాఖవారుపోయి Malaria నివారణ సులభంగాసాధ్యపడగలదు. ఏజన్సీలో 'యాస్' అనే టటువంటి ఏదోజబ్బు ఉన్నదని దీనివల్ల చాలా మంది ప్రజలు బాధలుపడి చాలామందికి ప్రాణనష్టంకూడా కల్గుతోంది. ఈ వ్యాధిని మా ఏజన్సీ ప్రాంతంలో తెలుగులో సెవ్వాయిజబ్బు అంటాము. దీనిని నిర్మూలించుటకు వెంటనే ప్రభుత్వం తగుచర్యలను తీసుకోవాలి. అక్కడి centre లకు (penicillin) పెన్సిలిన్ మందులు విరివిగా పంపాలి. ఇదివరలో ఏజన్సీ ప్రాంతంలో కలరా వచ్చేదికాదు. కాని ఇపుడు ఏజన్సీప్రాంతంలో కలరాచాలా ఉధృతంగా వస్తున్నది. అందుచేత ప్రభుత్వం కలరా వ్యాధి రాకుండా చేయుటకు తగిన చర్యలు తీసుకొని రోగములు నిర్మూలించగలరని ఆశించుచున్నాను. అక్కడ centres లో పనిచేసే సిబ్బందికి యిండ్లవసతి కల్పించి, అచ్చట ఏజన్సీ ప్రాంతప్రజలకు DDT. స్ప్రేపనులు ఇచ్చి అక్కడ centre లకు చాలా విరివిగా Penicillin మందులు, అన్ని అవసరమైన మందులు సప్లైచేసి

van లు, జీపులు,సప్లైచేసి, అక్కడి ప్రజలకు కల్గుచున్న వ్యాధులను నిర్మూలించడానికి ప్రభుత్వంవెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అన్ని పనులు చేసినట్లైతే ఏజన్సీప్రజలకు ఆరోగ్యం చేకూరుతుందని నే ఆశిస్తున్నాను.

Sri R. LAKSHMINARASIMHAM DORA-అధ్యక్షా! కలరా, మసూచి, ఏదో మలేరియా మొదలైన వ్యాధులు మాత్రమే ప్రభుత్వం దృష్టిని ఆకర్షిచాయికాని, వీటికంటె దుర్బలమైనది, దాదాపు మనదేశంలో విపరీతంగా ప్రజలు బాధపడుచున్న వ్యాధి ఒకటుంది. అది ఇంకా ప్రభుత్వదృష్టికి రాలేదు. అదే Leprosy అనగా కుష్ఠురోగం. ఈ కుష్ఠువ్యాధివల్ల మన రాష్ట్రంలో జనాభా చాలా మంది బాధపడుతున్నారు. ఇది మన రాష్ట్రంలో ఎంతో తీవ్రరూపం దాల్చించి. దీన్ని నిర్మూలించ డానికి ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకోలేదు, అది మన రాష్ట్రంలో ఎంత తీవ్ర రూపం దాల్చిందో మనబజార్లలోనూ, కారు స్టాండ్సలోను అన్నమో రామచంద్రా అని బిచ్చమెత్తుకునే వాళ్ళను చూస్తే తెలుస్తుంది. సామాన్యంగా ఎక్కడ చూసినా ఏ బజారులో చూసినా, ఏ బస్‌స్టాండ్‌లో చూసినా చాలామంది కుష్ఠురోగాలతో బాధపడతూ అన్నమో రామచంద్రా అని ఆకలితో అలమటిస్తూ బిచ్చమెత్తుకుంటారు. కుష్ఠురోగం మన రాష్టంలో చాలా తీవ్రరూపంలో కొద్ది ఇంచుమించు అన్ని ప్రాంతాలలోనూ వ్యాపించి యున్నది. దీని నివారణకు ప్రభుత్వం సత్వరమే తగిన చర్యలు తీసకోవడం చాలా అవసరమని నేను మనవి చేస్తున్నాను, ప్రభుత్వం ఈ వ్యాధిని నిర్మూలించటానికి తగిన శ్రద్ధ వహించవలయునని కోరుతున్నాను. Kasturba Memorial Fund క్రింద కొన్ని centre లు నెలకొల్పి అచ్చట కుష్ఠురోగులకు చికిత్సా కేంద్రాలను నెలకొల్పి కుష్ఠురోగమును తగ్గించడానికి ప్రభుత్వం తగిన శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మాజిల్లాలో Kasturba Memorial Centre ను ఒకదానిని మేము నెలకొల్పి నడుపుతున్నాము. దానిలో యిప్పటికి 800 మంది కుష్టురోగులు చికిత్స పొందుతున్నారు. మొత్తం ఆంధ్రదేశంలో కుష్టురోగు లెంతమంది ఉన్నారో సర్వే చేయించినట్లయితే బాగుగా ఉంటుంది. మనము ఒక సర్వేపార్టీ organise చేసి దేశంలో గల కుష్టురోగులను అందరికీ దేశంలో Kasturba Memorial Centres ను ఏర్పాటుచేసి చికిత్స నిచ్చి వారి కుష్టురోగమును తగ్గించుటకు

పయత్నించాలి. అందుకు ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకోవ వలసియున్నది. మా జిల్లాలో మేము నెలకొల్పిన Kasturba Memorial Centre ను సూచన మాత్రంగానే ఉన్నది అచ్చట కొద్దిమందికి మాత్రమే చికిత్స చేయబడుతుంది. దానిని మేము చందాలు వసూలు చేసి నిర్వహిస్తున్నాము. అక్కడ కొంతమందికి ఆ కుష్టువ్యాధి తగ్గింది. అందుచేత ప్రభుత్వం వెంటనే Kasturba Memorial Centres ను అన్ని చోట్ల నెలకొల్పి కుష్టువ్యాధి నివారణకు శ్రద్ధతీసుకొంటుందని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు కలరా, Malaria మొదలైన వ్యాధుల నివారణకు కూడా ప్రభుత్వం తీసుకొంటున్న శ్రద్ధచాలదు. వారు ఇంకా ఎక్కువగా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని పని చేయవలసి ఉంటుంది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలవల్ల జరుగుతున్నపని చాలదు.

ప్రభుత్వం ఈ ఆరోగ్యశాఖకు, 1 కోటిరూపాయలైనా సరే మంజూరుచేసి మలేరియా, కలరా, కుష్టు క్షయ వ్యాధులను నిర్మూలన మునకు ఒక పథకము తయారుచేసి వాటివల్ల ప్రజలు బాధపడకుండా వాటిని నిర్మూలించగలరని నేను ఆశిస్తున్నాను. తరువాత మా శ్రీకాకుళంజిల్లా Water Supply Scheme గురించి ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను శ్రీకాకుళంజిల్లాకు Water Scheme ను అమలు జరుపుటకు, దానికయ్యేఖర్చులో కొంతభాగం అచ్చటివారు చందాలుగా పోగుచేసి సహాయపడాలన్నారు. అలాగే మేము అచట డబ్బును వసూలు చేయడమైనది. వసూలుచేసి చాలాకాలమైనా ప్రభుత్వం Water Supply Scheme విషయంలో ఏమీ శ్రద్ధవహించడము లేదు. అందుచేత ఆ Scheme ను వెంటనే అమలులోకి వచ్చేటట్టు చేయవలసిందని నేను ప్రార్థిస్తున్నాను.

(Mr. Speaker resumed the Chair)

Sri M. R. APPA RAO.— అధ్యక్షా! ఆరోగ్యం అందరికీ చాలా ముఖ్యమైనది కాబట్టి ఈ Demand విషయంలో నేను దీనిని బలపరుస్తున్నాను. అందరు బలపర్చవలసిన అవసరం ఉన్నది. తరువాత (Nuzvid) నూజివీడు water supply విషయం గురించి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఇదివరలో నూజివీడుకు మంచినీటి సరఫరా కోసం మేము చాలా Petition లు పెట్టుకున్నాము. దానికి 2 లక్షల రూపాయల ఎస్టిమేట్ అంచనా వేయబడింది. తరువాతకూడా మేము ప్రభుత్వానికి petition లు పెట్టుకున్నాము. కాని ఇంతవరకు ఏమీపని

ప్రారంభింపబడలేదు. ఇప్పుడు మన గవర్నమెంట్ వచ్చింది. కాబట్టి ఈ స్కీమ్‌ను తప్పకుండా తొందరగా ప్రారంభిస్తారని నేను నమ్ముతున్నాను. అంతేకాక, ప్రతిజిల్లా, తాలూకా Headquarters లోనూ Lady Doctors ఉండడం చాలా అవసరం. Lady Doctors ఇప్పుడు దొరకడం లేదు. Lady Doctors మన రాష్ట్రంలో చాలా తక్కువమంది ఉన్నారు. కారణంఏమిటంటే ఎక్కువమంది Ladies డాక్టర్ పరీక్షకు చదవరు. ఒకవేళచదివినా పెళ్ళిళ్ళుచేసుకుంటారు కాని ఉద్యోగాలకి రారు. కొద్దిమంది ఉన్నా, వారు ఎక్కువ జీతములిస్తేనేకాని రారు. మామూలు Gentlemen Doctors కి తక్కువజీతం అనుకుంటూ ఉంటాము. కొంచెం ఎక్కువ జీతమిచ్చి అయినాసరే Lady Doctors ను ప్రతి తాలూకా జిల్లా Headquarters లో నియమించటం చాలా అవసరం.

AN HON. MEMBER - వాళ్ళు పెళ్ళిళ్ళు చేసుకుంటే ఎలా ఉద్యోగాలకు వస్తారు.

Sri M. R. APPA RAO — పెళ్ళిచేసుకుండేవాళ్ళు వాళ్ళ భర్తలను పోషించుతారు. భర్తలే భార్యలను పోషించాలనేముంది ? ఈరోజులలో అంతాసమానమే అయినప్పుడు ఏమీఫరవాలేదు. Lady-Doctorsను నియమించినట్లైతే వారు Family Planning పై అందరికి సలహాఇస్తే జనాభా అంతపెరగదు. ఇప్పుడు మనదేశంలో ఏడాదికి 50 లక్షలజనాభా పెరుగుతోంది అనగా మద్రాస్‌పట్టణమంత పెరుగుతోంటే మనదేశంలో వాళ్లను పోషించడం అన్నిసౌకర్యములు కల్గించడము చాలకష్టం. అందుచేత Lady Doctors ను నియమించడం, Birth control క్లినిక్కులు ఏర్పాటుచేయడం చాలాఅవసరం. ఈ విషయములన్నింటిని గమనించి మొదట ఆంధ్రదేశంలో Lady Doctors ను నియమించి మన ప్రభుత్వంవారు ముందంజ వేయగలరని నేను నమ్ముతున్నాను.

Sri P. GUNNAYYA:— అధ్యక్షా, ఈ Health విషయము గురించి శ్రీరొక్కం లక్ష్మీనరసింహం దొరగారు చెప్పినారు. ప్రస్తుతం బొబ్బిలిలో కుష్టురోగులకుగాను, సుమారు 50, 60 కుష్టురోగుల కుటుంబాలు ఉండేందుకు వీలుగా, 20 ఇళ్లు కట్టారు. అక్కడ కొంత మంది దాతలు ఆ ఇళ్ళుకట్టేందుకు 20 ఎకరాల భూమి ఇచ్చారు. ఆ భూమిలో ఈ కుష్టురోగులకు గాను ఇళ్ళుకట్టి, వాళ్ళు గ్రామాలలోకి వెళ్ళకుండా, అక్కడ వాళ్ళకు వసతి ఏరాటు చేశారు, దీనిని గవర్నమె

గత 2 మాసాలక్రితం open చేశారు. ఈ కుష్ఠురోగుల రోగ నిర్మూలనానికి గాను అక్కడే బొబ్బిలితాలూకాలో చిలకలపాడులో ఒక hospital పెట్టారు. అటువంటప్పుడు, ఈ రోగులు జీవించడానికి, వారి జీవన భృతికిగాను గౌరవనీయులైన Health Minister గారు, వచ్చే బడ్జెటులో అయినా కొంత డబ్బు మంజూరు చేయవలెనని ప్రార్థిస్తున్నాను తరువాత ఆ కుష్ఠురోగము, ఇప్పుడు ప్రతి గ్రామము లోను ప్రాకియున్నది. కనుక అలాంటి కుష్ఠురోగులను గ్రామాలలో ఉంచకుండా, బయటఉంచి, అక్కడ వారికి తగినటువంటి సౌకర్యములు కలుగజేసేటట్లు పంచాయితీబోర్డులద్వారాగాని లేక ప్రభుత్వము తమ డిపార్టుమెంటుద్వారాగాని చేయవలెనని మంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. తరువాత ఆ కుష్ఠురోగులు, నీళ్ళుతాగేటటువంటి చెరువులలో స్నానము చేస్తున్నారు. ఆ బొబ్బిలి, పార్వతీపురము, చీపురపల్లి, ప్రజలు Sanitary Inspectors కు ఈ విధంగా జరుగుతున్నది కనక ఈ విషయంలో కట్టుదిట్టాలు చేయండి, అని చెప్పినా, వారు మేము చూస్తున్నామని చెప్పుటగాని ఏమి చర్యతీసుకోలేదు. వారిని స్నానాలు చేయవద్దుఅంటె, మేము ఏంచేసేది. ఎక్కడా నీళ్ళులేవు అని అంటున్నారు. కనుక ఈ విషయములో Health Inspector గారికి తగినటువంటి instructions ఇవ్వవలెనని కోరుతున్నారు.

తరువాత ముఖ్యంగా హరిజనులేకాకుండా చాకలి, మంగలి, మొదలైనటువంటి వాళ్ళకు కలరా మొదలగు జబ్బులు వచ్చినప్పుడు, ఆ గ్రామ మునసబుకు చెప్పితే వారు Health Inspector కు చెప్పుతారో లేదోగాని కొంతమంది ఉత్సాహకరమైన విద్యార్థులు Health Inspector కు చెప్పినప్పుడు ఆ Health Inspector సరియైన మందులు లేవని, మాకు staff లేదని చెప్పడంజరుగుచున్నదని చాలా మంది చెప్పుతారు. కాబట్టి దయచేసి ఈ Health Inspectors కు జిల్లా Health officers కు తగినటువంటి ఉత్తరవులుఇచ్చి కట్టుదిట్టాలు చేసి, ఎక్కువ మందులు supply చేసి బీదవాళ్ళకు సహాయము చేస్తారని ఆశిస్తున్నాను.

తరువాత, పార్వతీపురము, బొబ్బిలి, చీపురపల్లిలో ఉన్నటువంటి hospital లో బీదవాళ్ళకు అన్యాయము చేస్తున్నట్లు చెప్తున్నారు. ఆ అన్యాయం గురించి మంత్రిగారికి తెలిసే వుంటుందనుకొంటాను. అలాంటి అన్యాయం జరుగకుండా, బీదవాళ్ళకు సరియైనటువంటి

మందులు ఇచ్చేటట్లు చేస్తారని ప్రార్థిస్తున్నాను. ఈ జిల్లాలో మంత్రిగారు మూడు సంవత్సరములనుంచి పర్యటన చేయలేదు. నేను అనేక సార్లు మనవి చేసుకొన్నాను. కనుక ఒకసారి అయినా మా వెనుక బడినటువంటి జిల్లాకువచ్చి మా పరిస్థితులను చూసి, అక్కడ ఉన్నటువంటి బాగోగులను విని, ఆ జిల్లాకు తగినటువంటి ఆరోగ్య సౌకర్యములను కలుగజేయవలెనని మంత్రిగారిని అనేక విధాలుగా ప్రార్థిస్తూ విరమిస్తున్నాను.

మా జిల్లాలో గల ప్రతీ పంచాయితీ గ్రామాలలో స్త్రీలకువచ్చే జబ్బులు అనగా స్త్రీలపురిటి సమయములకు గాను కనీసము గ్రామమునకొక మిడ్‌వైఫ్‌నున్ను అకస్మాత్తుగా వచ్చేటటువంటి కొన్ని జబ్బులకు గ్రామాలకొక తెలుగు వైద్యుల నైనా పెట్టి తగిన సౌకర్యములు చేయింపించ గలందులకు ఎక్కువగా మనవి చేయుచున్నాను.

Sri RAJA V. V. KRISHNAM RAJA BAHADUR.— అధ్యక్షా, Health Demand మీద చర్చ జరుగుచున్నటువంటి ఈ సందర్భంలో, ప్రభుత్వదృష్టికి తీసుకు రావలసిన విషయాలు చాలా ఉన్నవి. అవన్నీకూడ ఇదివరలో మదరాసు రాష్ట్రములో బడ్జెటు చర్చలో మాట్లాడుతూ సూచించాను. ఆరోగ్యము అనేటటువంటిది మానవుని జీవితములో అన్నిటికంటెను అగ్రస్థానము వహించినటువంటిది ప్రస్తుతము ఈ వైద్యసహాయము ప్రజలకు ఏవిధంగా ఉంటున్నది అనేది న్యాయంగా చూస్తే పల్లెసీమలలో ఉండేటటువంటి బీదప్రజానీకానికి ఇది అందుబాటులో లేదు అందుచేత అక్కడ ప్రజానీకానికి అనేకవిధాల కష్టాలు. ప్రాణనష్టాలుకూడ కలుగుతున్నాయి. ఇదివరలో ముఖ్యంగా స్త్రీలకు ప్రసూతిచికిత్సాలయాలను నెలకొల్పాలని సూచించాము. మానవజాతియొక్క అభ్యుదయం కావాలంటే, స్త్రీజాతియొక్క ఆరోగ్యాన్ని కాపాడవలసియుంటుంది. కనుక స్త్రీలు ప్రసవించే సందర్భాలలో ప్రమాదాలను తప్పించడానికి తగిన సౌకర్యాలను కలుగజేయవలసియుంటుందని ఇదివరకే మనవిచేసుకొన్నాను. కనుక ప్రతివెయ్యి జనాభాకుగాని, 2 వేల జనాభాకుగాని ప్రసూతి చికిత్సాలయములున్నూ, children's welfare committees న్నూ పెట్టాలని మనవిచేస్తున్నాను. తరువాత తునితాలూకా రౌతులపూడిఫిర్కా చాలా మెట్టతాలూకాలు. అక్కడ రహదార్లుకూడలేక అక్కడున్న ప్రజలకు వైద్యసహాయము కొరకు వెళ్ళడానికి అవకాశములేదు. అందుచేత రౌతులపూడి, కత్తిపూడి, భీమవరపుకోట గ్రామాలలో medical dispensaries పెట్టాలని మనవిచేస్తున్నాను.

ఆలవల్లి వెంకటనగరం అనేచోట, జిల్లాబోర్డు ప్రెసిడెంటు యొక్క ఉద్దేశ్యం ప్రకారం ప్రజలు 8 వేల రూపాయలు donations వేసుకొని ఒక hospital building కట్టించి ఉన్నారు. ఆ hospital లో తగినటువంటి వైద్యవసతి చేకూరుస్తామని చెప్పారు. కాని రెండు సంవత్సరముల క్రిందట కట్టినటువంటి భవనము అట్లాగె ఉన్నది. ఇది వరకు దానికి ఒక డాక్టరును వేయడముగాని, మరితర సౌకార్యాలుకలుగ చేయడంగాని జరుగలేదు. ఈ విధముగా ప్రజలు ఎంతో కృషిచేసి 8 వేల రూపాయలు collect చేసుకొని భవనము కట్టించినప్పటికికూడ, అందులో ఇంతవరకు ఏలాటి వైద్యసౌకర్యములు కలగజేయలేదని చాలా నిరుత్సాహంగా ఉన్నారు. కనుక, త్వరలో ఆ hospital కు ఒక డాక్టరును appoint చేసి ఆ ప్రజానీకానికి వైద్య సహాయము ఏర్పాటుచేయవలెనని మనవి చేస్తున్నాను.

తరువాత తునిలో, 20 సంవత్సరముల క్రిందట, అక్కడ ఉన్నటువంటి రాణి బహుద్దూరు వారు 8 ఎకరాల భూమిని, 48 వేల రూపాయల donations యిచ్చి ఒక ఘోషాఆస్పత్రికట్టించారు. దానిని 20 సంవత్సరముక్రిందట Lady Willingdon గారు open చేశారు. ఆ hospital ఆ నాడు ఏ పరిస్థితులో ఉన్నదో, ఈ నాడు కూడ, ఏలాటి అభివృద్ధిలేకుండా, ఏలాటి సౌకర్యములు లేకుండా ఉంటున్నది. వేరేచోటకి స్త్రీలకు వైద్యసౌకర్యముకొరకు పోవలసి వస్తే అటు 40 మైళ్ళలోఉన్న కాకినాడకుగాని, ఇటు 60 మైళ్ళలోఉన్న విశాఖపట్టణమునకుగాని పోవలసియుంటుంది. అందుచేత ఈ hospital లో అభివృద్ధికరమైనటువంటి ఏర్పాట్లు, సౌకర్యములు కలుగజేస్తే అక్కడ ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కనుక, దానిని అభివృద్ధి పరచవలసిందని కోరుచున్నాను.

వైద్య సహాయములో అన్నిచోట్ల Allopathy వైద్యసహాయము కలుగజేయలేక పోయినప్పటికి Homoeopathy వైద్యము చాలతక్కువ డబ్బుతో, ఎక్కువమందికి చికిత్సచేసే అవకాశ ముంటుంది కాబట్టి మన ఆర్థిక పరిస్థితినికూడ యోచించి ఈ Homoeopathy dispensaries ను ఆయా చోట్ల పెట్టినట్లైతే, చాలా బాగుంటుందని మనవిచేస్తున్నాము. రెండవది మనదేశములో ఆయుర్వేద వైద్యమునకు అలవాటుపడినటువంటి ప్రజలు చాలామంది ఉన్నారు. అట్టువంటి పరిస్థితులలో ఆయుర్వేద వైద్యమునకుకూడ ఎక్కువ ప్రోత్సా

హించి పల్లెసీమలలోనున్న ప్రజానీకానికి అందరికీ అందుబాటులో ఉండేటట్లు వైద్యసహాయం కలుగజేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సాధారణంగా మానవునకు ఆరోగ్యమున్నప్పుడే ఏదైన పని చేయగలడు. దేశకల్యాణముప్రజాక్షేమం ఆరోగ్యము మీదనే ఆధారపడియుంటుంది. కనుక అన్నిటికన్న దీనికి అగ్రస్థానమును ఇచ్చి తగిన వైద్య సౌకర్యములు ప్రజానీకానికి కలుగజేయవలెనని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri P. PUNDARIKAKSHACHARYULU :—

అధ్యక్షా ! ప్రభుత్వం ప్రతి విషయంలోనూ schemes వేస్తూ ఉంటుంది కాని ఆ schemes ఎట్లా అమలుజరుగుతున్నాయో, pass చేసిన Act లు ఎల్లా అమలు జరుగుతున్నాయో ఆవిషయంలో ఈప్రభుత్వం పట్టించుకొన్నట్లు కనిపించడంలేదు. అంటే project scheme ఏ స్థితిలో ఉన్నదీ, rural development scheme లు ఏలా ఉన్నదీ, ఆలాగే health కు సంబంధించి నంతవరకూ rural health scheme లు ఎల్లా అమలు జరుగుతున్నదీ అవి ఎక్కడెక్కడ అమలు జరుగుతున్నదీ, ఈ సంగతులకు మంత్రిగారు వివరం ఇవ్వలేదు. నాకు తెలిసినంతవరకూ మాజిల్లాలో health center ఒకటి శ్రీకాకుళంజిల్లాలో పెడతామనీ, పాలకొండ తాలూకా గుళ్ళ సీతారామపురంలో పెడతామనీ Health Department వారు కలవిచ్చారు. పాలకొండ తాలూకా చిలకలపల్లి గ్రామంలో health centre పెడతామని అచ్చట L. F. Dispensary వున్నది. కాబట్టి అచ్చట పెట్టాలని Medical Department suggest చేశారు. చిలకలపల్లిలో ప్రస్తుతం L. F. Dispensary లేదు. గుళ్ళ సీతారామపురంలో L. F. Dispensary ఉన్నది. అందువల్ల ప్రభుత్వాన్ని మేము కోరేదేమంటే health centre గుళ్ళ సీతారామ పురంలోనే యుండాలని త్వరలో ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. ఆర్థికశాఖా మంత్రి తను ఉపన్యాసంలో తాలూకా Headquarters Hospitals అభివృద్ధి చేయుదలచుకున్నామని చెప్పారు. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. Rural areas లో యున్న hospitals లో serve చేసే medical officer లకు అంటే జిల్లాబోర్డు management క్రింద ఉన్న rural dispensaries లో యున్న medical officer లకు జీతాలు సరిగా ఇవ్వక పోవుటచేత తగినంత యివ్వక పోవుటచేత కొన్ని

Hospitals close ఐనవి. అందువల్లనే ఆ rural dispensaries ను కూడా provincialise చేయుమని కోరుతున్నాను. అల్లా government management క్రింద తీసుకోనిపక్షంలో గవర్నమెంటు hospitals లో వలెనే సక్రమమైన జీతాలు medical officer కు ఇచ్చేటట్లు చేసి ఆ hospitals సక్రమంగా నడచునట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Hospitals open చేశాం. దానికి doctor లేడు. దీనికి Compounder లేడనే పద్ధతిలో కాకుండా సరిగా ఆ rural hospitals పని చేయుటకై అక్కడ medical staff కు ఎక్కువ జీతాలివ్వాలని కోరుతున్నాను. ఎక్కువ జీతాలిస్తేగాని able doctors rural areas లో పనిచేయరు. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించి ఆ hospitals సరిగా పనిచేయునట్లు చేస్తారని ఆసిస్తున్నాను.

Sri G. NAGABHUSHANAM :— I thank you very much for giving me this opportunity to speak. I shall take only three minutes. The hospitals as well as other facilities in Andhra are very little when taking into consideration the composite State of Madras or Mysore. I request the Minister concerned to improve not only public health but also hospitals in the Andhra State. The most important thing is that we have no tuberculosis sanatorium in our State since Bellary is now separated from us. That is a very important thing. The next important thing is diatetics. The State must give particular attention to start a research institute and to carry on propaganda among the people as to what to eat, where to eat and how to eat. These things should be taught and for this purpose a research station should be opened in the Andhra Desa to diffuse to the people as to the food to be taken. This comes under prevention of diseases - starting of a research institute in diatetics. It is a very important thing taking health into consideration.

Sri T. NAGI REDDI :— అధ్యక్షా ! ఆరోగ్యశాఖగురించి చాలాసలహాలు చాలావిమర్శలతో వచ్చాయి. అన్నీ constructive సలహాలేవచ్చాయని మంత్రిగారు ఒప్పుకుంటారా ? Constructive suggestions ఇవ్వడం సులభమేకాని వానిని ఆచరణలో పెట్టడం కష్టం.

మనకు వచ్చిన suggestions ఆచరణలో పెట్టడం ఎట్లా? మనకు ఆరోగ్య శాఖ, nutritious కు సంబంధించిన విషయమని ఆలోచించినప్పుడు, ఆరోగ్యశాఖ బలపరచడం అవసరం అనేది అర్థంచేసుకోవాలి. మా వ సమాజంలో మనిషియొక్క ఆర్థికస్తోమతుబట్టే, ఆరోగ్యస్తోమతుకూడా ఉంటుందని, అది ప్రధానమైనదని అర్థంచేసుకుంటూయున్నాను. దేశంలో తిండి కరువు ఉండేచోట అనారోగ్యం ఎక్కువగా ఉంటుందని, మామూలుగా కరువు కాలకాలకు అలవాటు పడిన మనకు తెలుసును. ఈ విషయంలో ప్రత్యేకంగా చెప్పదలచుకున్నది ఏమిటంటే, ఒక Plan తీసుకుని ఈ మొత్తం సమస్యపరిష్కారం చేయుటకు పూనుకోనంతవఱకూ ఏ department కు ఆ department watertight Compartments గా చేస్తేకష్టం Medical Department, Health Department, Food Department agrarian problems తో ఆలోచించి చూడకపోతే ఆరోగ్యశాఖ midwives కావాలంటే, Health department కూడా ఇంకా ముఖ్యమైన విషయం మా hospitals కు orderlies లేరని డబ్బుకు బాధపడుతూయుంటే అక్కడ ఆ department, ఇక్కడ ఈ department అభివృద్ధి కాలేదని చెప్పవలసి వస్తోంది. దీనికి ఒక కార్యక్రమం అవసరమని మీముందుపెట్టుచున్నాను. ఇంక ఆరోగ్యశాఖ ఉన్నది. ఉదాహరణకు మాగ్రామంలో ప్రజలకు త్రాగుటకు నీరులేదు. మంచినీటి బావులులేవు మా జిల్లాలో అక్కడక్కడ నర్దంనీరు కట్టలలో చేరితే, ప్రజలు ఆకట్టలలో నీరు త్రాగితే, ఆరోగ్యశాఖామంత్రిగారు ఎంతమంది ఆరోగ్యశాఖాధికార్లనుపంపి ప్రజల ఆరోగ్యం నిలబెట్టగలరు? సంధానా రాయణప్పగారు ఉరవకొండ తాలూకాలో నీళ్ళులేని బావులు ఉన్నాయని అందువల్ల ఆరోగ్య department కు ఈ విధంగా సమస్యలు క్రోడీకరించి తెలియజేస్తే ముందు చేయవలసిన కార్యక్రమానికి ఒక Plan వేసుకుని, దాని ప్రకారం నడవవలసిన కార్యక్రమం ఏర్పర్చుకుని, తగిన స్తోమతుతో రాబోయే బడ్జెటులో ఆ కార్యక్రమం ప్రవేశ పెడతారని ఆశిస్తున్నాను. ఈ ఆశనిరాశవుతుందో, లేక ఆశసఫలీకృతమవుతుందో తెలియదు. ఇంక Health centres మన దేశంలో ఏర్పర్చవలెనని ఒక చిన్నసూచన చేయదలచుకున్నాను. Waltair మదనపల్లి, భీమునిపట్టణం ఆ ప్రాంతంలో ఆరోగ్యకరమైన ప్రదేశంలో ప్రజలకు విశ్రాంతికి అవసరమైన మంచిగాలి, ప్రకృతిసౌంద్యం వున్న ప్రదేశములున్నవి ఈ ప్రకృతి సౌందర్యం వినియోగించ గల్గుతున్నామా? ప్రకృతి ఇచ్చిన ఉల్లపకాశాలుకూడా వినియోగించుకో

లేకపోతూ ఉన్నాములనే విషయం మంత్రిగారిదృష్టికి తేకపోతే, నాగిరెడ్డి ఎంతసేపూ చైనా, రష్యాలలోని విషయాలను గురించేమాట్లాడతాడు, అదే ఒక phobia ఐపోయింది అనుకోకపోతే ఒక విషయం చెబుతాను.

ఆదేశాల్లో ప్రకృతి ఇచ్చిన సౌకర్యాలను ఎలావినియోగించుకుంటున్నారో, ఎంతబ్రహ్మాండమైన health centres కట్టారో, ఎన్నిలక్షలమంది ప్రజానీకానికి జబ్బులురాకుండా ఎలాంటిఅవకాశాలు కల్పించారోచూస్తే, అటువంటి విధానాలను మనంకూడా అనుసరించి వాటి ఉపయోగాలను పొందవచ్చు. అటువంటి అవకాశాలను ప్రారంభములోనే workers కు, కూలీలకు కల్పింపలేకపోవచ్చు. కనీసం ఈఉద్యోగస్థులకైనాకల్పింపవచ్చు. Begin in a small way. ఇటువంటి విషయాల్లో long term plan మాత్రమేకాకుండా తాత్కాలికపు ప్లానుకూడా అవసరం. మన గ్రామాల్లో midwives లేరు. ప్రసూతిసమయంలోరక్షణ ఇవ్వకలిగిన వారువెవ్వరూలేరు. ఇటువంటి రక్షణలేకపోడం తల్లికి పిల్లకుకూడ అనర్థమే. కావలసినంత మందిని train చేయడం ఇంతలో సాధ్యం గాకపోవచ్చు. Immediate plan క్రిందనేను ఒక సూచన చేస్తున్నాను మన గ్రామాల్లో తరిఫీదు పొందకుండావుండే మంత్రసానులు చాలమంది వున్నారు. ఈ మంత్రసానులందరిని ఒక చోటచేర్చి antiseptic విధానాలనైనా కనీసం నేర్పిస్తే వారు చాలవరకు ఉపయోగపడగలరు. వారి శక్తికితగ్గట్లుగా సహాయం చేయగలరు. ఇది చాలా అవసరమనుకుంటాను. ఈ ఆలోచననాకు మద్రాసు శాసనసభ్యులకు J. C. kumarappa గారిచ్చిన ఉపన్యాసం విన్నప్పటినుంచి కలిగింది. చైనాలో long term plan క్రిందకాకుండా ఈ విధంగా short term plan క్రింద midwives ను తయారుచేయడంవల్ల కొంతవరకు అభివృద్ధి చెందగలిగారనివిన్నాము. ఈసూచనను ప్రభుత్వంవారు ఆలోచిస్తారని, మళ్ళీబడ్జెటు నాటికైనా ఆలోచించి నిర్ణయానికి వస్తారని ఆశిస్తున్నాము. కడపట ఒక విషయం చెప్పాలి. మనఆరోగ్యం తగ్గు స్థాయిలో వుండడానికి జనాభా పెరుగుదల ఒక కారణం కాదని నా అభిప్రాయం. జనాభా పెరుగుదల తగ్గించాలనే ఒక ఉద్యమం బయలుదేరింది. మాల్థూస్ అనే ఆయన చాలరోజుల క్రిందట ఒక సిద్ధాంతం చెప్పాడు. ప్రపంచంలో మనుష్యులకు అవసరమైన ఉత్పత్తిపెరుగుదలకన్న జనాభాపెరుగుదల ఎక్కువగా

వున్నదని. ఆర్థికశాస్త్రరీత్యాకాని, ప్రకృతి సంబంధందృష్ట్యాకాని ఇది చాలా నిస్సారమైన సిద్ధాంతం అని నా ఉద్దేశం. అందువల్ల దీన్ని మనం దృష్టిలోకి తీసికోవలసిన అవసరము లేదు. మనకున్న సమస్య, ఉత్పత్తిని అందరికి అందుబాటులో వుండేట్లా పంచుకోడమే కాని జనభా ఎక్కువ అవుతోంది అనే ఉద్దేశంతో family planning అమలు పరచడం కాదు. మిత్రుడు ఎవరో లెక్కలు ఇచ్చారు. జపాన్‌లో 579 మంది, బ్రిటనులో 536 మంది, జర్మనీలో 506 మంది, ఇండియాలో 296 మంది మాత్రమే చదరపు మైలుకు వున్నారు. ఇది హెచ్చు జనభా ఏవిధంగా అవుతుందో నాకు తెలియడంలేదు. ప్రభుత్వం వారిని, ఉత్పత్తి అందరి అందుబాటులో వుండేట్లా దృష్టి కేంద్రీకరించ వలసిందనీ family planning గురించి అంతగా తాపత్రయ పడనవసరం లేదని మనవి చేస్తున్నాను. కట్టకడపటగా - గోదావరి వరద బాధితులకు విద్యార్థులు, ముఖ్యంగా వాల్తేరు వైద్యకళాశాల విద్యార్థులు చేసిన సహాయానికి నేను అభినందిస్తున్నాను. ఈ రకమైన ప్రజాసహకారాన్ని అభిలషించి మన ప్రజారోగ్యాన్ని అభివృద్ధిచేయాలని కోరుతూ, నేను ఈ cut motions ను బలపరుస్తున్నాను.

The Hon. Sri D. SANJIVAYYA :— అధ్యక్షా, ఈ demand మీద దాదాపు 12 మంది మాట్లాడారు. మాట్లాడిన వారందరు మంచి constructive criticism చేసారు. అన్ని చిక్కులను ముందు పెట్టి ఏవిధంగా నివారిస్తే బాగుంటుందో సూచనలు చేశారు. నాకు చాలా సంతోషంగా వుంది. ప్రతిపక్షు నాయకుడు మాట్లాడుతూ వరదల సందర్భంలో వైద్యకళాశాలలో చదువుకునే విద్యార్థులు చేసిన కృషిని అభినందించారు. నేను వారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. అటువంటి ఆపద సమయంలో అందరూ కూడా అక్కడవున్న వారికి సహాయం చేసి వారి ఆపద నివారణార్థం సహాయపడ్డారు. పోతరాజుగారు మాట్లాడుతూ ఈ బడ్జెటులో ఆరోగ్యశాఖ క్రింద వున్న provision చాలా తక్కువగా ఉన్నదని అధికంగా ఏర్పాటు చేయాలని, ఇది చాలా ముఖ్యమైన విషయం అని అన్నారు. వారికి నేను మనవి చేసేది ఏమిటంటే Public health క్రింద ఖర్చు పెడుతున్నది 15%; కొంతభాగం స్థానికసంస్థలు ఖర్చుబెడుతున్నాయి; అదికూడ ఇందులో చేరని కారణంచేత తక్కువగా కనిపిస్తోంది. Maternity

welfare centres గురించి మాట్లాడారు. అనేకచోట్ల వీటిని పెట్టాము. 21 centres ను 1954-55 సంవత్సరంలో part II స్కీముక్రింద పెట్టాలని ఆలోచిస్తున్నాము. గ్రామములలో వుండే మంత్రసానులకు antiseptic methods నేర్పిస్తే వాళ్ళే గ్రామాల్లో చాలాసహాయకారులుగా వుండగలరని నాగిరెడ్డిగారు సూచించారు. ఈ సూచనను తప్పకుండా పరిశీలిస్తాము. వారు కూడా నాకు మళ్ళీ బడ్జెటువరకు అవధి నిచ్చారు.

Next budget లో సమాధానం ఇస్తే చాలునన్నారు. పోతరాజుగారు మాట్లాడుతూ filaria, T. B. లను గురించి చెప్పలేదు అన్నారు. National Malarial Scheme ఒకటి వుంది. అలాగే filaria, T. B. ల విషయంలో కూడా భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరుగుతున్నాయి. నిర్ణయాలకు కూడా త్వరలో వస్తామని ఆశిస్తున్నాం. తరువాత ఈ రెండు వ్యాధుల నిర్మూలనకు కూడా కార్యక్రమాలను సాగిస్తాము. లచ్చన్నగారు ఒక ఆసుపత్రినిగురించి చెప్పారు. Details ఇస్తే దాన్ని పరిశీలించి action తీసుకుంటాము. ఆంజనేయులు, బాపన్నదొరగార్లు కొన్ని ప్రాంతాలకు కారులు, జీపులుకూడా వెళ్ళవు అని చెప్పారు. రోడ్లు అత్యవసరం. రోడ్లువేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. రోడ్లులేని కొన్ని చోట్లకు జీపులు వెడతాయి. అటువంటిచోట్ల జీపులు సప్లై చేయబడ్డాయి.

శ్రీ వీరన్న పడాలుగారు మాట్లాడుతూ malarial staff కు వుండడానికి వసతి గృహాలు లేవు, వారు సుఖంగా వుంటే గదా ఇతరుల ఆరోగ్యం చూచేది, అందుచేత వసతి కల్పించండి అని చెప్పారు. తప్పకుండా చేస్తాము. శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొరగారు మాట్లాడుతూ కుష్టురోగ నివారణనుగురించి చెప్పారు. ప్రభుత్వం ఈ నివారణ కేంద్రాలకు subsistence గాను, గ్రాంటుగాను డబ్బు యిస్తున్నది. ఇంకా దీనికి కావలసినదంతా తప్పకుండా చేస్తాము. శ్రీ M. R. అప్పారావుగారు నూజివీడు నీటి సరఫరా ప్రణాళికనుగూర్చి, family planning ను గూర్చి చెప్పారు. దానికి జవాబు శ్రీ నాగిరెడ్డిగారు చెప్పారు. శ్రీ పుండరీకాక్షాచార్యులు గారు మాట్లాడుతూ

Provincialisation of Taluk Head quarters ను గురించి చెప్పారు. తాలూకా కేంద్రాలలో వుండే ఆస్పత్రులను స్వాధీనం చేసుకుని inpatient ward లు పెట్టాలని అనుకుంటున్నాము. ముందుగా చిత్తూరు జిల్లాలోని పుంగనూరులోను, తూర్పుగోదావరిజిల్లాలోని రాజోలులోను వున్న ఆస్పత్రులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. పూర్తిగా ఆలోచించకుండా యే పనీ జరుగదు. ఈ డిమాండును వ్యతిరేకించకుండా ప్యాసుచేయమని కోరుతున్నాను.

Sri C. SUBBARAYUDU.— Point of information, Sir, మెట్టప్రాంతాలలో నారుకురుపులు ఎక్కువగా వున్నాయి. మంత్రిగారు కూడా దీనితో బాధపడ్డారు. దీని నివారణచేయడానికి ఇంతవరకు మందెవరూ కనిపెట్టలేదు. సైన్సు ఇంత అభివృద్ధికి వచ్చినా దీనికి మందు కనిపెట్టకపోవడం ఆశ్చర్యం. ప్రభుత్వం దీని నివారణకు తగు పరిశోధనలు జరిపించడానికి పూనుకుంటుందా ?

The Hon. Sri D. SANJIVAYYA :— ఈ నారుకురుపులు రావడానికి కారణాలు ముఖ్యంగా దిగుడు బావులలోని నీరు వాడడం. వీటిని చేదు బావులుగా మారిస్తే ఈ బాధ వుండదు. కాని అట్లా మార్చడానికి చాలా డబ్బు కావాలి. గార్గేయపురం గ్రామంలో ఒక పెద్ద బావిని రెండు మూడు వేల మంది ఉపయోగిస్తారు. ఆ నూతికి గల మెట్లవద్ద నాపరాళ్లు అడ్డమువేసి నూతికి గిలక వేసి నీళ్ళు తోడుకుంటున్నారు. ఆ విధంగా చేస్తే నారుకురుపులు రావడానికి అవకాశం లేదు. దీనిని సులభంగా ప్రజలే చేసుకోవచ్చు, Health staff కు ఈ విషయంలో నేను instructions యిచ్చాను. నేను వెళ్ళినచోటల్లా అట్లాగే చెప్తున్నాను.

Mr. SPEAKR—I am now putting the cut motion of Sri M. Veerabhadram to the vote of the House

The question is :

"That the allotment of Rs. 21,33,000 under Demand XVII - Public Health be reduced by Rs. 100/—"

The motion was lost.

I will now put the main motion to the vote of the House.

The question is :

"That the Government be granted a sum not exceeding Rs. 21,33,000 under Demand XVII — Public Health."

The Motion was carried and the Demand made.

Demand XI—District Administration and Miscellaneous.

Mr. SPEAKER — I have already announced that the time originally allotted has been reduced under each Demand to one hour.

Demand XI	— District Administration and Miscellaneous.	1 hour
Demand XV	— Education.	1 ,,
Demand XXII	- Harijan Uplift.	1 ,,
Demand IV	— Forest.	1 ,,
Demand VIII	— Irrigation.	1 ,,

I am not able to please very many of the hon. Members. Each hon. Member wants 10 or 15 minutes to speak which is not possible. The Members must give me some discretion. I will be able to give only one hour for Demand XI — District Administration and Miscellaneous.

The Hon Sri K. KOTI REDDI — Sir, I Move :

"That the Government be granted a sum not exceeding Rs. 1, 31, 72, 500 under Demand XI — District Administration and Miscellaneous."

అధ్యక్షా ! ఇప్పుడు నేను మాట్లాడ దలచలేను. సభ్యులు మాట్లాడాక మాట్లాడతాను.

Mr. SPEAKER —The Motion is—

"That the Government be granted a sum not exceeding Rs. 1,31,72,500 under Demand XI—District Administration and Miscellaneous."

Sri VAVILALA GOPALAKRISNAIAH :— Sir, I move :

"That the Allotment of Rs. 1,31,72,500 under Demand XI—District Administration and Miscellaneous be reduced by Rs. 100/-"

అధ్యక్షా! నేను ఈ cut motion ను ప్రతిపాదిస్తూ పెద్ద మొత్తాన్ని 100 రూపాయలకు కోతకోస్తూ ఉపపాదిస్తున్నాను. పాలసీ చర్చించడానికి, ఈసారి రెవిన్యూ డివిజనులు, డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ సూప రింటెండెంట్లు మొదలైన వారిని తగ్గించి తాలూకా అధికార్లకే ఇంకా ఎక్కువ అధికారాలు యివ్వమని, రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుత్తి, ప్రత్తికొండ, ఆదోని, ఆలూరు, తాడిపత్రి తాలూకాలతో ఒక జిల్లాను యేర్పాటు చేయమని కోరడానికి" దీనిని ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా! ప్రజాజీవితానికి సంబంధించినంతవరకు జిల్లా పరిపాలన అనేది చాలా ప్రాధాన్యమైనది. జిల్లా పరిపాలనకు సంబంధించిన శాఖలు ఎన్నో వున్నాయి. ఒక departmental head కు, మరొక departmental head కు కలయదు. ఒకరు చెప్పింది మరొకరికి నచ్చదు. ప్రతిష్టలు, పట్టుదలలు ఎవరెక్కువ అనే కావేషాలతో పని కుంటుపడుతున్నది. ఒకరి మీద మరొకరికి సామాన్యంగా వుండే వ్యక్తిగత ద్వేషాలవల్ల పని జరగడంలేదు. దీనికి చాలా చిక్కులున్నాయి. ఒక డిపార్టుమెంటుకు మరొక డిపార్టుమెంటుకు సంబంధం లేదు. ఒక చిన్న ఉదాహరణ చెప్తాను. నాకొక డిపెన్సను వారంటు పోలీసు స్టేషనులో యిచ్చి మరల తీసికొన్నారు. మరొకటి యిచ్చారు. ఆ మొదట యిచ్చిన కాగితం మళ్ళీ నాకు రావాలని వ్రాస్తే దానికి జవాబు 3 నెలలు పట్టింది. అది చూస్తే 36 references తో వచ్చింది. చివరికి దాంట్లో వున్న దేమిటంటే నాకు కావలసిన కాగితం మరెవరివద్దనో వున్నదని, లభించజాలదని జవాబు వచ్చింది. ఇదే విధంగా అత్యవసర విషయమై అర్జీ పంపుకున్న ఒక రైతుకు, ఒక సర్టిఫికేట్‌కోసం అప్లికేషన్ పెట్టుకున్న ఒక విద్యార్థికి, compensation కోసం అర్జీ పెట్టుకున్న ఒక కూలీకి, ట్రెజరీలో కట్టిన డబ్బు తిరిగి రావాలంటే ఒక వ్యాపారస్తునికి ఇంతంత ఆలశ్యం జరుగుతూవుంటే వారిగతి ఏమికాను? Administration లో ఒక డిపార్టుమెంటుకు, మరొక డిపార్టుమెంటుకు సంబంధం వుండాలి. డిప్యూటీ కలెక్టర్లున్నారే గాని వాళ్ళు చేసేపని ఏమీ లేదు. అజగళ స్థనాలు ఎంత ప్రయోజనమో వారూ అంతే.

మనకు ఆంధ్రరాష్ట్రం క్రొత్తగా వచ్చింది. కాబట్టి మనరాష్ట్ర పరిపాలనను ప్రజానురంజకంగా చేసుకునేందుకు వీలుగా జిల్లాపరిపాలనలో మార్పులు చేసుకుర్రావాల్లి. డెప్యూటీ హోదాలోవున్న అందరు ఉద్యో

గస్థులను తీసెయ్యాలి. వాళ్ళని తగ్గిస్తే కొంతవరకు administration బాగు పడుతుంది. డెప్యూటీ అన్నమాట మన డెప్యూటీ ఛీఫ్‌మినిష్టరు గారికి చెందదు సుమండీ! (నవ్వు). అసలు పరిపాలనంతా ఎవరివల్ల నడపబడుతోంది? గ్రామోద్యోగులతోటి, non-gazetted ఉద్యోగస్థులతోటి నడపబడుతోంది. ఈనాడు non-gazetted officers యొక్క క్షోభ చూస్తే చాలా బాధగావుంది. వారినిగురించి ఇంకొకమిత్రుడు మాట్లాడతానన్నాడు కాబట్టి ఈ విషయం నేను మాట్లాడను. నిజంగా వాళ్ళపొట్టకు చాలినంతతిండి లేకపోతే ఫలితం లంచగొండితనం. కాబట్టి వాళ్ళజీతాలను ముందుగా పెంచాలి. ఈ administration సరిగా, సులభంగా నడవడానికి బొంబాయి గవర్నమెంట్‌వారు స్పెషల్‌గా ఒక కమిటీని వేశారు. దాని రిపోర్టుకూడా వచ్చింది. మీరు కూడా అలాగే ఒక కమిటీని వేస్తే దీన్ని సక్రమమైన పద్ధతిలో పెట్టడానికి బాగుంటుందని చెపుతున్నాను. Departments లో రెడ్ టేపిజమ్ ఎక్కువగాఉంది. అందువల్ల ఈ కాగితాలు కదలకుండా ఉండడానికి ఒక కారణంకూడాను. దీనివల్ల ప్రజలకు ఎక్కువ డబ్బు ఖర్చవుతోంది. అందువల్ల administration ను పూర్తిగా మార్చాలి. ఈ విషయంలో చాలా సులభంగా చేయతగిన విధానాలు ఉన్నాయి. గ్రామ పరిపాలనదగ్గరనుంచి జిల్లాలో చాలా departments ఉన్నాయి. వాళ్ళందరిమీద పెత్తనం కలెక్టరుదే. ఏదైన ఒక కాగితాన్ని గురించి సంజాయిషీ అడిగితే, పాపం ఆయన ఏమి చేస్తాడు? ఆ Department ని అడగండి అంటాడు. అంతేకాకుండా పాపం ఒక్క కలెక్టరు ఎన్నిపనులు చేయగలడు? అందుచేత ఆయనకు సహాయంగా అసిస్టెంటు కలెక్టరు, డెప్యూటీకలెక్టరు, అడిషనల్ కలెక్టరు, ప్రొబేషనరీ కలెక్టరును వేశారు. ఏదైన ఒక విషయం ప్రొబేషనరీ కలెక్టరును అడిగితే నేను పని నేర్చుకోడానికి వచ్చాను నాకేమి తెలుసు అంటాడు. అడిషనల్ కలెక్టరుకి, కలెక్టరుకి పడదు. కాగితం సంగతి అధోగతి అవుతోంది. అందుచేత గవర్నరుకన్నాకూడా మించిన కలెక్టరుయొక్క అధికారాలను తగ్గించి, ఈ administration సరిగా నడవడానికి జిల్లా కమిటీలకు ఎక్కువ అధికారాలు ఇస్తే బాగుంటుంది. ఒకసారి జైప్రకాష్‌నారాయణగారు చెప్పారు — జిల్లా పరిపాలన అసంబ్లీలో మాదిరిగా చేయాలని. ఆయనకు ముందే సురేంద్రనాథ్‌బెనర్జీ 'డెమాక్రటిక్ స్వరాజ్' అనే పుస్తకం

వ్రాసి అందులో జిల్లాకు ఒక కౌన్సిల్ ఉండాలని, ఆ కౌన్సిల్ కు సర్వాధికారాలు ఇవ్వాలని చెప్పారు. అందుచేత ఆ విధంగాచేస్తే బాగుంటుంది. పోలీసు అధికారాలు కూడా ఈ జిల్లా కౌన్సిళ్ళకు యివ్వాలి. ఇందులో కొంత నష్టంవుందని ఎవరైనా అనవచ్చు. ఎందుచేతనంటే బ్యూరోక్రసీకంటే, డెమాక్రసీ ఎన్నికష్ట నష్టాలతో ఉన్నా ఉత్తమమేకదా! దీనికోసం జిల్లా కమిటీలకు ఏర్పాటుచేస్తే బాగుంటుంది. Radio Development ను కూడా ఇందులోనే చేర్చారు. రేడియో సెట్లు గ్రామాలకు ఎక్కువగా ఇమ్మని కోరుతున్నాను.

తరువాత ఈనాడు ఉండే దేవాలయాలన్నిటినీ Provincialise చేస్తాం అంటున్నారు. అలా చేస్తే ఈనాడు జరిగే అన్యాయాలు జరగకుండా పోతాయేమో చూద్దాం. జిల్లాపరిపాలన ఒక కౌన్సిల్ ద్వారా నిర్వహించమని కోరుతున్నాను. ఈ కట్ మోషన్ ను అంతా బలపరచమని కోరుతున్నాను.

Sri R. SIDDANNA GOWD — అధ్యక్షా! ఈ డిమాండుపై నేను cutmotion ను ఇచ్చి ఉంటిని. దాన్ని ఇక్కడ చదువుతున్నాను.

"To reduce the allotment of Rs. 1,31,72,500/- for District Administration and miscellaneous by Rs. 100/-

1. (to discuss the abolition of Jamabandi, the retransfer of powers to assign banjar lands of patta, to the Tahsildars as originally existed to expedite the quick disposal of applications,

2. the delay in the disposal of loan applications; and

3. the need to stamp out corruption in the lower subordinate officers of the department including village officers.)

మొదటి విషయం ఈ జమాబందీ అనేది చాలా సంవత్సరాలుగా ఉంది. బ్రిటిష్ సామ్రాజ్య కాలంనుండి ఈ పద్ధతి వచ్చింది. ఈ జమాబందీ పేరుతో ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం చేయబడుతున్నవో తెలియకుండా ఉంది. సబ్ కలెక్టర్లు పళ్ళు, ఫలహారాలు చేయడంతో జమాబందీ జరుగుచున్నది. ఈ విధానంవల్ల రైతులకు

ఎక్కువనష్టం కలుగుతోంది. పూర్వం బంజరు భూముల గురించి, భూములవల్ల వచ్చే వాదోప వాదాలను గురించికూడ తహసీల్‌దారులే ఆయా గ్రామాలకుపోయి సంచరించి తెలుసుకొనేవారు. ఇప్పుడు అది లేదు. ఇప్పుడు కలెక్టర్లకు పట్టాలుఇచ్చే అధికారం ఇచ్చిన తరువాత delay ఎక్కువగా జరుగుతున్నది. దీనివల్ల ప్రజలకు ఎక్కువ ఇబ్బంది కలుగుతున్నది. కాబట్టి ఈ భూములదరఖాస్తులను శీఘ్రంగా పరిష్కరించవలసి ఉన్నప్పుడు వాటిని తహసీల్‌దారులే చూడవలసి ఉన్నది. ఈ విషయంలో రెవిన్యూ మంత్రిగారు ఆలోచించవలసి ఉంది.

మూడవ విషయం—ఈ Department లంచగొండితనం చాలా పెరిగి పోతోంది. నేను నిదర్శనాలుకూడా తెచ్చి రాజగోపాలాచారి గారితోకూడా చెప్పాను. సాక్షుల పేర్లు ఇచ్చాను. ఎన్నిచేసినా ప్రభుత్వం చర్యతీసుకోలేదు. ఇది ప్రజాప్రభుత్వానికి దారితీస్తున్నదా లేక లంచగొండి తనానికి దారితీస్తున్నదా ? ఈ ప్రభుత్వం మొదటినుండీ కూడా ఒకే దృక్పథంతో నడుస్తున్నది. ఈ దృక్పథం మార్చుకోక పోతే ఇది ప్రజా ప్రభుత్వంకాదు. తరువాత ఈ తాలూకా ఆఫీసులకు మా జోటి వాళ్ళు పోతే మమ్మల్ని కూర్చోమంటారు. కాని మా తో వచ్చిన పెద్దమనుషులను కూర్చోమనడానికి అక్కడ కుర్చీలు ఉండవు, చోటూ ఉండదు. అందుచేత అక్కడ నాలుగు కుర్చీలు వడేస్తే పెద్దమనుషులు కూర్చోడానికి వీలుగా ఉంటుంది.

Mr. SPEAKER :—The cut motions given notice of by all other Hon. Members will be deemed to have been moved and I will call the speakers in that order.

Sri G. RAMA RAO:— అధ్యక్షా! మనకు స్వతంత్రము వచ్చిన తరువాత administration లో democracy ఒక వైపున క్రమంగా ఏర్పడుతున్నప్పటికిని, యీ beauracrecy పోయి, ప్రజలలో యిప్పుడు సౌకర్యాలు ఎక్కువవుతాయని ఆశించినప్పటికీ, తగ్గుతూవున్నవి. కాని మొదటినుంచి గూడా బ్రిటిషువారు administration కు గాను పెట్టిన machinery ప్రజలకు చాలా యిబ్బందులు కలుగజేస్తున్నవి. మొదటి నుంచి కూడా యీ ఉద్యోగస్తులకు ప్రజలకు వున్న సంబంధాలు, ఉద్యోగస్తులు ప్రజలతో యే విధంగా నడచుకోవలసిందిన్నీ చూస్తే ఉద్యో

గస్తులు ప్రజలను బానిసలుగా చూడటం జరుగుతున్నట్లుకనిపిస్తున్నది. దీనికి బ్రిటీషువారే కారకులని చెప్పగలను.

బ్రిటిషువారి హయాములోవలె ప్రతిప్రభుత్వ ఉద్యోగికిన్ని confidential sheets అని పెట్టి పెద్ద చిన్న వుద్యోగస్తులను differentiate చేసి, administration లో promotion యిచ్చే విషయంలో చాల అన్యాయములు చేస్తున్నారు. పై ఉద్యోగస్తులు administration లో confidential sheets సహాయముతో క్రింద వుద్యోగస్తులకు promotion రాకుండా పాడుచేస్తున్నారు. ఇంతే కాకుండా దీన్నిబట్టి చూడగా ముఖ్యముగా మనజాతిలోనే యీ జబ్బు వున్నట్లు కనబడుచున్నది. దీని కంతటికి బాధ్యత ప్రభుత్వముదే అని అంటాను. సొసైటీలో వున్న యిబ్బందులు తొలగించే బాధ్యత మనపై యున్నది.

ముఖ్యముగా రివెన్యూ డిపార్టుమెంటులో తాలూకా administration లోగాని జిల్లా administration లో గాని ఈఅరాచకాలు యేవిధంగా వున్నవో తెలియజేస్తాను. ఒకరివిన్యూ యినస్పెక్టరు పనిచేయడానికి యెంత యిబ్బంది పడుతున్నాడో తెలియజేస్తాను. ఉదహరణకు వడాలిఫిర్కా కానుకోల్లుఫిర్కాలు వున్నవి. ఈ కానుకోల్లు ఫిర్కా రివిన్యూ ఇనస్పెక్టరు వడాలిఫిర్కా దాటిపోయి తనయొక్క jurisdiction కు సంబంధించిన పనులు మరొక ఫిర్కాలో వుండటం వల్ల ఆ గ్రామాలన్ని దాటిపోయి పనులు చాలా inconvenience తో జరుపుకోవలసి వస్తున్నది. గుడివాడ తాలూకా ముదినేపల్లి ఫిర్కాకు సంబంధించిన రివిన్యూ యినస్పెక్టరు యీ విధంగానే పని సాధ్యము కాకుండా చాల యిబ్బందులు పడవలసి వస్తున్నది. జిల్లా ఆఫీసులు చూద్దామంటే అక్కడ ఒకళ్ళు యిద్దరు U. D. C లు వుంటారు. వారు రోజుకు 30, 40 కాగితాలు చూచుకోవలసి వస్తున్నది. వాళ్ళను ఆ విధంగా inconvenience చేయడంవల్ల పనిసాఫీగా జరగటంలేదు. కైకలూరు బందరు తాలూకాలలో అదేవిధంగా సంవత్సరాలు తరబడి పనిజరగకుండా కాగితములు ఆగిపోయినవి. ప్రభుత్వము దీనికి జవాబు చెప్పలేకపోతుంది. ఒక assignment ను గురించి కాగితాలు కావాలంటే దానికి అనేక విధమైన తంతు తయారుచేయటము అది ఒక పరిపాటిగా వస్తున్నది. అంతే కాకుండా ఒక తాలూకా ఆఫీసులో

30, 40 మంది గుమాస్తాలు వుంటారు. ఇందులో యిద్దరు upper division clerks వుంటారు. వీరికి promotion రావాలంటే ఎన్ని ఏండ్లు బట్టుతుంది. అందుకనివారికి ఉత్సాహముండదు. పనిసరిగా సాగదు. అదే విధంగా వీరిమీద supervise చేయడానికి డిప్యూటి తహసీలుదారు లేక డిప్యూటి కలెక్టరునో వేయడము జరుగుతున్నది. కాని ఆ ఆఫీసుకు తగిన గుమాస్తాలను వేయడంలేదు. ఇంతమంది వుండే బదులు ఒక డిప్యూటి కలెక్టరును వేస్తే పని చురుకుగా సాగుతుంది. అంతేకాని ఇంతమంది డిప్యూటి తాహసీలుదార్లు అవసరంలేదు. అందువల్ల ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగములో మార్పులు తేవడానికి ప్రయత్నించాలి. Efficient గా కూడ జరుగుటలేదు. Deputy Collector Offices యిప్పుడు Post Offices గా మారి పని యేమి జరుటగుటలేదు. ఆ గుమాస్తాలను యితర తాలూకా ఆఫీసులతో కలపివేసి experiment చేయడానికిగాను ఒకే Central ఆఫీసుపెట్టితే పని సాఫీగా జరిగే అవకాశము వుంటుంది. ఆఫీసులో staff తక్కువగావుంచి sepervising staff జాస్తిచేస్తే efficiency నాశనము అవుతుంది. B. A. ప్యాసుఅయినవాడికి 80, 90 రూపాయలు యిస్తుంటే వారి జీవితము ఎలాసాగుతుంది. ఆఫీసు పని efficient గా వుండాలంటే జీతాలు జాస్తిచేసి వారికి పూర్తి encouragement యివ్వాలి. తర్వాత ప్రస్తుతప్రభుత్వ విధానాన్ని బట్టి చూస్తే యీ confidential sheets వల్లను జీతాలు కొద్దిగావుండటం వల్లను, వారు కూలి పనిచేస్తున్నట్లుగా భావించుకుంటున్నాను. ప్రభుత్వ వుద్యోగులకు Fundamental Rules వున్నవి. తరువాత 1933 New leave rules అని ప్రభుత్వమువారు ప్రవేశపెట్టారు. Fundamental Rules ప్రకారము ఏవుద్యోగియైనను ఎన్ని సంవత్సరములు పనిచేస్తే జీతముమీద అన్ని నెలల leave అతనికి retire అయ్యేలోపలకూడ అతను accumulate చేసుకోగలడు. ఇష్టము వచ్చినప్పుడు వాడుకొనుటకు వీలుంటుంది. అట్లాంటిది యీ 1933 Rules ప్రకారము క్రొత్తగా ఉద్యోగములోజేరే వారికి అన్వయింపజేస్తూ వున్నందువల్ల మూడుమాసములుకన్న జాస్తిగా accumulate అయినట్లైతే అది అతను వుపయోగించుకోకపోతే forfeit గావటము సంభవించు చున్నది. Work జాస్తిగా వుండటంవల్ల సమయానికి సెలవు దొరకదు. అందువల్ల గుమాస్తా forfeit చేస్కుకోవలసే

జరుగుతున్నది. Service చేసినవాళ్ళు leave లేకుండా కష్టపడవలసి వస్తున్నది. అందువల్ల New leave rules ఎత్తివేసి Fundamental Rules ను అన్వయింపజేయ వలసిందని కోరుచున్నాను. ఉద్యోగస్తులకు కూడ యిది ఒక encouragement అని చెప్పగలను. Staff కు సరియైన encouragement యివ్వకపోతే ప్రభుత్వకార్యక్రమము efficient గా జరుగనేరదంటున్నాను. ప్రభుత్వము యీ విషయాన్ని గుర్తించాలని మనవిచేస్తున్నాను.

Sri K. VARADACHARI :— ఈ డిమాండు క్రింద విశేషంగా మాట్లాడుటకు వ్యవధిలేదు. కోటాను కోట్ల విషయాలు వున్నవి. అయి నప్పటికినీ ఒకటి రెండు మాటలతో ముగిస్తున్నాను. జిల్లా administration లో ముఖ్యంగా Revenue Department offices లో పాత records యేమైనా కావాలంటే అక్కడ ఆ records కనబడవు. Birth and death registers, Service inam registers మొదలైన permanent గా వుండవలసిన records ప్రజలకు యెల్లప్పుడునూ అవసరం వుంటుంది. వీటి విషయమై తాలూకా ఆఫీసులోగాని, కలెక్టరు ఆఫీసులలోగాని యీపాత రికార్డులు, రిజిష్టరులకు extracts ప్రజలు కోరినట్లైతే, అవి లేవని చెబుతూవుంటారు. నిజస్థితి పరిశీలించి చూడగా యీ రికార్డులు tamper చేసి యుండడం జరుగుతున్నది. ముఖ్యముగా తాలూకా ఆఫీసులలో యీ రికార్డుల కొరకు అడిగితే, ఆ రికార్డు పోయింది అని జవాబు చెప్పడం జరుగుతున్నది. దీనికి కారణం కూడా యే ఆఫీసరు అయినను కనిపెట్టకుండా, ఎవరికి వారు వూరుకొంటారు. యీ కారణంచేత ప్రజలకు అనేక విధాల నష్టం కలుగుతున్నది. ప్రభుత్వం యీ విషయములో తగు శ్రద్ధవహించి, పాత రికార్డులను అంతయు జాగ్రత్త చేయించుటకు తగుశ్రద్ధ తీసుకోవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రెండవ విషయము యేమిటంటే. ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యంగా ఈ రివిన్యూ డిపార్టుమెంటుకు చెందిన mofussil offices లో లంచగొండితనము విపరీతముగా పెరిగిపోయింది. దీనికి కారణము కలెక్టర్ల యొక్క administration లో defects వున్నందు వలననే గుమాస్తాలమీద సరియైన supervision లేని కారణముచేత యీ లంచగొండితనము యింత విపరీతముగా పెరగటము సంభవించింది.

దీనికి కలెక్టర్లదే లోపము అంటాను గాని, మరెవ్వరిది కాదని వక్కాణించి చెప్పగలను. ఉదాహరణకు ఒక విషయము ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. మా చిత్తూరు జిల్లాకు Sri N. Subrahmanyam గారిని ఒకప్పుడు కలెక్టరుగా వేశారు. ఆయన యీ లంచగొండితనము చూచి ఒక ఆర్డరు ప్యాసుచేశారు. అదేమిటంటే, యే టూరింగు ఆఫీసరుగూడా తనవద్ద యే reference అయినను 48 గంటలలోగా dispose of చేయవలెననిన్నీ అట్లు చేయనిపక్షములో సంజాయిషీ యివ్వవలెనని ఆర్డరు వేశారు. ఈ ఆర్డరువల్ల ప్రతి టూరింగు ఆఫీసరుగూడా తగు సంజాయిషీ యివ్వవలసి వస్తుందనే భయముతో references అన్నియు త్వరలో dispose of చేస్తూ వచ్చారు. ఈ disposal ప్రజలకు ఎంతో ఉపయోగముగా వుంటున్నది. ఇటువంటి చర్యలు strict గా enforce చేసినట్లైతే లంచగొండితనమునకు scope వుండదని అంటున్నాను.

మరొక విషయం చెబుతున్నాను. మద్రాసురాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు రెవెన్యూబోర్డు administration లో ఒక ప్రణాళిక తయారుచేస్తున్నారు. అదేవిధంగా మన ఆంధ్రరాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టినట్లైతే, రెవెన్యూ administration ఎంతో బాగుంటుంది. వారి ప్రణాళికలో ముఖ్యాంశ మేమిటంటే Revenue Board Members ను తగ్గించి అయిదు, ఆరు జిల్లాలకు ఒక Divisional Commissioner ను ఏర్పాటు చేయాలని యున్నది. ఈ Commissioner touring officer గా వుండి కలెక్టర్లమీద direct supervision చేస్తే, Revenue administration బాగు పడటానికి ఎంతో అవకాశము వుంటుంది. ప్రజలకు కూడా వారి పిటీషనులకు త్వరలో జవాబులిచ్చుటకు సావకాశముంటుందని నా అభిప్రాయము. ప్రభుత్వము యీనాడు నేనుచేసిన సూచనలను గమనించి తగు చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri V. CHIDANANDAM:— అధ్యక్షా, ఇప్పుడు యింతకు పూర్వము మాట్లాడిన శ్రీ వరదాచారిగారు చెప్పిన విషయాలలో వారితో నేను ఏకీభవిస్తూ నేను వాటికి తోడు మరిరెండు విషయాలు ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. బద్వేల్ తాలూకా ఆఫీసులో Revenue. fasli 13 వ నెంబరు రిజిష్టరుకు నకళ్ళు ఎవరైనా కావాలని కోరితే,

ఆఫసలీ రికార్డు అసలు వురుమే లేదని తాలూకా ఆఫీసువారు సమాధానం చెబుతారు. ఈ రికార్డు ఏమైనదనే సంగతి ఏ అధికారి గూడా విచారించటానికి పట్టించుకోరు. ఆ రికార్డు కొరకు విచారణ జరిగితే, దానికి సంబంధించిన Head Clerk ను వదలిపెట్టి అక్కడవున్న జమానును మీద ఆ తప్పు మోపి, జమానుకు ఏ 0—4—0 లో ఏ 0—8—0 జరిమానా వేస్తారు. కాని నిజంగా చార్జిలోవున్న Head Clerk ను వదిలివేస్తారు. వాస్తవంగా Head Clerk చార్జిలో వున్న రికార్డు పోయినట్లైతే, Head Clerk ను శిక్షించాలేగాని అన్యాయముగా జమానుకు జరిమానా వేస్తే ప్రయోజనమేమి? ఈ విధంగా పై వుద్యోగస్థులు నేరము చేసినను క్రిందపనిచేసేవారిమీదకు నెట్టి, తప్పుకొనుట అన్యాయమంటాను. ఇదే విధంగా సిద్ధవట్టం పట్టణంలో ఒక రెడ్డిగారు నకళ్ళకు దరఖాస్తుచేస్తే, ఆ ఆఫీసులో దానియొక్క file పోయిందని తెలిసింది. ఈ విషయంలోకూడా చార్జిలోవున్న Head Clerk తప్పు కొని జమాను ఫైలు పారవేశాడు అనిచెప్పి, అక్రమముగా జమానుకు 0-4-0 లు జరిమానా విధింపజేయబడ్డది. ప్రభుత్వం యీ విషయములో సరియైన విచారణచేసి పై అధికారిని శిక్షించినట్లైతే, administration బాగుపడుతుందంటున్నాను. ఎందుకంటే, నేరముచేసేది పై వుద్యోగస్థులు శిక్షింపబడేది క్రింద ఉద్యోగస్థులు - ప్రభుత్వం యిటువంటి అన్యాయము జరుగకుండా అరికట్టాలి.

(2) ప్రభుత్వోద్యోగస్థులకు ఎలవెన్సులు రావలసిన వాటికన్న తక్కువగా యిస్తున్నారు. కారణము కర్ణంగారిని అడగగా, నాకు చెప్పవలసిన బాధ్యతలేదు అని బదులు చెబుతారు. అటుతరువాత Revenue Inspector వద్దకు వెళ్ళి అడిగితే, తనకు తెలియదు అంటాడు. దీనికి ఎవరు బాధ్యులో తెలియకున్నది. ఈ నాడు 15 రూపాయలు తెచ్చుకునే గుమాస్తాకు నూరురూపాయలు అప్పుకావాలంటే దొరకుట దుర్లభముగావుంది. గ్రామాలలో ఎవరిని అడిగినను, వీలుకాదని అంటారు. ప్రభుత్వము ఈ విషయములో ఉద్యోగస్థులకు తగు సౌకర్యములు కలిగించాలి. గ్రామాలలో రెడ్డి కరణం అవినీతితో ప్రవర్తిస్తూ, చాటుగా డబ్బు సంపాదించుకుంటారంటే, వాళ్ళకు జీతాలు తక్కువ కాబట్టి, వాళ్ళుతీసుకున్నను అంతగా తప్పులేదని నా అభిప్రాయము. అట్లాంటిది ప్రభుత్వోద్యోగస్థులు పెద్దజీతాలు తీసుకుంటూ అవినీతితో

ప్రవర్తిస్తూ, ప్రజలకు యిబ్బందులు కలుగజేస్తూంటే, యీ అవినీతిని అరికట్టటానికి ప్రభుత్వము తగు చర్య తీసుకోవాలి. రికార్డుకు రికార్డే ఎగరవేస్తే, యిక ప్రభుత్వ పరిపాలన ఏవిధంగా నుండగలదో. ప్రజా పరిపాలన అనిపించుకొనే ప్రభుత్వము ప్రజల విశ్వాసము ఎట్లు చూరగొనగలదో ఆలోచించాలి.

మరోక విషయం చెబుతున్నాను. జిల్లా కలెక్టరువద్దకు ఎవరైనా వకీలుగా వున్న M. L. A. ఏ పార్టీ తరఫునసైనను, ఏదైనా పని కొరకు వెళ్ళవలసి వచ్చినట్లైతే, ఆ M. L. A. తను కలెక్టరువద్దకు వకీలుగా వస్తాను, M. L. A. గా రాను, కనుక తనకు వకీలు ఫీజు క్రింద నూరు రూపాయలు యిస్తావా అని ఆ పార్టీని అడుగుతాడు, దీనివల్ల ప్రజలలో M. L. A. కు popularity వుంటుందో, unpopularity వుంటుందో గుర్తించాలి. కొంతమంది M. L. A. లు దీనివల్ల unpopular అయినారు. కాబట్టి దీనివల్ల M.L.A. తన యొక్క విద్యుక్తధర్మమును సరిగా గుర్తించలేదంటున్నాను. ప్రభుత్వానికి సంబంధించిన బాధ్యతను గుర్తెరగకుండా గ్రామాలలో కూడా యీ విధంగా చేస్తే అది ప్రజలకు యీ M.L.A. లు ఏ విధంగా సహాయపడగలరో మనవిచేస్తాను. కలెక్టర్ల దగ్గరనుంచి, పోలీసువారి దగ్గరనుంచి రికార్డులు వచ్చేటప్పుడు red tapisam వల్ల చాలా ఆలశ్యము జరుగుచున్నది. మేము కలెక్టరు వద్దకువెళ్ళి చెప్పుకుంటే, కలెక్టరు శెక్రటేరియట్‌కు టెలిగ్రాము యిస్తే, శెక్రటేరియట్‌వారు 'The matter is under consideration of the Government. The matter is receiving the attention of the Government'' అనేటటువంటి జవాబులు వచ్చునేగాని, సరియైన జవాబులు సకాలములో ప్రభుత్వమునుంచి రావడము లేదు. ఈ ప్రభుత్వ పాలనలో red tapisam జాస్తిగా వున్నందున, యీ పరిపాలనా విధానము మార్చాలని అంటున్నాను.

మరోక విషయము మనవి చేస్తాను. ఎవరైనా పై అధికారి గ్రామానికి వచ్చి ఆ గ్రామములో ఉల్లిపాయలు ఎన్ని పండుతవి అని కరణమును అడిగితే, జమాబంది అయినతరువాత చెబుతానని అంటాడు. కారణ మేమంటే, జమాబంది కొరకు అప్పటికప్పుడు యీ కరణం లెక్కలు తయారుచేసి, కలెక్టరువద్దకు తీసుకొని వెళ్ళుతాడు. అంతే

గాని, ఆయనవద్ద సరియైన లెక్కలు తయారుగావుండవు. కరణముగారు లెక్కలు అప్పటికప్పుడు తయారుచేసుకుంటాడు గనుక, కరణం లెక్కలు కాకుల లెక్కలు అని అంటారని మనవి చేస్తున్నాను. నాకు మాట్లాడుటకు టైము చాలనందున యింతటితో నా ఉపన్యాసము ముగిస్తున్నాను.

Mr. SPEAKER:— ఈ motion మీద మాట్లాడటానికి కొంతమంది పేర్లు యిచ్చి వున్నారు. ఇప్పటికే 12 గంటలు అయింది. యింకను ప్రతిపక్షము వారు గూడా చాలామంది మాట్లాడవలసి యున్నది. కాబట్టి దీనినిబట్టి చూస్తే పేర్లు యిచ్చిన ప్రతిపక్ష సభ్యులు అందరు మాట్లాడుటకు అవకాశం లేకుండా పోయేటట్లుగా వున్నది. అందరూ గూడా మాట్లాడాలంటే, ఒక్కొక్కరు అయిదు నిమిషాలకన్న ఎక్కువ సేపు మాట్లాడటానికి వీలుండదు. ఈ motion మీద చర్చ పూర్తి చేయదలచాను. శ్రీ నాగిరెడ్డిగారు మాట్లాడదలచితే, మాట్లాడవచ్చు.

Sri T. NAGI REDDI:— ఈ చర్చలో ప్రతిపక్షమువారికి మాట్లాడుటకు పూర్తిగా అవకాశము లేకపోతే, దీనిమీద యిప్పుడు చర్చ పూర్తి చేసేలోపల, నాకు యివ్వదలచిన అయిదు నిమిషాలు గూడా మొట్టమొదట శ్రీ వీరభద్రంగారికిస్తే, నా తరఫునగూడా వారే మాట్లాడతారని అంటున్నాను.

Mr. SPEAKER:- శ్రీ వీరభద్రంగారిని మాట్లాడమంటున్నాను.

Sri M. VEERABHADRAM:— అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలను నేను పునరుచ్చరణ చేయకుండా ప్రభుత్వానికి మరికొన్ని విషయాలను తెలియజేస్తున్నాను- ఆంధ్రరాష్ట్రము ఏర్పడినతరువాత, ప్రభుత్వ పరిపాలనా విధానములోని లోటుపాటులు నేను యింతవరకు చెప్పలేదు. జిల్లాలలోవున్న ప్రభుత్వ పరిపాలన తెలుగుభాషలో జరగాలనేది ప్రధమవిషయముగా ప్రభుత్వము తీసుకొని సాధ్యమైనంతత్వరలో ఆ నిర్ణయంవచ్చే బడ్జెటు సమావేశములోపల జరిగేటట్లు చూడాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి జిల్లా అధికారులకు వచ్చేటటువంటి పిటిషనులు వాటివిషయములో మిగతా శాసనసభ్యులు వేసిన ప్రశ్నలకు సమాధానాలు రాకపోతే Reminders పంపించితే దానికి వారు original యొక్క copy పంపించమంటారు. తీరా కాపీలు పంపిస్తే "the matter is under conisderation of the Government"

లేకపోతే "Action has already been taken" అని సమాధానాలు వస్తాయి. ఒక Deputy Collector comminique లో "నేను సమాధానము చెప్పనవసరములేదు" అని అంటారు. ఏ కొంచెము వచ్చినా, అవి ఆలస్యముగా వస్తాయి. Petitions కు వెంటనే జవాబులు వచ్చేటట్లు ప్రభుత్వము చర్య తీసుకోవలసినది. కాబట్టి యిప్పటికినీ జిల్లాలో జరిగే యీ అవకతవకలు లేకుండా చూడాలంటే, జిల్లాలలో పరిపాలనా విధానములో మార్పులు తీసుకురావలెను. పోతే, Central Pay Commission వారు యిచ్చిన award ను బట్టి pay scales విషయంలో వారుచేసిన recomendations అమలువర్చాలని N. G. Os. అందరు యెంతో కాలంగా ఆందోళనచేస్తూన్న సంగతి అందరికీ తెలుసు. వారి Recomendation యిదివరకే అమలులో పెట్టియుండవలసినది. ఈ విషయంలో జరిగే వివాదమునకు ఒకటి రెండు వుదహారణాలు యిస్తున్నాను. కేంద్రప్రభుత్వములో వుండే lower division clerk కు రు. 55/- లు, మొదలుకొని, రు. 55-3 - 85-4 - 120- స్కేలుతో, D.A and H.R.A కలిపి మొత్తం రు. 112/-లు జీతము వస్తూంటే, State ప్రభుత్వమువారు రు. 45/- లతో, రు. 45-3 - 75-2½-100 స్కేలులో, ప్రారభించి రు. 27/- లు Dearness allowance, రు. 7/- లు House rent Allowance అన్నీ కలసి రు. 74/-లు కన్న యెక్కువ రావడంలేదు. ఈ విధంగా యిచ్చేటప్పుడు, ఒకే పట్నంలో వీరికిచ్చే జీతాలలో యెంతో వ్యత్యాసము కనబడుతున్నది. ఖర్చులలో మాత్రం యేమీ తేడాలేదు. Watchman కు రు. 41/- లున్నూ, peon కు రు. 25/-లున్నూ యిస్తూన్నారు. ఈ విధమైన వ్యత్యాసము లేకుండా, వారి వారి జీవన ప్రమాణము వరకే అయినందున వారికి Central Pay Commission యొక్క recomendations అమలుపర్చి జీతాలనుయివ్వాలని అంటున్నాను. వారిద్దరుచేసే పని వక్కటే కాబట్టి వారికివకే scale లో జీతాలు యివ్వాలని Central Pay Commission వారి సిఫార్సులను శీఘ్రంగా అమలుపర్చవలెనని చెప్తున్నాను. ప్రభుత్వ కార్య నిర్వహణలో N. G. Os. జీతాల రాబడి తక్కువగా వున్నందున వారిలో అసంతృప్తి ప్రబలముగా వుంటున్నది. ప్రభుత్వము యీ అసంతృప్తిని తొలగించుటకు శీఘ్రముగా చర్యతీసుకోగలందులకు ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ప్రభుత్వోద్యోగులకు సెలవులు విషయములో Fundamental Rules ఒకటి, 1933 Madras Law Rules ఒకటి వుంటున్నవి. ఈ Fundamental Rules యిప్పుడు సర్వీసులోనికి వస్తున్నవారికి వర్తించవు. 1933 Madras Leave Rules ప్రకారము జరుగుతున్నది యేమిటంటే, ప్రతి ఉద్యోగిన్ని 90 రోజులకన్నా leave accumulate చేసుకోటానికి వీలులేదు. ఈ 90 రోజులలోగా యీ accumulated leave ఉపయోగించుకోక పోయినట్లైతే, forfeit అయిపోతుంది. Old Leave Rules ప్రకారం ఎంతైనా accumulate చేసుకోవచ్చు, forfeit కాదు. Forfeit కాకుండా 90 రోజుల సెలవును వాడేసుకున్న తరువాత ఏజబ్బొచ్చేస్తే సెలవు దొరకదు. కాబట్టి యీ leave విషయములో ఉద్యోగస్థులకు చాలా అసౌకర్యాలు వున్నవి కాబట్టి, ఈ 1933 Madras Leaves Rules ను రద్దుచేసి, Fundamental Rules ను అమలులో పెట్టినందున కొంత సౌకర్యాలు కలుగుతవి కాబట్టి ఈ Leaves Rules విషయములో తగు మార్పులు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇప్పుడు ఈ రాష్ట్రం విడిపోయిన తరువాత ఏకలక్టరు ఆఫీసుకు వెళ్ళినా తాలూకా ఆఫీసుకు వెళ్ళినా reversion అనే అనుభూతం కనబడుతూఉంది. డిప్యూటీ తాసీల్దారులు U. D. C. లు అయి పోతున్నారు. దీనికి కారణం సివిలు సప్లైల శాఖను ఎత్తివేయడం, అని ఉపముఖ్యమంత్రిగారు చెప్పవచ్చు. కాని ఆంధ్రేతర ఆఫీసర్లను ఇంకా ఉంచుకోవడంగా కనబడుతున్నది. ఆశలు పెట్టుకున్న గుమస్తాలు, పోలీసు శాఖలో క్రింది వుద్యోగస్తులు నిస్పృహతోను నిరాశతోను ఉన్నారు. ప్రభుత్వం ఇది ముఖ్యముగా గమనించవలెనని కోరుతూ విరమించుచున్నాను.

Mr. SPEAKER :—Now, the Hon. Minister for Land Revenue will reply to the debate.

The Hon. Sri K. KOTI REDDI :—అధ్యక్షా! సభ్యులు చెప్పినది అంతా విన్నాను. ఆలోచనచేసి తగిన ఉత్తర్వులు యిస్తాను. ఇంతవరకు బంజర్ల గురించి చాలామంది చెప్పారు. రాయలసీమలోను అన్ని ప్రాంతాలలోను కూడా ఉన్నవి.

మారటోరియం గురించి చెప్పినవారు ఎవరూ శిస్తుల విషయం చెప్పలేదు. ఇది ముఖ్యమైన విషయము.

జిల్లా అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన ఒక విషయం చెప్ప దలచుకున్నాను. 5, 6 సంవత్సరాలనుండి నెల్లూరు మెరక ప్రాంతాలలోను గుంటూరులో కొన్ని చోట్లను కొత్త పైరులు వెయ్యడంవల్ల రైతులు కష్టపడుతున్నారు. వర్షంలేకను కొంత వర్షాలు జాస్తికావడంచేతను నష్టాలు వచ్చినవన్నారు. Land Revenue వసూళ్ళకు, Land వసూళ్ళకు చాలా కష్టంగా ఉన్నదంటున్నారు. కలక్టర్లు కూడా సమాచారము పంపినారు. అనంతపురములో 76 లక్షలు బాకి వుంది. కడప తక్కిన జిల్లాలలోకూడా అలాగే వుంది. పోస్టుపోను చేస్తే మన జీతాలకే కష్టం. లేకపోతే రైతులకు ఇబ్బంది. ప్రభుత్వం రైతులకు సహాయం చేయ్యాలని ఉద్దేశ్యం పెట్టుకుంది. కోయర్సివుఫోర్సు ఉపయోగించి వసూళ్ళు చెయ్యవద్దని instructions యిచ్చేను.

రెండవ విషయం జీతాలగురించి. సెంట్రలు పే కమిషను జీతాలు ఇవ్వాలంటూరు. ఇచ్చేవారు మీరున్నారు. వరు మానం మీరుఎక్కువగా ఇస్తే జీతాలు ఎక్కువ చేస్తాము. ప్రస్తుత పరిస్థితులలో వ్యక్తులకు కొంతమందికి ఎక్కువ వరు మానము కొంతమందికి తక్కువ ఉన్నంతకాలం ఈ జీతాల ఎక్కువ తక్కువలు లేకుండా చెయ్యడం సాధ్యం కాకపోవచ్చును. ఇది ఒక రోజులో అయ్యే పని కాదు. రష్యాలో చేసినారని విన్నాము. రష్యాగురించి మీరంతా చదవకమునుపే కూడా చదివాను. కాని దానివల్ల కీడేకల్గింది. ఆదేశంలో 1917 లో కూలీలకు జీతాలు ఎక్కువ ఇవ్వాలన్నారు కాని ఆచరణలో సాధ్యము కాదని తెలిసిపోయింది. అక్కడా skilled worker unskilled worker అనేబేధముఉంది. మనదేశంలోకూడా అదేవిధముగా చేసికొందుము. కోఆపరేటివు సొసైటీల విధానము ఎక్కువగాఉన్న డెన్మార్కు నార్వే స్వీడనుల గురించి కూడా చదివాను. అక్కడ ప్రెసిడెంటు బస్సులో పోతాడు వస్తాడని విన్నాము. క్రిందివారికి ఎక్కువ చెయ్యవచ్చును. పైవారికి తక్కువ చెయ్యవచ్చును.

కరప్షను విషయంలో నాకు తెలుసు. దినానికి 2, 3 కాగితాలు వస్తున్నాయి. ఛార్జిలు పెడితే రుజువుకాక ఫైల్సు పెట్టుకున్నాను. ట్రాన్సఫరుచేస్తే ఇక్కడ పుచ్చుకున్న లంచాలు అక్కడ పుచ్చుకుంటాడు. ఒక్క T. D. C కు మాత్రం లంచాలు పుచ్చుకొనే అవకాశం లేదు. ఈ లంచగొండి తనం తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

వీలున్నంత వరకు రైతులకు మేలుచేస్తాము. అప్పులు కూడా మంజూరు చేయిస్తాను. అసెంబ్లీ మెంబర్లు పంపుకున్న అర్జీలకు అక్నాలెడ్జమెంటు లేదన్నారు. ఆన్సర్లు మాత్రం ఇస్తున్నాము. సాధ్యమో అసాధ్యమో చూచుకొని జవాబు పంపిస్తున్నాము.

Mr. SPEAKER :—I will now put the cut motion of Sri Vavilala Gopalakrishnaiah to the vote of the House.

The question is :—

"That the allotment of Rs. 1,31,72,500 under Demand XI District Administration and Miscellaneous be reduced by Rs. 100/-"

The motion was lost.

All the other cut motions given notice of by hon. Members will be deemed to have been withdrawn.
I will now put the Demand to the Vote of the House.

The question is ;

"That the Government be granted a sum not exceeding Rs. 1, 31,72,500 under Demand XI District Administration and Miscellaneous."

The motion was carried, and the Demand made.

Mr. SPEAKER :—The House will now adjourn for lunch and meet again at 2-30 p. m.

(after lunch — 2-30 P. M.)

Petitions to the House

Mr. SPEAKER :— May I know from the Law Minister whether I can now receive a petition about

motor vehicles, which the hon. Member, Sri G. Nageswara Rao wants to present.

The Hon. Sri T. VISWANATHAM :— It may be received when the relevant Demand comes up before the House. At this stage, it cannot be presented. It is true it is our difficulty. When the Government are willing to consider whatever they want, I cannot understand the difficulty As that subject is not now coming up, no petition on it can be received.

Sri T. NAGI REDDI ;— It is a difficult situation in which we have landed ourselves. I think we can consider it at the time when that Demand is taken up for guillotine.

The Hon. Sri T. VISWANATHAM ;— Nothing can be done at the time of guillotine except guillotine.

Sri T. NAGI REDDI :— The petition may be presented immediately that Demand is taken up for guillotine.

Mr. SPEAKER ;— We shall consider the position at that time. We are agreed that now the petition about motor vehicles cannot be presented. Let that Demand come, I shall then consider it.

Demand No. XV - Education

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO : — Mr. Speaker, Sir, on the recommendation of the Governor. I move,

That the Government be granted a sum not exceeding Rs. 2,37,96,000 under Demand No. XV - Education.

అధ్యక్షు మహాశయా, నిజానికి మాటాడవలసి వస్తే, విద్యామంత్రిగా వుండడం ఒక విధమైన problem అనిపిస్తుంది. మోటూరు హనుమంతరావుగారు, ఇది సరస్వతీ ప్రసన్నము, చాలా గొప్పది అని అంటున్నారు. అయితే నేను ఈ రెండు దృక్పథాలు చూస్తున్నాను. ఆ రెండింటిని మనవిచేస్తాను. ఈ

కరప్షను విషయంలో నాకు తెలుసు. దినానికి 2, 3 కాగితాలు వస్తున్నాయి. ఛార్జిలు పెడితే రుజువుకాక ఫైల్సు పెట్టుకున్నాను. ట్రాన్సుఫరుచేస్తే ఇక్కడ పుచ్చుకున్న లంచాలు అక్కడ పుచ్చుకుంటాడు. ఒక్క T. D. C కు మాత్రం లంచాలు పుచ్చుకొనే అవకాశం లేదు. ఈ లంచగొండి తనం తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.

వీలున్నంత వరకు రైతులకు మేలుచేస్తాము. అప్పులు కూడా మంజూరు చేయిస్తాను. అసెంబ్లీ మెంబర్లు పంపుకున్న అర్జీలకు అక్నాలెడ్జిమెంటు లేదన్నారు. ఆన్సర్లు మాత్రం ఇస్తున్నాము. సాధ్యమో అసాధ్యమో చూచుకొని జవాబు పంపిస్తున్నాము.

Mr. SPEAKER :—I will now put the cut motion of Sri Vavilala Gopalakrishnaiah to the vote of the House.

The question is —

"That the allotment of Rs. 1,31,72,500 under Demand XI District Administration and Miscellaneous be reduced by Rs. 100/-"

The motion was lost.

All the other cut motions given notice of by hon. Members will be deemed to have been withdrawn.
I will now put the Demand to the Vote of the House.

The question is,

"That the Government be granted a sum not exceeding Rs. 1, 31,72,500 under Demand XI District Administration and Miscellaneous."

The motion was carried, and the Demand made.

Mr. SPEAKER :—The House will now adjourn for lunch and meet again at 2-30 p. m.

(after lunch — 2-30 P. M.)

Petitions to the House

Mr. SPEAKER :— May I know from the Law Minister whether I can now receive a petition about

motor vehicles, which the hon. Member, Sri G. Nageswara Rao wants to present.

The Hon. Sri T. VISWANATHAM :— It may be received when the relevant Demand comes up before the House. At this stage. it cannot be presented. It is true it is our difficulty. When the Government are willing to consider whatever they want, I cannot understand the difficulty As that subject is not now coming up, no petition on it can be received.

Sri T. NAGI REDDI ,— It is a difficult situation in which we have landed ourselves. I think we can consider it at the time when that Demand is taken up for guillotine.

The Hon. Sri T. VISWANATHAM ,— Nothing can be done at the time of guillotine except guillotine.

Sri T. NAGI REDDI ·— The petition may be presented immediately that Demand is taken up for guillotine.

Mr. SPEAKER ,— We shall consider the position at that time. We are agreed that now the petition about motor vehicles cannot be presented. Let that Demand come, I shall then consider it.

Demand No. XV - Education

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO : — Mr. Speaker, Sir, on the recommendation of the Governor. I move,

That the Government be granted a sum not exceeding Rs. 2,37,96,000 under Demand No. XV - Education.

అధ్యక్షా మహాశయా, నిజానికి మాటాడవలసి వస్తే, విద్యా మంత్రిగా వుండడం ఒక విధమైన problem అనిపిస్తుంది. మోటూరు హనుమంతరావుగారు, ఇది సరస్వతీ ప్రసన్నము, చాలా గొప్పది అని అంటున్నారు. అయితే నేను ఈ రెండు దృక్పథాలు చూస్తున్నాను. ఆ రెండింటిని మనవిచేస్తాను. ఈ

సందర్భంలో నేను ముఖ్యంగా మనవిచేసేది ఏమిటంటే, ఇప్పుడు తమ ఎదుట పెట్టినటువంటి ఈ బడ్జెట్ ఆరు మాసములకు మాత్రమే అయివున్నది. ఈ ఆరుమాసములలో 4 మాసముల చిల్లర అప్పుడే గడచిపోయినది. ఇక ఒక మాసము పై చిల్లర మాత్రమే వున్నది. ఇప్పుడు ఈ Education Demand ను అనగా 2 37,96,000 రూపాయలు, మీరు పరిశీలించి చూస్తే, ఇది మొత్తము డిమాండులో 19% అయి వున్నది. అంటే దగ్గరదగ్గర నూటికి ఇరవై వంతు భాగము ఖర్చు ఈ డిమాండులో వున్నది. అయితే యిప్పుడు మన రాష్ట్రంలో వున్నటువంటి విద్యావసరాలకు సరిపైనటువంటి మొత్తమా అంటే, నిజము చెప్పవలసి వస్తే, ఈ మొత్తము ఎంత మాత్రము సరిపోదు. కాని ఉన్న పరిస్థితులలో ఇంతకంటె ఏమిచేయడానికి సాధ్యం కాదు. ఇప్పుడు ఎంతవరకు సాధ్యమో అంతవరకు ఇందులో సూచించబడింది. అయితే నిజంగా ఇది చాలదు, ఇంతకంటె హెచ్చుగానే ఖర్చుపెట్టవలసి యుంటుంది. కాని అటువంటి శుభసమయము త్వరలో వస్తుందని, అప్పుడు ఈ విషయాన్ని బాగా యోచించి ప్రజలకు కావలసినటువంటి విద్యా సౌకర్యాలను కలుగజేయగలుగతాము అనే నమ్మకము నాకు వున్నది. ఈ నాడు వున్న ప్రధాన సమస్యలలో విద్యావిధానం ఒక ప్రధాన సమస్యగా యున్నది. ఈ నాడు మన అవసరాలనుబట్టి ప్రజలకు వుండవలసిన విద్య, మన రాజధానిలో మనకు అనుకూలమైనటు వంటి విద్యావిధానము సర్వవిధాల వుండవలసిన అవసర మున్నది. అయితే దాన్నిగురించి యోచించి విద్యావేత్తలతో కూడా యోచించి సమంజసమైనటువంటి విధానం సాధ్యమైనంత త్వరలో పరిష్కరింపవలసి యుంటుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితు లలో, మనకు వున్న మొత్తమును జాగ్రత్తగా, మన ముఖ్యావస రాలకు ఉపయోగపడు విధంగా సూచించి ఈ డిమాండును move చేస్తున్నాను. ఇందులో వుండేటటువంటి విభాగాలు సభ్యులు చదివే వుంటారు. అయినప్పటికీ, కొన్ని సూక్ష్మంగా మనవి చేస్తాను.

ఇప్పుడు మన రాష్ట్రము విభాగము అయిన తరువాత, అనగా అక్టోబరు ఒకటవ తేదీ తరువాత, మీరు పరిశీలించి

చూస్తే, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలలో కళాశాలలు యింకను మద్రాసు విశ్వవిద్యాలయములోనే కలిసి వున్నాయని తెలుస్తుంది. కాని, త్వరలోనే ఈ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయములో కలుపుటకు ప్రయత్నము జరుగుచున్నది. దానికి సంబంధించిన మార్పులు చేయడానికి సుముఖంగా వున్నామని మనవి చేస్తున్నాను. అయితే ఈ మార్పు పూర్తిగా వచ్చే లోపల, ఈ మధ్యకాలములో తాత్కాలికంగా ఒక సంవత్సరం మద్రాసు విశ్వవిద్యాలయములో చదివి తరువాత సంవత్సరం ఆంధ్ర విశ్వవిద్యాలయములో చదవడానికి అనుకూలంగా వచ్చే సంవత్సరం మద్రాసు విశ్వవిద్యాలయంలో అవకాశమిచ్చి, రెండవ సంవత్సరములో వున్న విద్యార్థులు అక్కడ పూర్తి అయిన తరువాత ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేరుటకు అనుకూలముగా మార్పులు చేయబడును. ఆ మార్పు పూర్తి కావడంతో, ఆ కళాశాలలు, ఆంధ్ర విశ్వవిద్యాలయములో సంపూర్ణముగా ఏకమై రాష్ట్రములో ఆంధ్ర విశ్వవిద్యాలయము పరిపూర్ణంగా వుండగలదు. ఆ విధంగా చేసుకొందామని మనవిచేస్తున్నాను.

ఐతే ఈ సందర్భంలో Honours Courses కు రాయలసీమ కాలేజీలలో ఒక కేంద్రం వుండవలసిన అవసరం ఉన్నదని, దానికి తగిన ఏర్పాట్లు ఉండేటట్లు ఈ బిల్లులోనే వారితో ఆలోచనచేసి చేయుటకు ఆలోచనలో యున్నది. మాధ్యమిక విద్యావిధానం ఇప్పుడున్న పరిస్థితులలో నడుపుతూ యున్నాము. మార్పులు తీసుకు వచ్చుటకు వీలుంటే లక్ష్మణస్వామి మొదలియారుగారి కమిటీ సూచనలు మనరాష్ట్రానికి అనుకూలంగా ఉంటే, అవి అనుసరించుటకు వీలుంటే వచ్చే బడ్జటులో మనవిచేస్తాను. ప్రాథమిక విద్యావిధానాన్ని గురించి మిత్రులు చాలామంది చెప్పారు. నాతోకూడా ఇక్కడలో చెబుతూవచ్చారు. ఐతే ప్రాథమిక విద్యావిధానం గతసంవత్సరం జూను మాసంలో introduce చేశారు. మదరాసు composite state గా యున్నప్పుడు ప్రవేశపెట్టారు. దాన్ని గురించి గౌరవనీయులైన సభ్యులు వారి అభిప్రాయాలు వెల్లడించారు. ప్రాథమిక విద్యావిధానాన్ని గురించి విచారించుటకు విద్యావేత్తలతో కూడిన

Parulekar కమిటీ ఉమ్మడిరాష్ట్రంలో విచారించి report తయారుచేసింది. అది త్వరలో ప్రింటైవస్తుంది. అది మీకు అందజేస్తాము. దాన్ని గౌరవనీయులైన సభ్యులు పరిశీలించి కావలిస్తే తీసుకోవడం, అవసరమైతే మార్పులు చేయమని సూచిస్తారని ఆసిస్తున్నాను. నేను ఆ కమిటీ report చదివి చూచాను. మనదేశం మనరాష్ట్రం కాకుండా ఇతరదేశంలోని విద్యావిధానాలను గురించి కూడా విమర్శచేశారు. ఐతే నేను నిశ్చయం చేసుకుని, ఈవిధంగానే చేయమని చెబుతున్నాననుకోకండి. ఇది బాల బాలికలకు సంబంధించిన విషయం కనుక అంత hasty గా ఉంచాలా, తీసివేయాలా అని ఆలోచన చేయక, దాని విషయమై పరిశీలన చేసి మీ అభిప్రాయం తెలుసుకుని, ఏ విధంగా చేయుటకు వీలుంటుందో ఆలోచించి వచ్చే బడ్జటులో తెలియజేస్తాను. మీరు కూడా దయచేసి ఆలోచించి చెప్పండి. ఈ ప్రాథమిక విద్యా విధానంలో తొందరపడి ఏపనిచేసినా పొరపాటవుతుందని నాకు భయంగా యున్నది. విద్యావేత్తల అభిప్రాయం మీరు పరిశీలించి సమగ్రంగా ఆలోచించి అభిప్రాయాలు తెలిపిన తరువాత నిర్ణయం తీసుకుంటే, జాగ్రతగా చేసిన సంతుష్టి ఉంటుంది. ఇల్లా చెప్పానని ఈ విద్యావిధానం మనమీద రుద్దుటకు సిద్ధంగా వున్నారని అనుకోకండి. ఆ విధంగా ఏమీ లేదు. ఇది కేవలం పసిబాలుర విద్యావిధాన విషయం. ఇందులో రాజకీయవాదం ప్రవేశపెట్టి వక బంతి ఇక్కడనుంచి అక్కడకు అక్కడనుంచి ఇక్కడకు తన్నినట్లు సూచించే పద్ధతులుగాక, ఏ విద్యావిధానం అనుసరిస్తే బాగుంటుందో మనం నిశ్చయించుకుని, సంవత్సర మధ్యకాలంలో ఇది తీసి అది, అది తీసి ఇది పెట్టడం సాధ్యంకాదు కనుక, విద్యావేత్తలు చెప్పే అభిప్రాయాలనుబట్టి నిర్ణయించేస్తే బాగుంటుంది. ఈ విషయాలు రాజకీయాలలో అటునుంచి ఇటు ఇటునుంచి అటూ తిప్పే విలాస వస్తువులుగా వుంచుకొనుట మంచిదికాదు. Major Head ను యూనివర్సిటీ, సెకండరీ, ప్రైమరీ, జనరల్ వేరే వేరే విధంగా విడదీసి వుంచారు. గవర్నమెంటు కళాశాలలకు ప్రత్యేకం కొంత సొమ్ము, Intermediate కళాశాలలకు ప్రత్యేకించారు. గవర్నమెంటు

Arts కాలేజీలకు కొంతసొమ్ము ప్రత్యేకంగా play grounds కూ, Non-Government institutions కూ ఏర్పాటు చేశారు. Teachers కళాశాలలకు ప్రత్యేకం ఏర్పాటు చేశాము. నేను మనవిచేసినట్లు సెకండరీ education కు ప్రత్యేకం expenditure ఏర్పాటు చేశాం. Secondary education లో School final లో detention వుండాలని ఉపాధ్యాయ వర్గం పట్టుదలగా వున్నది. నేను detention విధానం తీసివేయాలని ఆలోచించుకుని, ప్రభుత్వంతో నిర్ధారణకువచ్చి ఏర్పాటు చేశాను. వుత్తరాలు వస్తున్నాయి మమ్మల్ని detain చేశారు. ఈసంవత్సరమే పరీక్షకు వెళ్ళుటకు వారికి అవకాశంఇచ్చుటకు ప్రభుత్వం నిర్ణయం చేసినది. Director of Public Instructions తో, సెకండరీ విద్యావిధానంగూర్చి, కాలేజీ విద్యావిధానంగూర్చి ఆలోచనలు చేస్తున్నాం. విద్యావేత్తలతో ఆలోచనచేసినిర్ణయిస్తాం. Detention ల విషయంలో నేను ప్రత్యేకంగా వుత్తరాలకు సమాధానం చెప్పవసరంలేకుండా, detention system ఈ సంవత్సరం నుంచే రద్దుచేశానని ప్రకటిస్తున్నాను. School Final పరీక్షలలో పోలీసు సిబ్బంది కావలా యుంటేగాని paper లు వ్రాయకుండా చేసే దుస్థితి చూస్తున్నాం. ఇటువంటి indisciplined పద్ధతులకు తావు ఇవ్వకుండా, న్యాయంగా జనరమ్యమైన పద్ధతులలో విద్యార్థులు నడుచుకొనునట్లు మిత్రులందరినీ తోడ్పడమని కోరుతూయున్నాను. Local Boards లో వుండే సెకండరీ education స్కూళ్ళను, non-government స్కూళ్ళను బడ్జెటులో వేరేవేశాం. Local Bodies, మ్యునిసిపాలిటీలు, పంచాయితీల ఆధ్వర్యంలో యున్న schools కు grants వేరే ఏర్పాటుచేశారు. ప్రాథమిక విద్యావిధానానికి మాత్రం ప్రత్యేకంగా రు. 1,55,38,300 లు రూపాయిలు కేటాయింపబడింది. ఖర్చులో 59% ప్రాథమిక విద్యావిధానానికి ఖర్చవుతుంది. ఈ demand లో కొన్ని ప్రత్యేక సంగతులున్నవి. అనాధశరణాలయాలకు 37A క్రింద ప్రత్యేకం కొంత వినియోగింపబడింది.

మద్రాసులో వున్నపుడు Oriental Manuscript-litararyకి కొంత grant వుండేది. అది మనకు వచ్చిన భాగంలో

వుండకపోవడంవల్ల ఆ ఖర్చు ప్రత్యేకంలేదు. Audio - Visual education, సినీమాద్వారా కొన్ని విద్యావకాశాలు కలిగించ బడుతున్నాయి. ముఖ్యంగా 16,35 మిల్లిమీటర్లలో ఫిలుములు కొన్నిచోట్ల వున్నవి. 90 స్కూళ్ళల్లో 16 మిల్లిమీటరు సెట్లు 35 స్కూళ్ళలో 35 మిల్లిమీటరు సెట్లు 320 స్కూళ్ళలో రేడియోసెట్లు, 15 స్కూళ్ళలో film ఏర్పాట్లు, లైబ్రరీలు కూడావున్నాయి. ఇంజనీరింగు కళాశాలలకు సంబంధించిన బిల్డింగ్సు గ్రాంటు వేరేవున్నది. ఇతర విద్యాసంస్థలకు బిల్డింగ్సు నిమిత్తం కొంత ఏర్పాటు చేసారు. ఉదాహరణకు major building works కోసం 1 లక్షా 80 వేలు ఏర్పాటుచేసారు. ఇవన్నీ 24, 27 డిమాండ్ల క్రిందనే రావలసింది. అభివృద్ధి కార్యక్రమాలకకూడా 24½ లక్షలు ప్రత్యేకం ఖర్చుపెడుతున్నాం. కాకినాడ, అనంతపురం ఇంజనీరింగు కళాశాలలకు 4¾ లక్షలు, ప్రైమరీ స్కూళ్ళకు 5½ లక్షలు, local boards కు11.37 లక్షలు ఏర్పాటు చేశాము. వివరాలన్నీ వున్నాయి. Basic schools కు 3.88 లక్షలు కేటాయించినాము. ముందు మనవిచేసినట్లుగా గడిచిపోయిన కాలానికి కాక రాబోయే 1½ మాసాల ఖర్చుకు సంబంధించినది మాత్రమే ఈ బడ్జెటు మొత్తం 6 నెలలకు సంబంధించిన grant ఇది. విద్యా విధానంలో తీవ్రమైనమార్పులు తీసుకురావలెననే ఉద్దేశంవున్నది. 10,11 సంవత్సరాలబట్టి విద్యా సంస్థలతో సంబంధం వున్నవాణ్ణి కనుక విద్యావిధానంలో తీవ్రమైన మార్పులు ప్రవేశ పెడుతూ ప్రణాళిక తయారు చేయాలనే నమ్మకం నాకు గట్టిగా వున్నది. అయితే కొంతకాలం వ్యవధికావాలి. ఇతర విషయాల్లో తొందరపడినప్పటికి సర్దుబాటు చేసుకోవచ్చును. కాని విద్యావిధానంలో మాత్రం తొట్రుపాటు పడి reformes ప్రవేశపెట్టిన ముందు తరముల వారికి కూడా దానివల్ల కలిగే చెడ్డఫలితాలు అనుభవించవలసి వుంటుంది. అందుచేత ఈ విషయంలో తొట్రుపాటు కాకుండా సమర్థులైన విద్యావేత్తలతో సంప్రదించి reforms ఎలా తీసుకు రావాలో యోచించి త్వరలోనే ప్రవేశపెట్టాలనే అభిప్రాయంనాకు, మంత్రివర్గం అంతకికూడా తీవ్రంగావున్నది. ప్రాథమికవిద్య విషయంలో ఇదివరకే చెప్పాను. దానిని చర్వాత చరణం చేయవలసిన

పని లేదనుకుంటాను. కాబట్టి గౌరవనీయులైన సభ్యులు విద్యా విధానం రాజకీయాలకు అతీతంగా వుండాలనే విషయం గమనించి ఈ demand ను pass చేయవలసిందిగా కోరుచున్నాను. పరులేకరు కమిటీరిపోర్టు తయారైన వెంటనే సభ్యులకు అంద జేస్తాము. వారి అభిప్రాయాలను తెలుసుకుని మార్పుకావాలంటే వచ్చే సంవత్సరంలోపుగానే సరియైన మార్పులు చేసుకోవచ్చును. కేవలం ఉద్రేకాలకు తొందరపాటుకు అవకాశం ఇచ్చినవాళ్ళం కాకుండా న్యాయంగా ఆలోచించి ఈ demand ను సమర్థించి గెలిపించవలసిందిగా కోరుచున్నాను.

Mr. SPEKER :—The motion is:

"that the government be granted a sum not exceeding Rs. 2,37,96,000 under Demand No. XV-Education."

Several cut motions have been received under this Demand. The Opposition requested me to take up Cut motion No. 418 at page 6 of the list of cut motions as the main cut motion standing in the name of Sri K. Rajagopala Rao. The hon. Member will now move his cut motion-

Sri K. RAJAGOPALA RAO :—Mr. Speaker, Sir, I beg to move:

To reduce the allotment of Rs. 2,37,96,000 for Education by Rs. 100.

My purpose in moving this cut motion is:

"To annul the Modified Scheme of Elementary Education (that is in vogue) and to revert to the old system until a better scheme is brought into force".

Mr. SPEAKER :—The motion before the House is:

To reduce the allotment of Rs. 2,37,96,000 under Demand XV-Education by Rs. 100.

Both the main motion and the cut motion are now before the House for discussion.

Sri P. VENKATASIVAYYA :— అధ్యక్షా, ఈ విద్యాశాఖవారు కోరుచున్న ఈ డిమాండు పై వచ్చిన Cut-motions బలపరుస్తూ నాలుగు మాటలు చెప్పేముందుగా ఆంధ్రదేశంలో వున్నటువంటి విద్యార్థులు తమ సంస్థల తరఫున ఈ సభవారికి తాము కోరిన కోరికలు అన్నింటిని సమర్పించవలసిందిగా మహజర్లు పంపారు. వాటిని మీ ద్వారా సభవారికి సమర్పిస్తాను. మొత్తం అంతా చదివితే కాలం చాలకపోతే వారి ముఖ్యమైన demands మాత్రం చదివి వినిపిస్తాను.

Mr. SPEAKER —The Member can speak from them but he cannot distribute them.

Sri P. VENKATASIVAYYA :—Distribute చేయడం ఏమీ లేదు.

Mr. SPEAKER.—ఏమైనా మీకు 15 నిముషాలు మాత్రమే యిచ్చాను.

(At this stage on behalf of Mr. P. Venkatasivayya Sri K. Rajagopalarao handed over a bundle of papers to the speaker.)

Sri P. VENKATASIVAYYA.—127 విద్యాసంస్థల నుంచి 193,06 విద్యార్థుల సంతకాలతో పంపించుకున్న demands ఇవి. ఇందులో వున్న ముఖ్యమైనవి :—కాలేజీ విద్యకుకూడా మాతృభాషలో బోధించేపద్ధతిని వెంటనే క్రమంగా ప్రవేశపెట్టాలి. ఉద్యోగ నిర్వహణకు వీలుగా పరిపాలన మాతృభాషలో జరపాలి, రాయలసీమ విద్యాసంస్థను ఆంధ్ర యూనివర్సిటీకి అనుబంధించాలి. తిరుపతిలో ప్రాంతీయ విశ్వవిద్యాలయం నెలకొల్పాలి. అనంతపురాన్ని ఆంధ్ర యూనివర్సిటీ ఉపకేంద్రంగా అభివృద్ధిపరచాలి. గుంటూరులో post graduato courses ఏర్పరచాలి. High Schools, Colleges లో గత 5, 6 ఏళ్ళుగా పెంచబడిన ఫీజును తగ్గించాలి. ఉపాధ్యాయుల జీతాలు జీవనభృతికి సరిపోయేట్లు పెంచాలి. ఈ విషయంలో కేంద్ర Pay Commission సిఫారసులు దృష్టిలో పెట్టుకోవాలి. నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దుచేయాలి. నడుస్తున్న స్కూళ్ళకంటె అధికంగా స్కూళ్ళు ఏర్పాటు చేయాలి. లైబ్రరీ, లేబరేటరీలను

ఎక్కువచేయాలి. ఇవివారు కోరిన ముఖ్యమైన కోరికలు. వీటిని మీ ద్వారా సభవారికి విన్నపం చేసుకుంటున్నారు.

ఇవి వారి ముఖ్యమైన కోర్కెలు. వీటిని సభవారికి విన్నవించుకుంటున్నారు. నేనీ cut-motion ను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. ప్రభుత్వం ఈ డబ్బును కోరడం న్యాయమే. వారు జరపవలసిన కార్యక్రమాలకు ప్రస్తుతం నడపబడుతున్న సంస్థలకు వాటికి డబ్బు కావాలి.

Sri V. CHIDANANDAM:—Point of information Sir, అధ్యక్షా, వీరు ఈ 19000 సంతకాలతో కూడిన కాగితాలు యిచ్చారు కదా. ఇవన్నీ వారికి పోస్టులో వచ్చాయా లేక అనేక మంది శాసనసభ్యులకు వచ్చినవన్నీ సేకరించారా?

Sri T NAGI REDDI:—ఇక్కడికి తీసుకువచ్చిన విద్యార్థులకు కొన్ని తీసుకొచ్చారు. కొన్ని రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ తీసుకొచ్చింది.

Sri V. CHIDANANDAM:— నేను అడిగింది ఒకటైతే వేరొకరు సమాధానం చెప్పడం చాలా ఆశ్చర్యకరంగా వుంది. పలువురు శాసన సభ్యులకు వచ్చిన కాగితాలు అన్నీ కలిపి సమర్పిస్తున్నారా? లేక ఇవన్నీ వారికి పోస్టులో వచ్చాయా?

Sri T. NAGI REDDY:— అధ్యక్షా, ఈ కాగితాలన్నీ ఎక్కడనించి వచ్చాయో, పోస్టులో వచ్చాయో సభ్యులకే వచ్చాయో, ఎక్కడ సంతకాలయాయో ఇవన్నీ చెప్పవలసిన అవసరంలేదనుకుంటాను. అది అప్రస్తుత విషయం. వీటినన్నింటిని కలిపి అధ్యక్షులద్వారా మంత్రిగారికి సమర్పిస్తున్నాం. అందువల్ల ఇది చర్చనీయాంశంకారాదు.

Mr. SPEAKER:—I want to bring to the notice of the hon Members that without the permision of the Chair, he has been very often going to the mike and interfering with the smooth running of the business. In what manner these petitions are received is not so important as to interfere with the business of this House.

Sri P. VENKATASIVAYYA:— అధ్యక్షా! ఈ మధ్య నేను కొత్తగా సెనేట్ సభ్యుడు కావడంవల్ల క్రొత్త అనుభవాల్ని

కలిగాయి. అదే మొదటిసారిగా సెనేట్ సమావేశాల్లో పాల్గొనడం వల్ల, అక్కడ అంతా బాగా చదువుకున్న వాళ్ళవడంచేత మొదట్లో కొంచం భయపడ్డాను. కాని అక్కడికి పోయిన తరువాత చూస్తే అక్కడకూడా మామూలుగానే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇక్కడ శాసనసభలో వలెనే వాళ్ళుకూడా కూర్చుని మంచి చెడ్డా మాట్లాడు కున్నారు. ఆంధ్రాయూనివర్సిటీని గురించి చాలా ముఖ్యమైన సమస్య లను చర్చించారు. ఆంధ్రా యూనివర్సిటీ చట్టం 20 సంవత్సరాల క్రితం తయారు చేయబడింది. దీనిని సవరించవలసిన అవసరాన్ని అక్కడికి వచ్చినవాళ్ళందరూ, ఏకొద్దిమందో తప్ప, వెల్లడించారు. దీనినేవిధంగా సవరించాలి అన్న ప్రశ్న వచ్చినప్పుడు, దానిని ఎక్కువ ప్రజాతంత్రముగాను, సెనేట్‌లోవుండే సభ్యులు స్వతంత్రంగా పని చేయగలిగేటట్లు చేయాలన్నారు. ఇప్పుడు అమలులోవున్న చట్టంలో కూడా అది అత్యున్నతమైన చట్టంగాను సర్వస్వతంత్రమైనదిగాను వ్రాయబడి వున్నప్పటికీ అది చర్యలలో మాత్రం వేరొక విధంగావుంది. చివరికి ఒక చిన్న technical point మీద వోటింగ్ సమయంలో ఎక్కువమంది వోటుచేయలేకపోయారు. ఎందువల్లనంటే అందరికీ అంగీకారయోగ్యంగా వుండేటట్లు ఒక ప్రత్యేకమైన clause ను మార్చడం ద్వారా Act ను మార్చాలా అనే proposal వచ్చినపుడు 'ఆ clause ను మార్చి' అనే మాటలను తీసివేస్తే అందరము అంగీకరించి యూనివర్సిటీ చట్టాన్ని democratic గా వుండేటట్లు మార్చడానికి అభ్యంతరం లేదని ఒక సూచన అధ్యక్షులవారి దగ్గరనుంచే వచ్చింది. దాని కందరూకూడా సుముఖంగానే వున్నారు. కాని అప్పటికప్పుడు ఆ మాటను తగ్గించడానికి వీలులేదని అభ్యంతరము రావడంవల్ల అది ఆమోదించబడలేదు. మొత్తంమీద యూనివర్సిటీ చట్టాన్ని ప్రజాతంత్రంగా మార్చాలనే అభిప్రాయం సెనేట్‌లో కల్గింది. చట్టంలో యూనివర్సిటీ సర్వాధికారాలు గల్గిన సంస్థ అని వున్నప్పటికీ సెనేట్ సభ్యులలో $\frac{1}{4}$ వ వంతు సభ్యులు మాత్రమే యెన్నుకోబడ్డవాళ్ళు. మిగిలిన $\frac{3}{4}$ వంతులోను నామినేటు చేయబడ్డ సభ్యులు కొందరు, donation యిచ్చినందువల్ల వచ్చినవాళ్ళు కొందరు, ex-officio మెంబర్లు కొందరు వున్నారు. ఎన్నిక అయేవాళ్ళలో ఎక్కువగా యూనివర్సిటీక్రింద పనిచేసేవాళ్ళు కావడమువల్ల యూనివర్సిటీ కార్య కలాపాలు సిండికేట్‌లోవుండే ఒకరిద్దరు పెద్దలద్వారా నడపబడు

తున్నాయి కాబట్టి చట్టాన్ని మార్చాలి. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను తీసుకోలేదని నాలు తెలుసు, వచ్చే సంవత్సరం తప్పని సరిగా ఈ చట్టాన్ని ప్రజా స్వామికంగా మార్చాలని కోరుతున్నాను.

మరొక విషయం ఏమంటే Registered Graduates Constituency లో humbug జరుగుతున్న విషయం చాలామంది ఒప్పుకున్నదే. అక్కడ యూనివర్సిటీ అధికార్లను అడిగితే పరిస్థితులు అట్లావున్నాయి. ఏమిచేస్తాం అని చెప్పారు. వోటర్ల లిస్టులో రెండుమూడు వందలమంది చచ్చిపోయిన వాళ్ళ పేర్లున్నాయి. వాటిని తగ్గించనందున అవన్నీ వోటింగుకు వస్తున్నాయి. అధికార్లను ఈ విషయం అడిగితే 116 గురు చచ్చిపోయినట్లు తెలిసిందనీ, అందులో 100 మందిని తగ్గించామనీ, పోతే మిగతా 16 గురు వోటుచేసినట్లుగావుందనీ చెప్పారు. ఈచచ్చిపోయిన రెండుమూడు వందలవోట్లు ఒకవ్యక్తికి పోవడము, ఆ వ్యక్తి తన చేతిమీదుగా గీట్లుపెట్టి పంపడము జరుగుతోంది. కాబట్టి ఈ లోపాలు సవరించాలి. రోజురోజుకు యూనివర్సిటీ చదువు విద్యార్థులయెడల taxing institution గా తయారయింది. అడుగడుక్కు జరిమానాలు వేయడము డబ్బువసూలు చేయడము జరుగుతోంది. ప్రభుత్వమే స్వతంత్రంగా S. S. L C పరీక్షలు నిర్వహిస్తోంది. కాని విద్యార్థులనుండి వసూలుచేసే ఫీజువల్ల ప్రభుత్వానికి లాభం వస్తోందో నష్టంవస్తోందో మంత్రిగారు చెప్పలేదు. అది ప్రభుత్వం వసూలు చేయడంకన్నా యూనివర్సిటీకే వప్పచెపితే విద్యార్థులు అదనంగా మెట్రిక్యులేషను ఫీజు చెల్లించవలసిన భారం వుండదు. అదీకాక యూనివర్సిటీ విద్యకు సెకండరీ విద్యకు సంబంధం యేర్పడుతుంది.

ఈ S. S. L. C. పరీక్షలు మీరు స్వయంగా నిర్వహించవలసింది ఏమీలేదు. దానివల్ల లాభమో నష్టమో మంత్రిగారు లెక్కలు ఏమీ ఇవ్వలేదు. ఈ పరీక్షలను డైరెక్టుగా యూనివర్సిటీకే అప్పచెప్పితే విద్యార్థులకు అదనంగా మెట్రిక్ ఫీ రు. 5/- లు తొలగిపోతుంది. Secondary Education తగినంత కోఆర్డినేషనుకు University Education intigrade చేయడంలో బాగుంటుందని చెపుతున్నాను. యీ గవర్నమెంట్ పబ్లిష్‌చేసిన Modified Scheme of Elemantary Education గురించి Educational Department పబ్లిష్ చేసినదానిలో కొన్ని విషయాలు చెప్పారు. ఏమంటే ఈ విద్యా

ర్థులను ప్రస్తుత ఎలిమెంటరీ స్కూల్లో 3 గంటలసేపు ఉండేటట్టు మిగిలిన కాలం మరొక వృత్తి విద్యలో గడిపే పద్ధతిలో ఒక స్కీము తయారు చేసి, విద్యార్థి జీవితాన్ని బైట సంఘజీవితాన్ని ఇంటిగ్రేట్ చేయడానికి అని చెప్పారు. ఇందులో 5 మార్గాలు చెప్పారు. ఈ విద్యార్థులను అందర్ని absorb చేయడం ఎలాగు అని ఒక ప్రశ్న వచ్చింది. ఈ విద్యార్థుల నందర్ని మూడు గంటలకాలం అయిన తరవాత ఏమి చేయాలనే ప్రశ్న వచ్చినప్పుడు .

The first step is to allow parents and elders to have their children back during the out-of-school hours for such help as the children can give in the homes. This will absorb a good percentage of children. The second step is to divide children into small groups and direct them to such centres in the village where some craftsmen are at work. This will absorb some percentage of the remaining children. The third step is to arrange that children go into the easier and simpler activities associated with agriculture. This will absorb many more children. The next step will be to arrang easy projects of kitchen-gardening, home, school and village sanitation etc, And finally where conditions demand it, any suitable programme of bodily work may be arranged for in the school or its grounds. It is not expected that there can be any considerable number of children who will be left out after all the above steps are taken to absorb them in some useful work or other.

ఈ రకంగా స్కూలునించి పొలాలకు తీసుకుపోయి ఇది ఒక పెద్ద న్యూ ఎడ్యుకేషన్ స్కీం అని చెప్పిపెట్టారు. దీనిపై పర్లేకర్ కమిటీ ఒక రిపోర్టు ఇచ్చింది. అది అందరికి దొరకదు. ఈ రిపోర్టు చదివితే ఈ న్యూ ఎడ్యుకేషన్ స్కీం ఇదివరకు ఉన్న ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ స్కీం కన్న ఏవిధంగా మంచిదో రుజువుచేయలేము. కాగా పర్లేకర్ కమిటీ ఉన్నది ఉన్నట్టుగా అందులో కొన్ని సూచనలు ఏవో ఇచ్చింది. ఈ న్యూ ఎడ్యుకేషన్ స్కీం క్రింద వారు ఇచ్చిన లెక్కలప్రకారం ఒక్కొక్క ఉపాధ్యాయునికి వారానికి 8 గంటల పని ఎక్కువ అవుతున్నదని వారు చెప్పారు. అందువల్ల ఆ ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఎక్కువ ఇవ్వాలని చెప్పారు.

(At this stage Sri R. Lakshminarasimham Dora occupied the Chair.)

Sri B. KRISHNA MURTHY RAO:— అధ్యక్ష మహాశయా! ఈ నాడు ప్రభుత్వ పక్షంనుండి ప్రవేశపెట్టబడిన విద్యా డిమాండును బలపరుస్తూ ప్రతిపక్షంవారి వాదములో న్యాయసమ్మతంగా ఉన్నంతవరకు ప్రభుత్వం ఆమోదించడానికి సిద్ధంగా వున్నదని చెపుతూ ప్రారంభం చేస్తున్నాను. ప్రాథమిక విద్యావిధానం ఈ నాడు ఆంధ్ర దేశంలోనే కాక దేశం అంతాకూడా చాలా కలవరపెడుతున్నది. ఈ విద్యావిధానం అమల్లోనికి తీసుకురావడానికి ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం సంబంధంగాని బాధ్యతగాని లేదు. ఉమ్మడి రాష్ట్రంలో వున్నటువంటి ప్రభుత్వం జనవరి మాసములో అమల్లోకి తీసుకొని వచ్చింది. ఈ నాడు ప్రతిపక్షంలో వున్నవాళ్లు ప్రభుత్వంమీద తీవ్రమైన విమర్శ చేస్తున్నారు. మేముకూడా విమర్శించాం, అయినా అది ఈనాడు అమల్లోకి వచ్చింది. కాని ఆ విధానాన్ని ఆమోదించడమా, ఆ విధానాన్ని నిరశించడమా అనే బాధ్యత మనమీద వున్నది. ఆ విధానంవల్ల ఈ నాడు మానవ సంఘంలో అభివృద్ధి పొందడానికి ఏ మాత్రం అవకాశం లేదని నాకు ఉపాధ్యాయ వృత్తిలో వున్న అనుభవంవల్ల చెపుతున్నాను. ప్రాథమిక విద్య గురించి మంత్రిగారు తమ ప్రారంభ ఉపన్యాసంలో చెప్పినట్లు, విద్యావిధానంలో అనుభవం వున్నటువంటి వారు ఒక ప్రకటన చేశారు. ఈ ప్రకటన ప్రతులు అందరికి అందచేస్తున్నాను. మన అసెంబ్లీ లైబ్రరీలో కూడా వుంది. ఆ ప్రకటన చదివి ఈ విధానాన్ని రద్దుచేయడమా? లేక గతంలో వున్న స్థాయికన్న అభివృద్ధికరమైన స్థాయిలోకి తీసుకు పోవడానికి ప్రయత్నించడమా? ఈ విషయం నిర్ణయించడానికి మనకు అధికారం వుందని చెప్పారు. ప్రభుత్వానికి ఈ విధానం అమలు జరుపుదాం అనే పట్టింపు లేదని మంత్రిగారు శెలవు యిచ్చివున్నారు. ప్రజలు అందరు ఆలోచించుకోమని వారు చెప్పారు. ఈ విధానాన్ని ఒక్కసారిగా ఈ నాడు రద్దుచేయడానికి వీలులేదు. కాని మార్చి నెల్లో మనం సమావేశం అయినప్పుడు మనం అందరం కలిసి ఒక నిర్ణయం చేస్తే బాగుంటుంది. April నెలనుండి రద్దుచేయువచ్చు. అందుచేత ఈ నాడు ఈ వాదోపవాదం అనవసరం అని చెప్పుతున్నాను. చాలా మందికి దీనివల్ల చిక్కు కలుగవచ్చు. ప్రాథమిక విద్యావిధానం అమలులో

జరపడానికి వున్నటువంటి ఉపాధ్యాయులుయొక్క జీతభత్యాలు చాలా తక్కువ. ఈనాడు స్థానిక సంస్థల చేతిలో వున్నటువంటి ప్రాథమిక విద్యావిధానాన్ని రద్దుచేస్తే విద్యావిధానం బాగుపడుతుంది. ఈ స్థానిక సంస్థల్లో వున్నటువంటి రాజకీయాలకు లోబడి వారు చెప్పవలసిన విధంగా చెప్పడానికి వీలులేకుండా వున్నది. వారికి ఏ విధమైన హామీ లేకుండా పోతున్నది. కాబట్టి ప్రాథమిక విద్యావిధానం పూర్తిగా ఇరుపక్షాలవారు ఆలోచించి, ప్రభుత్వాన్ని నడుపుతున్న మంత్రులు కూడా ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చి, ఇది మాత్రం స్థానిక సంస్థల చేతుల్లో వుండకుండా చూచినట్లైతే దాన్ని బాగా నిర్వహించడానికి వీలౌతుందని నేను చెప్తున్నాను. ఈ విధానానికి అన్ని పక్షాలవారు అనుమతి యిస్తారని అనుకుంటున్నాను. ఈనాడు ఉపాధ్యాయ వృత్తులలో వున్నవాళ్ళకు జీతాలు చాలా తక్కువ. ఈ ప్రాథమిక ఉపాధ్యాయులు తమకు వచ్చే కొద్దిజీతంతో కాలం గడుపుకుంటూంటే ప్రాథమిక ఉపాధ్యాయుని చూచి సెకండరీ గ్రేడ్ టీచరు, సెకండరీ గ్రేడ్ టీచరును చూచి L. T. లు తామేదో ఒక గొప్ప ఉన్నతమైనటువంటి స్థాయిలో వున్నట్టు, ఈ ప్రాథమిక ఉపాధ్యాయులకు చదువు చెప్పడం చేతకాదని అనుకుంటారు. ఈ పైకి వెళ్ళిన వారందరు ఈ ప్రాథమిక ఉపాధ్యాయునివల్ల జ్ఞానోదయం కలుగచేయబడ్డ వారని మరచిపోతారు. ప్రాథమిక విద్యావిధానానికి ఒక కోటి రూపాయలు ఇచ్చాం అని చెప్పారు. ఈనాడు ప్రాథమిక విద్యావృత్తులలో వున్న వాళ్ళకు యిది ఆరు మాసాలకు సరిపోతుంది. కాని, ఈ గ్రాంట్లను జిల్లా బోర్డులు రోడ్లు వేయించుకోడానికి ఉపయోగించుకొనడానికి వీలౌతుంది. అందుచేత వాళ్ళ చేతులలోనుంచి ఈ ప్రాథమిక విద్యావిధానాన్ని తీసుకొని ప్రభుత్వమే దాన్ని అమలు జరిపితే ఆ విద్యావిధానం బాగుపడుతుందని నేను చెపుతున్నాను.

Sri G. LATCHANNA :—అధ్యక్షా! ఈ విద్యావిధానం గురించి, ముఖ్యంగా ఈ నూతన ప్రాథమిక విద్యావిధానాన్ని మన ఉమ్మడిరాష్ట్రంలో ప్రవేశపెట్టిన తరువాత జరిగిన చర్చలు అన్నీకూడా మన సభ్యులకు, ముఖ్యంగా మన విద్యాశాఖా మంత్రిగారికి కూడా తెలిసిన విషయమే. అనేకమంది అనేక విధాలుగా ఈ నూతన విద్యావిధాన స్కీము గ్రామాల్లో సరిగా అమలు జరగడం లేదని చెప్పడం జరుగుతున్నది.

పల్లెప్రాంతాలలో యిప్పుడు వాడుకలో వున్న భాషను పరిశీలిస్తే, విద్యావిషయములో పల్లెలు ఏవిధంగా వెనుకబడియున్నవో తెలుస్తున్నది. వాళ్ళకు అన్ని విషయాలలో కూడా అనుభవములేదని చెబుతున్నాను. పల్లెప్రాంతాలవారికిని పట్టణవాసులకును సౌకర్యాల విషయములో చాలా తేడా వున్నది. పల్లెప్రాంతాలలోవుండే పాటకజనం పిల్లలకు విద్యచెప్పించాలంటే, పిల్లలను బడికి బలవంతాన పంపిస్తేనేగాని, వాళ్ళు విద్య నేర్చుకొనే అవకాశాలు లేకుండా వుంటుందని గమనించాల్సివున్నది. అట్లాంటిది పట్టణవాసాలలోను మరి యితరత్రాను ఉండే కుటుంబాలవారి పిల్లలను బడిలో ప్రవేశపెట్టక ముందుగానే కొంత ప్రైవేటుగా విద్య చెప్పించి కనీసము రెండవతరగతిలోనైనా ప్రవేశ పెట్టుతున్నారు. పట్టణ వాసాలలో విద్యా విషయములో atmosphere అనుకూలంగా వుంటుంది కాబట్టి పిల్లలు విద్య త్వరగా నేర్చుకునే అవకాశం వుంటుంది. పల్లెప్రాంతాలలో literacy తక్కువగా నుండుటవల్ల, పిల్లలకు విద్య త్వరలో రావడం అలవాటు తక్కువ. అట్లాంటిది పట్టణములలో literacy ప్రజలలో ఎక్కువగా వుండుటవల్ల, పిల్లలు ఒకరినిచూచి ఒకరు నేర్చుకునే అవకాశము వుండుటచేత, పిల్లలను ముందుగా పైతరగతిలో ప్రవేశపెట్టటానికి తలిదండ్రులు తాపత్రయ పడుతారు. అందువల్ల పిల్లలకు విద్యరావడం తేలికగాను, త్వరలోను పూర్తికావటానికి సావకాశం వుంటుంది. పల్లెప్రాంతాలలో చదువుకొనవలెననే మానసిక ప్రవృత్తి చాలాతక్కువగా వుంటుంది. దీనికికారణం ప్రభుత్వమేనని చెప్పకతప్పదు. అటువంటి పరిస్థితులలో వారి పిల్లలను బడికిపోయి పంతుళ్ళదగ్గర చదువు సాగించాలంటే, వాళ్ళకు ఏవిధంగా చదువు వస్తుందో గుర్తించాలి. మన రాజ్యాంగ చట్టముప్రకారము ప్రతిఒక్కరిని 10 సంవత్సరాలలో విద్యావంతునిగా చేయుటకు అవకాశము యివ్వబడ్డది. కాని యీనాడు పాటక జనములో చాలమంది యీనాటివరకూ సంతకముకూడా చెయ్యలేనివారు వున్నారని ప్రభుత్వం తాపత్రయ పడడములేదు. వారికి నిజమైన విద్య రావడంలేదు. ఇప్పుడు యీ నూతన విద్యావిధానములో వుండే ప్రమాదాన్ని ఉమ్మడి మద్రాసురాష్ట్రములో శ్రీ విశ్వనాథంగారు వివరించి చెప్పారు. అందువల్ల నేను యిప్పుడు తిరిగి పూర్తిగా చెప్పనవసరంలేదు. అందువల్ల యిప్పుడు యీ నూతన విద్యావిధానం ప్రవేశపెట్టడమనేది ఏ విధంగాను ప్రజలను విద్యావంతులుగా చేయడానికి వీలుండదు కాబట్టి యీ నూతన విద్యావిధానం పనికిరాదని అంటున్నాను. ఈ విధానంవల్ల,

క్రిందితరగతి వారికి ఏ విధంగానూ దారిద్ర్యాన్ని నిర్మూలించటానికి వీలుండదనిన్నీ, యింకను మరింత యెక్కువ అవకాశమే తప్ప ప్రయోజనము యేమాత్రంవుండదని నేను వినయపూర్వకముగా ప్రాధేయపడుతున్నాను. విద్యావిహీనలవల్ల అరాచకం ప్రబలమౌతుందే కాని, ప్రజలలో discipline వుండాలంటే ఏవిధంగావస్తుంది. కాబట్టి నేడు యీ నూతన సమాజములో దీనివల్ల ఎంతో indiscipline కు దారి తీస్తున్న విధానమే కాని discipline నేర్చుకోటానికి ఏమాత్రము అవకాశం వుండదు. ఇప్పుడు యీ నూతన విద్యావిధానం ప్రవేశపెట్టడంవల్ల విద్య నేర్చుకోవాలనే spirit తగ్గిపోతుంది. కాబట్టి పాటకజనంలో నూటికి యనభై మందిని అయినా విద్యావంతులుగా చేయటానికి దోహదమివ్వని యీ నూతనవిధానం పనికిరాదు, అవసరంలేదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. పుస్తకాలు చదువటమువల్ల వారు arguments చేయటానికి పనికివస్తవేగాని, మరేవిధంగానూ విద్యావంతులను చెయ్యవు. అందువల్ల యీ నూతన విద్యావిధానం రద్దు చేయాలని మనవిచేస్తున్నాను.

Sri D. SEETHARAMAYYA :—అధ్యక్షా, ఈ Education పద్దుక్రింద రు 2,67,00,000 లు వరకు sanction కావాలని ప్రభుత్వము కోరుతుంది. కాని, యీ విద్యావిషయంలో, ముఖ్యంగా రాయలసీమకు, చేయవలసిన యేర్పాట్లు యేమైనా చేశారా ? లేదనే చెప్పాలి. రాయలసీమలో వున్న కళాశాలలన్నీ ఆంధ్రవిశ్వవిద్యాలయములో చేరుస్తామని రెండుసంవత్సరాలుగా చెప్తున్నారు. జూన్ 54 లోపుగానే వాటిని యెందుకు చేర్చ వీలులేదని నేను అడుగుచున్నాను. అంతేగాకుండా తిరుపతిలో ఒక విశ్వవిద్యాలయము పెట్టాలని పెట్టవలసిన అవసరం వుందని రాయలసీమభక్తులు కొందరు Congress వారు చాలకాలము నుండి ప్రచారంచేస్తూ వచ్చారు. ఈ రాయలసీమ భక్తులు, కాంగ్రెసు శాసనసభ్యులు యిప్పుడెందుకు యీ విషయాన్ని బలపర్చడంలేదని అడుగుచున్నాను. కనీసం యిప్పుడైనా మంత్రివర్గము యీ విషయాన్ని పరిశీలించకూడదా అని ప్రశ్నిస్తున్నాను. రాయలసీమ యెంతో వెనుకబడివుంది. Capital పెడితే, చాల త్వరగా రాయలసీమ ప్రజలఅభివృద్ధి చెందుతారని మంత్రులు చెప్పారు. అటువంటివారు రాయలసీమలో విద్యాభివృద్ధికి ఏమిప్రయత్నంచేస్తున్నారో తెలియడంలేదు. మదనపల్లిలోవైద్యకళాశాల (Medical College) పెట్టాలని తీవ్రంగా ప్రజలు ప్రచారం చేస్తున్నారు. ఇది రాయలసీమ వారంతా చెప్పే విషయమే. అందుచేత మదనపల్లిలో

Medical College వెంటనే పెట్టడానికి మంత్రివర్గం పూనుకొంటె బాగుంటుంది. వెంటనే పెట్టాలని మాకోరిక. రాయలసీమజిల్లాలలో టెక్నికలు కాలేజీలు పెట్టవలసిన అవసరం యెంతేనివుంది. వ్యవసాయ కళాశాల, ఫారెస్టుకాలేజి యితర టెక్నికల్ కాలేజీలు కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరుజిల్లాలలో పెట్టడానికి అవకాశాలు వున్నాయి. అట్టికృషి చేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

అంతేగాకుండా రాయలసీమలో వున్న ఉన్నత పాఠశాలలన్ని private management క్రిందనే వున్నవి. రాయలసీమలో విద్యా విషయంలో మదనపల్లి థియసాఫికల్ హైస్కూలు యెంతో సేవచేసింది. చాల పురాతనమైనది చారిత్రకమైనది. ఇది ప్రస్తుతం చాలదుర్గతిలో వున్నది. ప్రభుత్వము అందుచేత అటువంటి private institutions నిలబెట్టడానికి ప్రయత్నము చేయలేదని అభిప్రాయపడుచున్నాను. వాటికి ప్రభుత్వము grants యెక్కువగా యిచ్చి వాటిని ప్రోత్సాహించాలని చెప్తున్నాను. ఆలాగే చారిత్రకమైన మదనపల్లె దివ్యజ్ఞానకళాశాలకు కూడా హెచ్చుగా గ్రాంటు యిచ్చి ప్రోత్సహించవలెను శ్రీకాకుళం, విశాఖపట్నం, వుభయగోదావరిజిల్లాలలో వున్న Backward communities కొన్ని రాయలసీమ జిల్లాలలో గూడ వున్నాయి. రాష్ట్రం మొత్తంమీద యీ Backward communities ను ప్రభుత్వం గుర్తించాలి. రాయలసీమ జిల్లాలలో కొన్ని వెనుకబడిన జాతులను ప్రస్తుతం గుర్తించడంలేదు. కనీసం చాకలివాళ్ళనైనా వెనుకబడిన జాతులలిస్టులో యెందుకు చేర్చలేదో అడుగుచున్నాను. చాకలివాళ్ళు ధనవంతులనా వారిని పైలిస్టులో చేర్చలేదు. సమాజములో కెల్లాబీదలలో బీదలైన యీ చాకలివారిని గూడ Backward communities లిస్టులో చేర్చాలని మంత్రివర్గాన్ని కోరుచున్నాను.

శ్రీకాకుళం జిల్లాలోను, ఉభయగోదావరి జిల్లాలలోను గుర్తించబడిన "వెనుకబడిన జాతులన్నింటిని రాయలసీమలోకూడా వెనుకబడిన జాతుల క్రింద గుర్తించవలెనని చెప్పుచున్నాను. మరో విషయం మన ఆంధ్రదేశానికి అంతటికి విజయవాడలో ఒక్క Physical Training College వున్నది. అక్కడ Drill Mastersను train-up చేస్తున్నారు. దానికి రెండు లక్షలరూపాయలు అప్పువుంది. దానిని ప్రభుత్వము స్వాధీనపరచుకొని, manage చేయవలసిందిగా కోరుచున్నాను. అప్పుడు చాలమంది drill masters తయారవ్వ

అవకాశముఫుంది. లేకపోతే, వారు మద్రాసుపోయి, వారిని ఆశ్రయించే దుర్గతి పడుతుంది. కనుక బెజవాడలోనే Physical Training College ని ప్రభుత్వము స్వాధీనపరచుకొన్నట్లైతే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

Sri P. VENKATASUBBAYYA:—అధ్యక్ష మహాశయా, ఈ నూతన విద్యావిధానము యిప్పుడు అమలుజరిపితే, సక్రమంగా పనిజరగదని మనవి చేస్తున్నాను. ఈ విద్యావిధానం అంతాచూస్తే, పైకి సబబుగా కనపడుతుంది. గవర్నమెంటువారికి ఖర్చు తగ్గుతుందనిన్నీ, అందువల్ల వుపాధ్యాయులను తగ్గించటానికి వీలుకలుగుతుందని అనుకోవచ్చు. పల్లెలలోకి మనం వెళ్ళిచూచినట్లైతే, యీ విద్యావిధానం ఎలాజరుగుచున్నదో మనము గమనించగలము. ఆదాయము వచ్చేవారు మాత్రము పల్లెలలో పిల్లలను స్కూలుకు పంపించడము జరుగుతున్నది. పల్లెలలో పేదవారి పిల్లలు చదువుకొనుట బలవంత పరిస్థితినే జరుగుతుంది. ఇక ఒకపూటబడికి రానక్కరలేదు అను యీ నూతన విద్యావిధానంవల్ల అసలుబడికి వెళ్ళడముగూడా మాని వేస్తారని నా అభిప్రాయము. యీ విద్యావిదానంక్రింద లక్షలు ఖర్చు పెట్టడము వృథా అన్నట్లు కనిపిస్తున్నది. ఇదంతా మోసమనిన్నీ, ప్రజలను మభ్యపెట్టడమేననిన్నీ, కనుక యిది పనికిరాదని అంటున్నాను. పైకి ఏదో ఉత్సాహకరంగా కనబడవచ్చునుగాని, యిది ఎంతమాత్రం పిల్లలకు చదువు రావటానికి వుపయోగపడదు కాబట్టి, దీన్ని రద్దుచేయాలని మనవిచేస్తున్నాను. అంతేకాని, యీ విద్యావిధానం ఎట్లావుండాలంటే, మానవులలో పదిమందిలో తిరగగలిగే, విజ్ఞానం సంపాదించుకొని, సుఖజీవనం చేయటానికి వీలుగా వుండే విధానం ప్రవేశపెట్టాలని నా అభిప్రాయం. ఈ నాడు ఏదో ప్రభుత్వం నేర్పించిన విద్యనేర్చుకొని, ఏగుమాస్తాగానో పనిచేసుకొని జీవించే సామాన్యవిద్య వస్తున్నదేగాని, గొప్పగా విద్యావంతులను చేయడము లేదు. ఇప్పుడు ప్రభుత్వంవారు తలపెట్టిన నూతన విద్యావిధానం మానవుడు సర్వదాసుఖ జీవనం చేయడానికి దోహదమివ్వగలదా!

శ్లో॥ సర్వ భూతస్థ మాత్మానాం
సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా
సర్వత్రసమదర్శనః;

ఆన్న సర్వోత్కృష్టమైన లక్ష్యాన్ని విద్యావిధానం సాధించాలి, కనుక విద్యావిధానంయొక్క అంతరార్థము దూర దృష్టితో గమనించాలి. ప్రస్తుతం అమలులోఉన్న నూతన విద్యావిధానము విద్యను ఏ మాత్రం పెంపొందింపజేయులేదు. అందుకని ఈ నూతన విద్యావిధానం రద్దుచేయుమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri T. LAKSHMINARAYANA REDDI :—అధ్యక్షా! ఈ నాడు ప్రత్యేకంగా ఈ విద్యావిధానం మనదేశంలో ప్రజలు అభివృద్ధి చెందటానికి చాలా అవరోధంగా వున్నది. ముఖ్యంగా ప్రాథమిక విద్యను గురించిచూస్తే ముందు పల్లెటూళ్ళలో వున్న Schoolsలో విద్య ఏవిధంగా జరుగుతున్నదనీ, అక్కడ విద్య అభివృద్ధిలో వున్నదో లేదో అనే విషయం మంత్రిగారు గుర్తించాలని అంటున్నాను. పల్లెటూరిలో యిప్పుడు జరిగే విద్యావిధానము మనదేశానికి యేవిధంగా తోడ్పడగలదో ఆలోచించాలి. ప్రత్యేకంగా పల్లెటూరిలో వుండే ప్రజలు బాగుపడటానికి ఏమైనా అవకాశాలు కలుగటానికి వీలుంటుందా అనేవిషయము గుర్తించాలి. పల్లెలలో వుండే భాగ్యవంతులకు తప్ప బీదలకు పుస్తకాలు కొనుక్కొని చదువుకొనే అవకాశము వున్నదా? వారికి పగటిపూట చదువుకునే అవకాశము లేదు. కనుక రాత్రిపూట చదువుకొనటానికి అవకాశాలు కల్పించాలి. పగటిపూట చదువుకునేవారికి ప్రభుత్వం Mid-day meals ను వుచితముగా ఏర్పాటుచేయాలి. ఈ నాడు Elementary School teachers జీతాలు చాలా తక్కువగా వున్నవి. అయితే కొన్ని చోట్ల యీ ఉపాధ్యాయులకు మూడుమాసాల వరకు జీతాలేయివ్వలేదు.

ఈ విద్యావిధానములో నేను ప్రత్యేకంగా ఒక సూచన చేయదలచాను. అదేమిటంటే, ప్రతి గ్రామములోనూ నిర్బంధ విద్యావిధానమును కూడా ఆంధ్రదేశమంతటను ప్రవేశపెట్టడము చాలా మంచిది. ఎక్కడ చూచినను ప్రజలు ఉచిత విద్యావిధానం కావాలని కోరుతున్నారు. ఉపాధ్యాయులకు తక్కువ జీతాలు యిచ్చి, విద్యయందు శ్రద్ధ చూపక నాశనం చేసే కన్న, ఎక్కువ జీతాలు యిచ్చి శ్రద్ధగా విద్య నేర్పించితే ప్రజలు బాగుపడుతారు. అందరియొక్క సదభిప్రాయములను నిజంగా చూరగొనగలమన్నట్లైతే, ప్రభుత్వము తప్పకుండా

యీ విద్యావిధానములో మార్పులు తీసుకురావలెననియు, విప్లవాత్మకమైనమార్పులు రావలెనని అంటున్నాను. ఈ Secondary విద్యా విధానములో కూడ తగు మార్పులు కావలయునని చెప్పున్నాను. అటువంటిది ప్రతి తరగతియందు కూడ క్రమానుగుణంగా విద్యావిధానము మార్పు చేసి ప్రజలకు నూతనమైన దృక్పథంతో యువకులను ముందుకు తీసుకు రావాలి.

ఇక హైస్కూల్సులో స్త్రీలకు చదువుకొనుటకు తగిన సౌకర్యాలు కలుగజేయలేదు. ఈ కారణంగా స్త్రీలు అంటే బాలికలు మన దేశంలో మిగత దేశములలోని స్త్రీలకంటె చాల వెనుకబడియున్నారు. శ్రీమతి కోటమ్మరెడ్డిగారు చెప్పినట్లుగా స్త్రీలకు వున్నతవిద్య యివ్వవలెను. అందుచేత ప్రభుత్వము నేడు స్త్రీ విద్యావిధానములో ఎంతో కృషి చేయుటయే గాక, వారి విద్యాభివృద్ధికి అన్నివిధాల తోడ్పడుతూ వారికి పూర్తి encouragement యివ్వాలని అంటున్నాను. కాబట్టి వారు చదువుకొనుటకు తగు సౌకర్యాలను యేర్పరచి, వారి విద్యాభివృద్ధికి పురోభివృద్ధికి ప్రభుత్వము శ్రద్ధ వహించాలి.అవసరమైతే వారికి వుచిత విద్యాసహాయము చేయవలసివుంటుంది.

University education లో మా అనంతపురం లో post graduate courses పెట్టాలి. రాయలసీమలోని కళాశాలలు ఆంధ్రా యూనివర్సిటిలో affiliate చేస్తామంటే మాకు సంతోషమే. ఈ నాడు ఆంధ్ర విద్యార్థులందరు దానినే కోరుచున్నారు. ఆంధ్ర విద్యార్థులందరు యేకమై, ఐక్యతతో, సోదరభావముతో వుండుటకు దోహదమవుతుంది కనుక, నేను చాల తీవ్రంగా యీ సమస్యా పరిష్కారానికి ప్రభుత్వ దృష్టిని కేంద్రీకరించమంటున్నాను. అప్పుడే దానిని పరిష్కరించడానికి అవకాశమేర్పడుతుందని అంటున్నాను.

పోతే అనంతపురం Engineering College విద్యార్థులు examinations కు గాను మద్రాసుకు పోతున్నారంటే మనకు వేరే Engineering కళాశాలలు లేకపోవుటచే యీనాడుకూడ విద్యార్థులు యెంతో యిబ్బందులు పడుతూ, మద్రాసుపోయి చదువుకోవలసి వస్తోంది. అదీగాక యిక్కడి విద్యార్థులకు మద్రాసులోనే పరీక్షలకు హాజరుకావలసివస్తోంది. ఈనాడువిద్యార్థులు పడే బాధలు చూస్తే మనకు యిదంతా బోధపడుతుంది.

High schools లో పడే బాధలు చూస్తే యీ రోజులలో యింకా యీ క్లైవు చరిత్రే చెప్తున్నారంటే, యీ చరిత్ర మనకు ఏవిధంగా వుపయోగపడుతుంది. ఈ ప్రచారము మన విద్యార్థులకు యెందుకు? నిజమైన మన దేశచరిత్ర బోధించాలి. కనుక మన Colleges లో నైతేనేమి, High schools లో నైతేనేమి, యీ విద్యావిధానములో మార్పులు తీసుకొనివచ్చినట్లైతే మనం ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి, ఆంధ్ర విద్యార్థుల విద్యార్థినుల అభివృద్ధికి తోడ్పడిన వారమవుతాము. ఈ విషయములో బాధ్యత పూర్తిగా ప్రభుత్వమే వహించ వలసి వుంటుంది. కావున యీ సౌకర్యాలను ప్రజలకు కలుగ జేయమని అందులకు తగిన చర్యలు తీసుకోవలెనని మంత్రిగారికి సలహా యిస్తున్నాను. మన విద్యావిధానంలో కూడ మార్పులు తెస్తూ, రాయలసీమ కళాశాలలను త్వరలో ఆంధ్ర విశ్వవిద్యాలయములో చేర్చ వలసిందని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

Sri M. V. SUBBA REDDI:—ఈ ఎడ్యుకేషను డిమాండు విషయంలో ప్రత్యేక విశ్వవిద్యాలయం గురించి కొంతమంది చెప్పి వున్నారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడక ముందునుంచి వేరే విశ్వవిద్యాలయము కావాలని అన్నారు. ఇప్పుడు మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న కళాశాలలను వెంటనే ప్రత్యేక విశ్వవిద్యాలయంగా ఏర్పడాలని C. R. Reddi గారు తీవ్రముగా కృషిచేసేరు. అయితే ఇంకా రాయలసీమ కళాశాలలు మద్రాసు విశ్వవిద్యాలయములోనే వున్నవి. కాబట్టి వెంటనే వీటిని ఆంధ్ర విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలలుగా చేయవలెనని నా అభిప్రాయం. వాంఛూగారు వచ్చి నప్పుడు రాజకీయ పార్టీలచేత ఏర్పాటు చెయ్యబడిన విద్యార్థి సంస్థ ఏమి చెప్పింది. ఈ కళాశాలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కలిపి వెయ్యాలని విజ్ఞప్తి ఇచ్చారు. ఇంతేకాదు. తిరుపతి దేవస్థానం డబ్బుతో ప్రత్యేకంగా రాయలసీమకు ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్య వలయును. లక్షలు, లక్షలు మతవిషయకముగా కాక విద్యావిషయక ముగా ఖర్చు పెట్టవలెను. ఈ జూన్ నాటికి రాయలసీమ కళాశాలలను ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేర్చవలెను. ఒక ఉపకేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేసి 1956 జూన్‌కు ప్రత్యేక రాయలసీమ విశ్వవిద్యాలయం నెలకొల్పవలెను. నంద్యాలలో వెటర్నరీ కాలేజి, కడపలో లా కాలేజి స్థాపించాలి. రాయలసీమ పోలిటెక్నికు బళ్లారిలో వుండేది. అది

మైసూరుకు పోయింది. కాబట్టి దానిని అనంతపురంలో వెంటనే ఏర్పాటు చెయ్యవలయునని ప్రార్థించుచున్నాను మదనపల్లిలో Summar Capital పెడదామంటున్నారు. అక్కడ మెడికలు కాలేజి ఏర్పాటు చెయ్యాలి. ఈ విషయం M. V. Krishna Rao గారు, సంజీవరెడ్డి గారు అంగీకరించిన విషయమే.

*Sri VAVILALA GOPALAKRISHNAYYA — విద్యావిధానము విషయము వచ్చినప్పుడు మనము ముఖ్యంగా మన రాయలసీమ పాలిటెక్నికు బళ్ళారిలోవున్న దాన్ని గురించి ఆలోచించుకోవాలి. అది ఇప్పుడు మైసూరుకు పోయింది. దానిలోని విద్యార్థులు చాలా బాధలు పడుచున్నారు. క్వాలిటీకూడా తగ్గిపోయింది. వారి విషయం తీవ్రంగా యోచించి పరిష్కరించాలి. మనకు లైబ్రరీ లేదు. కన్నమేరా లైబ్రరీలోను, తంజావూరు లైబ్రరీలోను, మద్రాసు గవర్నమెంటు మ్యూజియములోను మనకు భాగము లేకుండా పోయింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యిదివరకు శాసనసభ్యులు 6 గురు ఉండేవారు ఇప్పుడు ముగ్గురుగా మార్చినారు. తిరిగి 6 గురు వల్లానుటకు ఏర్పాటు చెయ్యవలెను.

ఈ నూతన విద్యావిధానము no education విధానముగా పరిణమించింది. దీని ప్రకారము ఒక విద్యార్థి 3 గంటలు చదువుతాడు మళ్ళీ మరునాడే వస్తాడు. అంటే చదివినది శాస్త్ర మరచిపోతాడు. ఇది Debt Conciliation Bill లాగ వుంది. బడికి రావద్దు అన్నాము. చదువులేదు. వాడికి మరేదైనా craft నేర్పితేనేగాని ప్రయోజనం లేదు. ఇదంతా చూస్తే నిరుద్యోగ సమస్య తీవ్రముగా రాబోతున్న దన్నమాట. Alternative Education Scheme మరేదైనా చూడాలి. రేపు రాబోయే బడ్జటులోగా ఒక కమిటీ వేయువలయును.

Sri R. SIDDANNA GOWD :—అధ్యక్షా! ఈ డిమాండు మీద కట్టుమోషను యిచ్చివుంటిని మొట్టమొదట moral education గురించి మాట్లాడతాను. ప్రస్తుతం పాఠశాలలో వుండేది Godless Education అనిచెప్పవచ్చును. దానివల్లమన దేశంలో విద్యార్థులయందు క్రమశిక్షణ తగ్గిపోయింది. పోలీసుల సహాయంతోనే పరీక్షలు జరగడం లేదు. Discipline చాలా తగ్గిపోయింది. సర్వీసులలోను యింతే,

Moral Education లేనందువల్ల విద్యాపరిమాణం తగ్గిపోయింది. అందుచేత దానికి ప్రథమస్థానం యివ్వాలని కోరుచున్నాను. మతము గురించి కొన్నాళ్ళు చెబుతూ వుండేవారు. గాంధిగారు కొన్ని ధర్మ సూత్రాల గురించి వ్రాసినారు. Young India లో ఉపదేశాల మాదిరిగా ఇచ్చేవారు. ఆ మాదిరి చేయించవలయును. విద్యావిధాన సవరణకు ఒక expert committee వేస్తే బాగుండును.

ఇంక ఎలిమెంటరీ ఎడ్యుకేషను విషయమై చెబుతాను. ఇది చాలా కాలమునుంచి స్థానిక సంస్థలచేత నిర్వహింపబడుతూ వుంది. దీనికి ముక్తిలేదు. నూరు సంవత్సరాలనుండి మార్పులేదు. విద్యా ప్రమాణం చాలావరకు తగ్గిపోయింది. నేను కొన్ని ఎలిమెంటరీ పాఠశాలలు చూశాను. జిల్లా మ్యాప్సులుకూడా లేవు. తాలూకా బోర్డులు పోయిన తరువాత విద్యాప్రమాణం మరింత తగ్గిపోయింది. నిరక్షరాస్యత నిర్మూలించవలసిన బాధ్యత వుందికాబట్టి దానినిగురించికూడా ప్రభుత్వం ఆలోచించవలసి వుంటుంది.

Sri K. V. RAMESAM — అధ్యక్షా! నేను ఈ విద్యా శాఖకు సంబంధించిన Demand ను బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలను తెస్తున్నాను. గ్రామాలలో Library cess నిధిని వసూలుచేశారు. ఆ నిధితో ప్రభుత్వం ఏమిచేసిందో ఇంత వరకు తెలీదు. ఒక గ్రామంలోకూడా పంచాయితీ ఆవరణలో library పెట్టబడలేదు. అలాంటప్పుడు ఆ library cess ఎందుకొరకై వసూలు చేయబడింది? ఆ cess వసూలు చేసినపని ఇంతవరకు నెరవేరకుండానే ఉన్నది. వీటి విషయమై ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొనవలెనని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు స్కూళ్ళలో విద్యావిధానం విద్యార్థులకు జీవనోపాధి కలిగించేదిగా లేదు. విద్యార్థులకు Poly technique విద్యావిధానం చాలా ముఖ్యమైనది. ఈ Poly-Technique ప్రతిజిల్లాలోను ఉండవలసినసంస్థ. Anakapalle లో Poly-technique school ను ఒక దానిని నెలకొల్పడానికి ఇదివరలో మేము కోరడమైనది. ఆ Poly-technique school కు గాను 1 లక్ష రూపాయలు వసూలు చేయబడినవి. కాబట్టిత్వరలో అనకాపల్లిలో ఒక Poly-technique school ను స్థాపించ వలయును. ఇప్పుడు ఈ Poly-technique ప్రతి జిల్లాలోను ఉన్నట్లయితే ఇప్పుడు అనులులలో ఉన్న

విద్యావిధానం ప్రకారం విద్యార్థులు వృత్తి విద్యలు నేర్చుకోడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. అందుచేత ప్రభుత్వం Poly technique schools ను ప్రతి జిల్లాలోనూ నెలకొల్పాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు అమలులోఉన్న Modified Education Scheme ను మన ఆంధ్ర దేశపు ప్రజలు శాసనసభా సభ్యులుకూడా వ్యతిరేకించారు. దానివల్ల విద్యార్థులకు సరిగా చదువురాదు ఏ విధమైన Job కు సంబంధించిన విద్యరాదు. అందుచేత ఎవరూ సుముఖులుగా ఉండకపోవడంవల్ల దీనిని త్వరలో తీసివేయుటకు ప్రభుత్వం వారు తగినశ్రద్ధ తీసుకొనగలరని నేను ఆశిస్తున్నాను.

Sri Ch. S. R. V. P. MURTI RAJU :— అధ్యక్షా! ఈనాడు నూతన విద్యావిధానాన్ని గురించి వచ్చినటువంటి ఈ Demand ను నేను బలపరుస్తున్నాను. ఇప్పుడు ప్రస్తుతం అమలులోవున్న విద్యావిధానం గురించి చాలామందికి చెడు అభిప్రాయమున్నది. నేను elementary schools ను high schools ను నడుపుతున్నాను. నాకు అనుభవము వున్నంతవరకు ఈ నూతన విద్యావిధానం విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనదనియు దీనివల్ల వారికి చదువు బాగా సక్రమంగా వస్తుందని, ఈ విధానం చాల మంచిదని నా అభిప్రాయం. ఇప్పుడు చాలామంది సభ్యులు దీనిని నిశితంగా విమర్శించారంటే వారికి ఈ విద్యా విధానంలో అనుభవం లేకపోవడమే కారణం. నేను నడుపుతున్న Schools అన్నిటిలోనూ ఈ విద్యావిధానం అమలులో వున్నది. అక్కడ నేను practical గా చూస్తున్నాను. నాకు ఈ నూతన విద్యావిధానంలో చాలా అనుభవం వున్నది. ఈ నూతన విద్యా విధానంలో విద్యార్థులు చదువుపై ఎక్కువ concentrate చెయ్యడానికి అవకాశం వుంది. ఇదివరకున్న విద్యావిధానంలో 5 గంటలు కాలం స్కూలు వుండేది. అప్పుడు 5 గంటలకాలమున్నా సరిగా ఉపాధ్యాయులు 3 గంటలుకూడా concentrate చేసి చెప్పలేకపోయేవారు. ఇప్పుడు 3 గంటలసేపు చదువుకొరకు, తరువాత 3 గంటలు విద్యార్థులు యితర వృత్తులు నేర్చుకోటానికి వినియోగింపబడుతున్నాయి. చదువు కొరకు 3 గంటలు కాలమే వున్నా ఆ 3 గంటల కాలంలోనూ పూర్తిగా విద్యార్థులు చదువుపై concentrate చేయగలుగుతున్నారు. ఉపాధ్యాయులు కూడా ఆ 3 గంటల కాలంలోనూ చాలా శ్రద్ధ వహించి విసుగులేకుండా విద్యాబోధ చేయగలుగుచున్నారు. మొత్తం

మీద ఈ విద్యావిధానంవల్ల విద్యార్థులకు చదువు బాగా వస్తున్నది. పిల్లలు స్కూలుకు ప్రతిరోజూ శ్రద్ధగా చదువుకోడానికి వస్తున్నారు.

Sri K. RAJAGOPALA RAO :— మీ స్కూలులో పిల్లలకు బెల్లంముక్క లేమైనా పంచి పెడుతున్నారా? (నవ్వు).

Sri Ch. S. R. V. P. MURTHI RAJU :—బెల్లంముక్కలు పెట్టడం లేదు కాని వాళ్ళకు అవసరమైన విద్యా, విజ్ఞానములను యిస్తున్నాము. మీ ప్రతిపక్షంలో వున్నవారంతా దేనినైనాసరే విమర్శిస్తూ వుంటారు. వారికి విమర్శించడమే ప్రధానం. మా స్కూళ్ళలో పిల్లలకు అవసరమైన విజ్ఞానమును యిస్తాము, మీరుకూడా అవసరమైతే అక్కడకు వచ్చి నేర్చుకోవచ్చు. ప్రతిపక్షంలో వున్న వాళ్ళెవ్వరికీ యీ నూతన విద్యావిధానంలో ఏమీ అనుభవం లేదు. వారు అనుభవం లేకుండానే దేనినైనా విమర్శించుదామనే దృష్టితోటే విమర్శించుతారు. ఒక విషయం వుంది అంటే దానిలో మంచేముందో, చెడ్డేముందో ఆలోచించకుండానే దానిని విమర్శించడం అంత మంచిది కాదు. 2, 3 సంవత్సరములు దానిని అమలులోపెట్టి దాని ఫలితం చూసినట్లైతే అప్పుడుగాని దానిలోని మంచిచెడ్డలు తెలియవు. నేను మా స్కూళ్ళలో అమలులో పెట్టించాను. నా అనుభవంలో యీ విద్యావిధానం చాలా మంచిదని అనుకుంటున్నాను. మీరంతా దీనిని అనుభవంలేక విమర్శించుచున్నారనుకొంటున్నాను. ప్రతిపక్షంవారు విమర్శించటం నేర్చుకున్నారు. కాని ఇంకొకటి నేర్చుకోలేదు. చాలా సంతోషం. మీకు అనుభవం లేకపోతే నాతో మా స్కూళ్ళకు రండి నేను ఆ జరిగే పద్ధతిఅంతా చూపిస్తాను. మీకు అప్పుడు తెలుస్తుంది. యీ విద్యావిధానంలో ఒక్కొక్క మాస్టరు ఉదయం 10 మందికి సాయంత్రం 10 మందికి మాత్రమే చదువు చెప్పవలసి వస్తున్నది. అందువల్ల ఉపాధ్యాయులకు చదువు చెప్పడానికి కొంచెం concentration కల్గి వుంటారు. అందువల్ల విద్యార్థులకు చదువు బాగావస్తుంది. మామూలుగా 5 గంటలు కాలం స్కూలు వున్నప్పుడుకూడా 3 గంటలు మాత్రమే చదువు సాగేది. ఈ నూతన విద్యావిధానాన్ని 2, 3 సంవత్సరములు అమలులో ఉంచి దాని Result చూచి తరువాత ఏమైనా చేస్తే మంచిది. అప్పుడు ఈ విధానంవల్ల ఏమీ ప్రయోజనంలేదు అని మీరు చెప్పడం మంచిది. అందుచేత ఈ విధానాన్ని బలపరచుతూ,

ఈ Demand ను Support చేయువలసినదిగా అందరినీ కోరుతూ విరమిస్తున్నాను.

Sri C. PULLA REDDI :— అధ్యక్షా ! Demands అన్నిటిలోనూ విద్యా Demand చాలా ముఖ్యమైనదే అయినా చాలా కొద్ది కాలంమాత్రమే ఇచ్చినందువల్ల మిగతా అన్ని విషయాలు వదలిపెట్టి చాలా వివాదాస్పదమైన - ఇపుడు ప్రభుత్వం అమలు జరిపిన నూతన విద్యావిధానమునుగురించి నేను మాట్లాడదలుచుకున్నాను. Constitution ప్రకారము 1960 వ సంవత్సరం వరకు అనగా 6 సంవత్సరములు ఈ విద్యావిధానాన్ని అమలుజరిపి పిల్లలు అందరికీ విద్యనేర్పిస్తామంటున్నారు. ఈ నూతనవిధానమును 6 సంవత్సరములు అమలు జరిపితే ప్రభుత్వ ఆశయము నెరవేరుతుందా? ఈ విద్యావిధానాన్ని అమలుజరపటంలోగల ఉద్దేశ్యమేమిటి ? అని అడుగుతున్నాను. ఇప్పుడు ఈ విద్యావిధానం ఎంతవరకు పిల్లలకు ఉపయోగపడగలదు ఈ విద్యావిధానం మనదేశంలో సరిగా ఉండడానికి మన రాష్ట్రంలో ముఖ్యమైన అడ్డంకు ఒకటి ఉంది.

ఇపుడు ఏ గ్రామంలోనైనా 5 వందల జనాభా ఉంటేనే అక్కడ స్కూలు ఏర్పాటుచేయవలెనని యున్నది అయితే, 5 వందల జనాభా లేనటువంటివి అనేక చిన్న గ్రామాలు ఉన్నాయి. వాటికి ఏలాంటి విద్యాసౌకర్యాలు లేవు. ఒక గ్రామంలో ఉండేవారు మరొక గ్రామానికి పోవుటలో వీలుండదు. కనుక వచ్చే బడ్జెట్‌లోనైనా, ప్రతి గ్రామానికి ఒక ప్రాథమిక విద్యాశాలను ప్రారంభించేటటువంటి ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను. అటులు, యీ ప్రాథమిక విద్యావ్యాప్తిలో ప్రభుత్వము అనుసరిస్తున్నటువంటి విధానము గురించి చెప్పవలసివస్తే, ఒక చిన్న ఉదహరణం చెప్పతాను. నందికొట్కూరులో వేంపేటఅనే గ్రామంలో జనాభా 5 వందలకంటే ఎక్కువగా ఉన్నది. అక్కడ ఒక పాఠశాల ఏర్పాటు చేయటానికి దాదాపు 3 సంవత్సరములుగా కృషిచేస్తున్నప్పటికి, ఇంతవరకు దానికి మోక్షము రాలేదు. ఈ విషయంగురించి గ్రామంతరఫున Director of Public Instruction వారికి నేను స్వయముగా Memorandum ఇచ్చాను. అనేక రాయబారాల తర్వాత, 6 నెలల క్రితమే డైరెక్టరు దానికి sanction ఇచ్చారు. అది జిల్లా కలెక్టరు దగ్గరకు వచ్చియుండగా, 5 నెలలనుంచి అది

అట్లాగే ఉండిపోయింది, కాగితాలే కదలడంలేదు. ఆ రకంగా, ఒక గ్రామంలో ఒక ప్రాథమిక విద్యాశాల ప్రారంభించడానికి సంవత్సరముల తరబడి కృషిచేసినా, ఇంత ప్రతి బంధకముగా ఉంటున్నప్పుడు మన ప్రాథమిక విద్యావ్యాప్తి ఏవిధంగాఉందో గ్రహించవచ్చు. తరువాత ఈ విషయములో మరొక ముఖ్యమైనటువంటి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసి యున్నది. ఉపాధ్యాయుల జీతాల విషయములో, వీరికిచ్చే జీతాలు చాలా తక్కువ అని, వీటితో ఉత్సాహంగా పని చేయడానికి వీలులేదని అనేకమంది విజ్ఞాపన చేశారు. ఈ సందర్భంలో Mission School విషయంలో, ఇది రెండు మతాలుగా తయారై హైకోర్టు వరకుకూడ వెళ్ళారు. ఈ పరిస్థితులలో ఆ teachers కు నెలలతరబడి జీతాలు ఆపివేయడం జరిగింది, తరువాత ౩, ౪ నెలల క్రితమే, ఆఫీసర్ల జోక్యమువలన, జీతాలు వచ్చాయి, కనుక ఈ Mission school విషయములో అక్కడ teachers కు సరిగా జీతాలు ఇచ్చేటట్లు ప్రభుత్వము చర్య తీసుకోవలసిందని కోరుతున్నాను.

తరువాత ఈ నూతన విద్యావిధానముగురించి అనేక తర్జనభర్జనలు జరిగాయి. విద్యార్థులు, స్కూలులో చదువుకొంటూ, దీనితోపాటు, వారికి జీవితవృత్తులను నేర్పి వారిని అభివృద్ధి చేయాలని చెప్పుట మా ఉద్దేశమని ప్రభుత్వం ప్రకటించింది. దీనిని గురించి, మూర్తిరాజుగారు, క్రిష్ణమూర్తిరావుగారు, వారి వారి అనుభవాలను తెలియజేశారు. మద్రాసు శాసనసభలో దీనిని తీసుకొనివచ్చినప్పుడు, అక్కడ ఉన్న శాసన సభ్యులు, ఇక్కడి శాసనసభ్యులు చాలామంది, దీనిని వ్యతిరేకించడం జరిగింది. ఇక్కడ ఉన్నవారిలో దాదాపు 62 మంది వ్యతిరేకించినాము. ముఖ్యంగా, ఈనాడు ఇక్కడున్నటువంటి ముగ్గురు మంత్రులు, ముఖ్యమంత్రిగారు, విశ్వనాథంగారు, తిమ్మారెడ్డిగారు, వీరంతరు ఈ విధానం పనికి రాదని వ్యతిరేకించి వోటుచేసినవారు. ఈ విషయంలో వోటింగులో ప్రభుత్వముఓడిపోతే రాజీనామా ఇవ్వాలని విశ్వనాథంగారు డిమాండుచేశారుకూడ. ఆవిధంగా అక్కడ వ్యతిరేకించినవారే ఇక్కడ దానిని అనుసరిస్తున్నారు. పిల్లవాళ్ళు వృత్తులు నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని అంటున్నారు. దీన్ని కొంతకాలము పరిశీలించి చూస్తామని అంటున్నారు. 5, 6 సంవత్సరముల పిల్లవాళ్ళు మాటలు కూడ సరిగా తెలియని పిల్లవాళ్ళుకూడ ఉంటారు. అటువంటి పిల్లవాళ్ళు చాకలిపని నేర్చుకోగలుగుతారా, లేక కుమ్మరిపని నేర్చుకోగలుగుతారా,

లేక వ్యవసాయదారుల దగ్గర నాగలిపట్టుకొని దున్నుకోగలరా, ఏమి నేర్చుకోగలరని చెప్పి ఈ విధంగా చేశారు. ఈ విధానమంతా చూస్తే చాలా విచారకరంగా ఉంటుంది. 5 సంవత్సరముల పిల్లవాడికి ఈవృత్తులు నేర్చుకోవడంలో ఏమికుతూహల ముంటుందని అడుగుచున్నాను. దీనిని గురించి చాలా విచారకరంగా చెప్పుకోవలసి యుంటుంది. రెండవది ఈ వృత్తులలో కొన్ని crafts, గృహపరిశ్రమలు నేర్పిస్తామని ఎన్నో మారులు ప్రభుత్వము, అధికారులు వీటిని గురించి ప్రకటించారు. కాని ఏమి జరగలేదు. ఈ గృహపరిశ్రమలు ఈ నాడు శిథిలావస్థలో ఉన్నవి. విశ్వనాథంగారు మద్రాసు శాసనసభలో ఈ crafts ప్రస్తుతం ఏరకంగా ఉంటున్నది కూడ చెప్పారు. ఆనాడు వారుచెప్పింది చదువుతాను.''

"All crafts are not organised and all village crafts are not in systematic state of development but on the other hand, these have crumbled and the initiative ot the village craftsmen has completely deteriorated."

ఈ రకంగా గ్రామాలు శిథిలావస్థలో వుండే స్థితిలో 5, 6 సంవత్సరముల పిల్లవాళ్ళను మీరు చాకలిపని నేర్చుకోండి, మంగలి పని నేర్చుకోండి అంటే, చదువుకు గుండుసున్న చుట్టడం తప్ప యింకొకటి కాదు అని ప్రభుత్వము గుర్తించాలి. అసలు ఈ నాడు వుండే పరిస్థితులలో, పిల్లలు బడికే సరిగా పోవడం లేదు. ఆ ప్రాథమిక విద్యనుగూడ ఉపయోగించుకోలేకపోతున్నారు. మద్రాసు ప్రభుత్వము యిచ్చినటువంటి లెక్కల ప్రకారం, 1945—46 సంవత్సరములో మొత్తము మద్రాసు రాష్ట్రములో ఒకటవ తరగతి చదువుతున్నవారు 11 లక్షల మంది విద్యార్థులు వున్నారు అప్పటినుంచి 5 సంవత్సరములకు సాధారణంగా యీ 11 లక్షలమందిలో యేకొద్దిమందో తప్ప, అంతమంది కూడా 5-వ తరగతిలో చదువుతూ వుండాలి. కాని, 1949—50 సంవత్సరములో 5-వ తరగతిలో చదువుతున్నటువంటి విద్యార్థులు మద్రాసు రాష్ట్రం మొత్తంపైన 6 లక్షలమంది మాత్రమే. ఒకటవ తరగతిలో 11 లక్షలమందితో ప్రారంభమై 5-వ తరగతికి వచ్చేసరికి 6 లక్షలమంది విద్యార్థులు మిగులుతున్నారంటే దాదాపు సగము మంది 5 వ తరగతికి వచ్చేటప్పటికి మధ్యలో రాలిపోతున్నారు. ఈ విధంగా గ్రామాలుగానే విద్యపాడైపోతున్నటువంటి స్థితిలో ఇక దినమునకు మూడుగంటలు మాత్రమే చదువు చెప్పించి, తరువాత ఇతరవృత్తులను

నేర్పిస్తామంటే, విద్యను బొత్తిగా లేకుండా చేయడమే అవుతుందని చెప్పవలసి యుంటుంది. ఈ విధానాన్ని గురించి క్రిందటి ప్రభుత్వములో, ఇంతమంది విమర్శించి, ఈ మంత్రులుగూడ ముగ్గురు వ్యతిరేకించి, అందులో ముఖ్యమంత్రిగారుగూడ వ్యతిరేకించి, అంత తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిన తరువాత ఇక్కడ అధికారంలోకి వచ్చిన తరువాత దీనిని ఆలోచనచేస్తాము అనిచెప్పడమంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనవలయునో తెలియకుండా వున్నది. గ్రామాలలో ప్రభుత్వము విద్యను అభివృద్ధి చేయడానికి భయపడుచున్నదా అని అనుమానపడవలసి యుంటుంది. విద్యను ఆ విధంగా తగ్గించడానికి ప్రభుత్వము పైనుంచి క్రిందవరకు ఒక plan వేసుకొని దాన్ని అమలు జరపడానికి ప్రయత్నిస్తున్నదనే నింద ప్రజలనుంచి వస్తున్నది. భూస్వాములను రక్షించడానికై ఈ విధానాన్ని అవలంభిస్తున్నారా అని గ్రామాలలో ప్రజలు అనుకొంటున్నారు. ఈ నాడు గ్రామాలలో వ్యవసాయకూలీలు, బీదప్రజలు వీరంతా, భూస్వామ్య పద్ధతికి వ్యతిరేకించి, భూస్వాములను ప్రతిఘటించడానికి చైతన్యంతో ముందుకు వస్తున్నారు. అటువంటప్పుడు వీరికి విద్య నేర్పితే, ఇంకా త్వరగా ఈ భూస్వాములను ఎదుర్కొని, వారిని పడగొట్టగలరనే భయముతో, భూస్వాములకు రక్షణ ఇచ్చేందుకు ఈ విధముగా చేస్తున్నారని చెప్పక తప్పదు. లేకపోతే ఆ రోజున ఇంత మంది సభ్యులు, ముగ్గురు మంత్రులు కూడ వ్యతిరేకించినటువంటి ఈ విధానాన్ని ఇక్కడ కొనసాగించడమంటే, ఆ విధంగా అనుకోక తప్పదు. ప్రభుత్వము దీనిపైన ఘూమూలు కమిటీలువేయడం కాకుండా ఒకకొత్త Academic Committee వేసి వారు గ్రామాలలో పరిస్థితులు పరిశీలించి, దీనిని పరిష్కరించవలసి యుంటుందని ప్రభుత్వమునకు తెలుపుతున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— అధ్యక్షా! ఈ Demand పై ఇంతవరకూ గౌరవనీయులైన సభ్యులు 12 మంది మాట్లాడారు. వారి అభిమానాలు, వారి అభిరుచులు, కోరికలూ చక్కగా వివరించారు. వారు చేసిన సూచనలకు నా అభివందనములు అర్పించుచున్నాను. మీ కాలం ఎక్కువగా తీసుకోకుండా, సమగ్రంగా విషయాలు ముగించుచున్నాను. శివయ్యగారు Senate లో వాదికి కలిగిన

క్రొంగొత్త అనుభవము గురించి చెప్పారు. వారి అనుభవం చాలా క్రొత్త విషయంగా చెప్పారు. సంతోషం. వారిని అక్కడున్న academic atmosphere ను మార్చవద్దని కోరుచున్నాను.

Sri T. NAGI REDDI :—On a point of information అక్కడ academic atmosphere లేదని తెలియజేస్తున్నాను.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— నా గత అనుభవాన్ని బట్టి వున్నదని మనవి చేస్తున్నాను.

Mr. SPEAKER :— Debate లో dialogues కూడా వుంటాయా అని చూస్తున్నాను. (నవ్వు)

The Hon. Sri T. VISWANATHAM :—ఇది modified scheme of debate అండి.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— వారు అక్కడ క్రొత్తగా democracy సృష్టించాలని తెలియజేశారు. నేను సవినయంగా మనవిచేసేది ఏమనగా హిందూ దేశంలోయున్న యూనివర్సిటీలలో ఆంధ్ర యూనివర్సిటీలో ఉన్న democracy ఏ విశ్వ విద్యాలయంలోనూ లేదు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుణ్ణి ఎన్నుకొంటారు. ఈ స్వేచ్ఛ ఎక్కడా ఉన్నదని అనుకోను. అక్కడ members లో elected members ఎక్కువ మంది లేరన్నారు. నాకు తెలిసినంతవరకూ registered graduates గాక ఇతరులు అనగా teachers లో నుంచి, జిల్లాబోర్డులు, మునిసిపాల్టీల నుంచి మెంబర్లను ఎన్నుకొంటున్నారు. Nominated seats 14; తక్కినవి ఎన్నుకొన్న సీట్లు. Professorial staff, విద్యాప్రవీణులు, విద్యావేత్తలు అక్కడ ఉండుటకు వీలేలేదని చెప్పుచున్నారు. ఇది క్రొత్త democracy అంటారో, mockery అంటారో తెలియడంటున్నారు. రాధాకృష్ణ పండితుడు ఒక అభిప్రాయం ఇచ్చారు. ఆయన అనుభవజ్ఞుడు శాస్త్రవేత్త, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధిపతిగా కూడా యున్నారు. ఈనాడు పెద్ద పదవిలో యున్నారు. ఆయన ఒక report వ్రాశారు. అది చదివిచూస్తే విశ్వవిద్యాలయంలో ఉండవలసిన వారికి ఏ నిబంధనలు ఉండాలో సూచించారు.

అట్టివారే Senate member గా ఉండాలని సూచించారు. మార్పుకోవాలంటే democratic గా ఇప్పుడున్న ఆంధ్ర విశ్వ విద్యాలయ Act సరిపోదంటే ఏవిధంగా తీసుకురావాలో తీసుకు వద్దాం. కాని చదువుకొన్న వారూ, Professor లు ఉండకూడదు. వారికి అధికారం ఉండకూడదు అనే విషయంలో నేను ఏకీభ వించలేనని సవినయంగా మనవిచేస్తున్నాను. University అనేది ఒక autonomous body. రాజకీయాలు దానిలో కలుపుటకువీలులేదు. ఆ పవిత్రత వుంచాలని మనవి చేస్తున్నాను.

Sri T. NAGI REDDI :— On a point of information Sir, మేము ఏమాత్రం politics తో contaminate చేయ దలచుకోలేదు.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— అక్కడ విశ్వవిద్యాలయంలో నేనూ మెసిలినవాణ్ణే. వారు చెప్పినదానికి కృతజ్ఞత. నేనుకూడా అక్కడ professor లతో కలసి మెలసి మెలిగాను. మన లాభంకాదు. ప్రజలకు లాభంకోసం ఆలోచిస్తున్నాము. S. S. L. C. పరీక్షలలో హెచ్చుగా fees కట్టవలసి యున్నది. Matriculation కు మాత్రం 10-0 0 వసూలుచేస్తున్నారన్నారు. Matriculation పరీక్ష విశ్వవిద్యాలయంవారు conduct చేస్తారు. S. S. L. C పరీక్షలు గవర్నమెంటు conduct చేస్తారు. ఈ పరీక్షలకు సంబంధించిన లెఖలు పోయిన సంవత్సరం ఉమ్మడి రాష్ట్రంలో తయారు చేశారు. ఆ లెఖలు విడివిడిగా వేయలేదు. ముందు separate గా పరీక్షలు చేసుకున్నప్పుడు తప్పకుండా వేరుచేయుటకు అవకాశం ఉంటుంది. ఇతర మిత్రులుకూడా కొన్ని విషయాలు చెప్పారు. సీతారామయ్యగారు, వెంకట సుబ్బారెడ్డిగారు రాయలసీమకు ప్రత్యేక విశ్వవిద్యాలయం తిరుపతిలో నెలకొల్పాలన్నారు. ఈ సూచన 1946 లో ప్రకాశం పంతులుగారు చేసినదేకాని, క్రొత్తగావచ్చిన సూచనకాదు. ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు తిరుపతిలో మాట్లాడుతూ చెప్పాను. మన రాష్ట్రంలో పట్టణ ముల జనసంఖ్య ఎల్లాపెరుగుతూ యున్నదో, అల్లాగే కాల క్రమేణా విశ్వవిద్యాలయాల సంఖ్యకూడా హెచ్చగాలి. కాని

ఒక్కనాడే ఇన్ని విశ్వవిద్యాలయాలు పెరిగితే వాటికి సరియైన పోషణ ఉంటుందా, లేదా అనేది సందేహం. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి జయపురం మహారాజుగారు లక్షరూపాయిలు ఇచ్చేవారు. ఆ ధనసహాయంతో విశ్వవిద్యాలయంలో రసాయనిక పరిశోధనలూ మొదలైన higher courses ప్రారంభింపబడినవి. అదిపోయిన తరువాత మేము ధనానికి చాలా కష్టపడవలసివస్తోంది. అందుచేత ఈ సంవత్సరం ఈ grant ఇచ్చాం. విశ్వవిద్యాలయాల సంఖ్య పెరగవలసిన మాటవాస్తవమే. ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలు, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చేర్చి కొంతకాలం పనిచేసిన తరువాత ఆ అనుభవంతో వేరే విశ్వవిద్యాలయం పెట్టుకోవచ్చును. అప్పుడు అవసరం కూడా ఉంటుంది. అదే scheme ప్రకాశంపంతులుగారుకూడా చెప్పారు. వేరే విశ్వవిద్యాలం రాయలసీమకు అవసరమని కనిపించినప్పుడు, ధనం చేకూరినప్పుడు ప్రత్యేక విశ్వవిద్యాలయం పెట్టుకోవచ్చునుతప్ప లేకపోతే కష్టపడవలసి వస్తుంది. అందువల్ల రాయలసీమ కళాశాలలను కూడా ఇప్పుడున్న ఆంధ్ర విశ్వవిద్యాలయంలోకి తీసుకువచ్చుటకు ప్రయత్నంచేయాలి. రాయలసీమ కళాశాలలలో ప్రత్యేకం Honours Courses స్థాపించవలసిన అవసరంఉంది.

రాయలసీమలో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయడానికిగాను రాయలసీమలో ఆనర్సుకోర్సులు ఏర్పాటుచేసి యూనివర్సిటీ standards ను keep up చేయడానికిగాను యోచనచేస్తున్నాము. విశ్వవిద్యాలయ సవరణ చట్టాన్ని ప్రవేశపెట్టినపుడు అదికూడా ఆలోచిస్తాం. మొత్తంమీద బడ్జెటుమీద మాట్లాడినవాళ్ళలో ఎక్కువమంది ప్రాథమికవిద్యావిధానంగురించి ఎక్కువగా విమర్శచేసారు. నేను ముందుగానే మనవి చేసాను. ఈ విద్యావిధానం అమలు చేస్తామని నేనుచెప్పడం లేదు. Experts Committee Report పరిశీలన చేసిన తరువాత యదార్థంగా యీ స్కీము ఏవిధంగా నడుస్తున్నది ప్రజలు దీనిని ఏవిధంగా గ్రహించింది ఆలోచించిన తరువాత మార్పులు చేయాలంటే చేయడంగాని, పూర్తిగా పనికిరాదు

అంటే తీసివేయడంకాని చేయవచ్చు. ఇప్పుడు తీసివేస్తే బ్రిటిషు వారు ఏర్పాటుచేసిన విధానాన్నే తిరిగిఅమలు పరచడమా, లేక మరొకమార్పు కావాలా అనే విషయంకూడా యోచించాలి. తొందరపాటుగా పెట్టారు అని విమర్శించే విధానాన్ని తొందర పాటుగా తీసివేయడం కాకుండా యోచించి ఏమైనా చేయాలి అని అన్నాను. ఈ విషయం Cabinet ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుని, పెద్దల అభిప్రాయాలు, మీఅభిప్రాయాలు ముందుగానే తెలుసుకుని, అవసరమైతే మార్పులు ప్రవేశ పెట్టవచ్చును. ఈ విషయం అంతా చెప్పాను. తప్పకుండా ఆలోచిస్తాము. పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ వెనుక ప్రకాశంగారు వ్యతిరేకించారు; విశ్వనాథంగారు వ్యతిరేకించారు; వారి అభి ప్రాయాలు ఏమిటి అని అడిగారు. అప్పుడు majority వ్యతిరే కించారు అని చెప్పారు. Majority విషయం నేను మాట్లాడం లేదు. స్కీము మంచిచెడ్డల గురించి నేను చెప్పడంలేదు. Academic year మధ్యలో ప్రవేశపెట్టడం మంచిదికాదు అన్నాను. మెజారిటీ అటు వోటుచేసాముకదా అంటే మధ్యపాన నిషేదం జ్ఞప్తిచేస్తున్నాను. మెజారిటీ వెనుక వోటువేయకపోతే అది అమలులోనికి వచ్చేదికాదు. అప్పుడు మెజారిటీ వోటుచేశారు కదా అంటే ఇప్పుడు మార్చమని అనడానికి వీలులేదు అంటున్నాను. ఇది majority, minority question కానే కాదు అనుభవాన్నిబట్టి, మన అవసరాలనుబట్టి ఎలామార్చుకోడం అవసరమైతే ఆ విధంగా పెద్దలను సంప్రదించి మార్చుదామనే నేను అంటున్నాను. ఈ స్కీముల నన్నింటిని రాజకీయ చదరం గంలో ఉపయోగించుకుందామని అనుకోడంలేదు ఇది మార్చ కూడదనే పట్టుదల ఏమిలేదు.

(Interruptions from hon Members of the opposition)

Mr. SPEAKER :—It is very entertaining, but it is irregular.

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— ఈ స్కీము మంచి చెడ్డలు నేను విమర్శించడంలేదు. కాని ఒక విషయం మాత్రం చెబుతున్నాను. ఇప్పుడు చదువుకునే వారికన్న ఎక్కువ మందికి చదువుకునే అవకాశాలు కల్పించాలి. 45% మంది చదువుకుంటుంటే ఇంకా హెచ్చుమందిని చదువుకునే

వారిగా చేయవలసి యున్నది. ఈ స్కీము ఇందు నిమిత్తం వీలుగా వుంటుంది అని భావించబడ్డది. కావలసిన మార్పులు చేసుకోవచ్చునుగాని ఆలోచించకుండా తీసి వేయాలనడం మంచిది కాదు. సంవత్సరాంతం లోపుగానే ఆలోచిద్దాం. మీరు కూడా కమిటీ రిపోర్టు చదవండి. నేను ఇదేవుండాలి, అదేవుండాలి అనే అభిప్రాయంలో లేను. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఏదివీలుగా వుంటే అదే మనం అనుసరించవచ్చును. ఈ విషయాలన్నీ మనస్సులో వుంచుకొని దయవుంచి Demand ను pass చేయవలసిందిగా కోరుచున్నాను.

Sri V. SRI KRISHNA :— మంత్రిగారు జమీందారీ రద్దువల్ల లాభాలతోపాటు విద్యవిషయంలో నష్టంవచ్చింది, జయపురం రాజా ఇచ్చే లక్షరూపాయిలు ఆంధ్రయూనివర్సిటీకి రాకుండాపోయాయి అన్నారు. ప్రభుత్వం జమీందారీలను రద్దుచేసినప్పుడు లక్షరూపాయిలు యూనివర్సిటీకి ఇవ్వరాదా ? జమీందారీ రద్దువల్ల నష్టాలు కలిగాయి అని మంత్రిగారి అభిప్రాయమా ?

The Hon. Sri S. B. P. PATTABHIRAMA RAO :— సభ్యుడు తమ అతి తెలివి మాత్రమే కనబరుచున్నాడు. విద్యావిషయంలో ధనం తగ్గడంవల్ల తిరిగి ఏవిధంగా పూరించుకోవలసి వచ్చిందో మాత్రమే చెప్పాను. Education Demand క్రింద మరొక Demand ను లాక్కురావాలనే అభిప్రాయం నాకులేదు.

Mr. SPEAKER :— I will now put the cut motion of Sri K. Rajagopala Rao to the vote of the House.

The question is :

"To reduce the allotment of Rs. 2,37,96,000 under Demand XV-Education by Rs. 100/-"

The cut motion was declared lost.

A poll was demanded and the House divided thus :—

AYES

1. Sri G. Latchanna
2. Sri N. V. Rama Rao
3. Sri P. Pundarikakshacharyulu
4. Sri Kavali Narayana

9th January 1954]

AYES— (Contd)

5. Sri M. Pentannaidu
6. Sri Vavilala Gopalakrishnaiah
7. Sri K. Krishna Rao
8. Sri K. Rajagopala Rao
9. Sri C. V. K. Rao
10. Sri G. Bapanayya
11. Sri C. Pulla Reddi
12. Sri K. Venkiah
13. Sri M. Hanumantha Rao
14. Sri Pillalamarri Venkateswarlu
15. Sri T. Nagi Reddi
16. Sri M. Veerabhadram
17. Sri G. Satyanarayana
18. Sri K. Govinda Rao
19. Sri G. Yellamanda Reddi
20. Sri D. Seetharamiah
21. Sri T. Potha Raju
22. Sri P. Venkatasiviah
23. Sri Saka Venkata Rao
24. Sri T. Lakshminarayana Reddi
25. Sri K. V. S. Padmanabha Raju
26. Sri M. Venkatasubba Reddi
27. Sri V. Sri Krishna
28. Sri Chandra Ramalingaiah
29. Sri M. Lakshmanaswami
30. Sri N. Sivarami Reddi
31. Sri B. Sankarayya
32. Sri G. Rama Rao
33. Sri P. S. Ramachandra Rao
34. Sri K. Subba Reddi
35. Sri M. Bapaiah Chowdary
36. Sri G. Suryanarayana
37. Sri R. Siddanna Gowd
38. Sri A. Venkataramaraju
39. Sri V. Rama Rao
40. Sri B. Lakshminarasa Raju
41. Sri P. Rama Rao
42. Sri G. Anjaneyulu

AYES— (Contd)

43. Sri G. Joseph
44. Sri M. Narayanaswamy
45. Sri K. Malakondayya
46. Sri K. Pattabhi Ramaiah
47. Sri S. Kasi Reddy
48. Sri D. Lakshmayya
49. Sri K. Ranga Rao
50. Sri P. Syamasundara Rao
51. Sri C. Prabakara Choudary
52. Sri G. Nageshwara Rao
53. Sri P. Narasimha Reddi
54. Sri R. Venkatajagga Rao
55. Sri M. Kune Rao
56. Sri K. Venkata Kurmi Naidu

NOES

1. Hon. Sri T. Prakasam
2. Hon. Sri N. Sanjeeva Reddi
3. Hon. Sri K. Koti Reddi
4. Hon. Sri T. Viswanatham
5. Hon. Sri D. Sanjivayya
6. Hon. Sri S. B. P. Pattabhirama Rao
7. Hon. Sri P. Thimma Reddi
8. Sri N. Sankara Reddi
9. Sri Raja Meka Rangayya Appa Rao Bahadur
10. Sri N. Ramabhadra Raju
11. Sri P. Ranga Reddi
12. Sri T. N. Venkatasubba Reddi
13. Sri L. Lakshmana Das
14. Sri K. V. Vema Reddi
15. Sri B. Krishnamurthy Rao
16. Sri K. Varadachari
17. Sri K. Balanarayana Reddi
18. Sri A. Venkataramiah
19. Sri Ch. S. R. V. P. Murthy Raju
20. Sri N. V. L. Narasimha Rao
21. Srimathi Thamma Kotamma Reddi
22. Sri Krishnam Raja Bahadur Raju, V. V.

NOES—(Contd)

23. Sri V. C. Chudamani Deo
24. Sri P. Sangamnaidu
25. Sri H. Ramalinga Reddi
26. Sri P. Satyanarayana Reddi
27. Sri G. Nagabhushanam
28. Sri P. Venkataswami Reddi
29. Sri T. Mallayya
30. Sri Y. V. Krishna Rao
31. Sri K. V. Ramesam
32. Sri K. Adikesavalu Naidu
33. Sri D. Ramabrahmam
34. Sri H. Satyanarayana Dor
35. Sri T. C. Atchannaidu
36. Sri K. Suryanarayana
37. Sri P. Gopalakrishna Reddi
38. Sri K. Chenchurama Naidu
39. Sri D. Narayana Raju
40. Sri D. Basivi Reddi
41. Sri Srungaram
42. Sri R. B. V. Sudarsana Varma
43. Sri M. Doraikannu
44. Sri P. Gunnayya
45. Sri P. Venkatasubbayya
46. Sri Thota Ramaswamy
47. Sri G. Sivasankara Reddi
48. Sri S. Narayanappa
49. Sri K. Santhappa
50. Sri Ch. Indrayya
51. Sri K. Shanmugam
52. Sri K. Bapanna Dora
53. Sri K. Srinivasulu
54. Sri K. Ramiah Chowdary
55. Sri Y. Audinarayana Reddi
56. Sri R. Lakshmi Narasimham Dora
57. Sri K. Veeranna Padal
58. Sri P. Chinnamma Reddi
59. Sri Raja Sagi Suryanarayana Raju

NOES—(Contd)

60. Sri C. Subbarayudu
61. Sri M. Subba Reddi
62. Sri K. Ramamurthy
63. Sri V. Chidanandam
64. Sri K. Ramaiah
65. Sri K. Venkata Setty
66. Sri B. Ramakrishna Reddi
67. Sri Bojja Appalaswami

NEUTRAL:

1. Asi Neeladrirao Reddi

Ayes: 56; Noes. 67; Neutral: 1.

The motion was lost.

Mr. SPEAKER — I will now put the Demand to the vote of the House.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 2,37,96,000 under Demand No. XV—Education".

The motion was carried and the Demand was made.

DEMAND NO. XXII HARIJAN UPLIFT

The Hon. Sri D. SANJIVAYYA:—Sir, On the recommendation of the Governor, I move:

"That the Government be granted a sum not exceeding Rs. 22,80,100 under Demand XXII—Harijan Uplift.

అధ్యక్షా ? ఇప్పుడు చర్చకు వస్తున్న డిమాండ్ హరిజన అభివృద్ధి శాఖకుసంబంధించిన డిమాండ్. దీనికి 22 లక్షల 80 వేల రూపాయలు అడుగుతున్నాం. ఈ హరిజన అభివృద్ధిని గురించి అందరకు తెలుసును. హరిజన అభివృద్ధి విషయంలో చేయవలసింది అస్పృశ్యతా నివారణ. దాన్ని తొలగించాం అనిచెప్పారు. అస్పృశ్యత ఎవరైనా పాటిస్తుంటే దానికి శిక్షార్హులని చెప్పారు. ఇటువంటి చట్టాలు చేయడంవల్ల సంఘంలో ఉన్న కొన్ని

దోషాలు, కళ్ళు తొలగించుకోవచ్చు. ప్రస్తుతం భారత ప్రభుత్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రానికి 3 లక్షల రూపాయలు ఇచ్చింది. దీనిలో ఆంధ్రరాష్ట్రానికి తొంభై అయిదు వేల అయిదు వందల రూపాయలు వచ్చింది. దీన్ని ఏ విధంగా ఖర్చుపెట్టాలో తెలియజేయవలెనని ఈ శాఖకు అధిపతిగా వున్నటువంటివారిని కొన్ని ప్రణాళికలను అడిగాం. అవి వచ్చినతరవాత ప్రవేశపెడతాం. దీని విషయంలో ఏ విధంగా నిర్వహించబడుతున్నది మీకు తెలుసు. 3 జిల్లాల్లో అనగా గుంటూరు, కృష్ణ, తూర్పుగోదావరి జిల్లాల్లో డెప్యూటీ కలెక్టరు హోదా గలవారు, మిగతా జిల్లాల్లో తాసీల్దారు హోదాలో ఉంటున్నవారితో ఒక అడ్వైజరీ బాడీ ఉంది. ముఖ్యంగా చేస్తున్న కార్యక్రమాలు ఏమంటే హరిజనులకు వసతులు కల్పించడం, వారికి త్రాగడానికి నీళ్ళు లేనిచోట్ల బావులను త్రవ్వించడం. వారికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్గించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దీనిమీద చర్చించడానికి అట్టేకాలం లేదుకాబట్టి, నేను విశేషంగా కాలం తీసుకోకుండా మిగతా సభ్యులను చర్చించవలసిందిగా కోరుతున్నాను. ఇక ఉద్యోగాల విషయంలో కూడా వారికి సౌకర్యాలు కలుగచేస్తున్నాం. ఇక దీనిపై చర్చ సాగించమని మీద్వారా సభవారికి తెలియజేస్తున్నాను.

Mr. SPEAKER:—The motion is—

"That the Government be granted a sum not exceeding Rs. 22,80,100 under Demand No. XXII—Harijan Uplift"

Sri G. RAMA RAO:— Sir, I move—

"To reduce the allotment of Rs. 22,80,100 under Demand No. XXII—Harijan Uplift by Rs. 100/-"

Mr. SPEAKER,— The motion is—

"to reduce the allotment of Rs. 22,80,100 under Demand No. XXII—Harijan Uplift by Rs. 100/-"

Sri K. NARAYANA:— అధ్యక్షా! ఇప్పుడు హరిజన uplift విషయమై మహమంత్రిగారు శలవిచ్చారు. ఇంతవరకు 7 సంవత్సరాలనుంచి పరిపాలన సాగిస్తున్నది ఈ ప్రభుత్వము. కాని ఇంతవరకు

కోటిరూపాయలు ఒకసారి 70 లక్షలు ఒకసారి, 20 లక్షలు ఈ పద్దు ఫలితంగాను మంజూరు చేస్తున్నారు. ఈ డబ్బంతా ఏ ఏ జిల్లాల్లో ఎవరెవరికి ముడుతోంది, ఏ ఏ సంస్థలకు ముడుతోందో తెలియడం లేదు. మంచినీటి బావులు త్రవ్విస్తాం అని, హరిజన హాస్టల్స్ కట్టిస్తున్నాం అని అంటున్నారు. కాని, ఈ నూతులు, ఈ హాస్టల్స్ ఏ ఏ గ్రామంలో ఎన్ని ఉన్నాయో ప్రభుత్వానికి తెలుసు. ఈ హరిజనాభ్యుదయము, ఈ welfare డిపార్టుమెంటు అనేవి నామకహా మాత్రమే కాని, వాటివల్ల ఏమీ ప్రయోజనం జరగడంలేదని నేను ఇదివరలోను ఇప్పుడూ కూడా వారికి విన్నవించుకొని ఉన్నాను. ఇదివరకు ఉన్న ప్రభుత్వం ఏదో మోసం చేసింది అనుకున్నాం. కాని, ఈ కొత్తగా వచ్చిన ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం హరిజనులను ఉద్ధరించడానికి చేసే కార్యక్రమాలలో వారికి పూర్తిగా సహాయం జరుగుతుందనే ఒక ఆశాఉంది; జరగదనే ఆశాఉంది. ఒకవేళ ఏదైన ఒక కార్యక్రమం వారి పేరుమీద చేస్తే ఆయాప్రభుత్వ ఉద్యోగుల ధర్మమా అంటూ ఏదైనా పెద్దలకే గాని, చిన్నవాళ్ళకు ఏమీ ఉపకారం జరగడంలేదు. నూతుల విషయం లోను, ఇళ్ళ విషయంలోను ఇలా జరుగుతున్నది. ఇదంతా హరిజనుల అభ్యుదయం గురించి Welfare Department వారు చేసే కార్యక్రమాలుచూస్తే తెలుస్తుంది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు ఉన్నటువంటి డైరెక్టరుగారు మంచివారు అవడంవల్ల అన్ని హాస్టల్సు దర్యాప్తుచేసి ఒక రిపోర్టు తయారుచేసి ఇచ్చారు. ప్రభుత్వంవారు అవన్నీ చూచి ఆచరణలో పెట్టి ఉన్నారు. తరువాత ఈ హరిజనులుకూడా మనుష్యులే అని మీరు భావించాలి. నిర్బంధచట్టాలను చేయడంవల్ల లాభంలేదు. అస్పృశ్యతా నిర్మూలన చట్టాలు ఎన్ని చేసినా మాకు న్యాయం జరగదు. మీరు ప్రజలకు ఏదైనాచేయ తలచుకుంటే న్యాయం చేయండి. కాని యీ ఆక్టులు ఎన్ని చేసినా లాభంలేదని చెప్తున్నాను. ప్రభుత్వంవారు ఎవరైనా గ్రామాల్లోకిపోయి చూచి పరిస్థితులను తెలుసుకుంటే తెలుస్తుంది వాళ్ళయొక్క కష్టాలు. ఈ హరిజన వాడల్లో జరుగవలసిన హరిజన డే తాలూకా సెంటరుల్లో ఎక్కడో పెడుతున్నారు. అలా పెట్టడంవల్ల ఏమిటిలాభం? హరిజన వాడలకు వెళ్ళి వాళ్ళ కష్టసుఖాలను చూచి ఏ ఏ గ్రామాల్లో ఎలా అన్యాయం జరుగుతున్నది అని తెలుసు కుంటేగాని ఏమీ ప్రయోజనం లేదు. అందుచేత ఈ హరిజనుల విషయంలో ఈ మినిష్టర్లు ఏమైనా చేస్తారనేది నాకు నమ్మకంలేదు.

(At this stage Sri G. Nagabhushanam occupied the chair.)

గత సంవత్సరంలో ఎడ్యుకేషను విషయంలో ఎంతోమంది దరఖాస్తు ఫారాలకు కలెక్టరుకు వ్రాసుకుంటే, దరఖాస్తుఫారాలు లేవు, మా ఇనస్పెక్టరుకు ఇచ్చాం అడగమని చెప్పారు. ఈ విధంగా 68 మందికి దరఖాస్తు ఫారాలు దొరకలేదు. ఇదేమి న్యాయమో ఆలోచించండి. ఊరికే యిది చేస్తున్నాం, అది చేస్తున్నాం అని మినిష్టర్లు అంటే అవన్నీ కూడా కల్ల, బొల్లి మాటలే కాని ఏమీ లాభంలేదు. వారేమీ చేస్తారని నాకు నమ్మకం లేదు. ఒక్క ప్రకాశం పంతులుగారు చేపితేమాత్రం చేస్తారని నాకు నమ్మకం వుంది. తతిమా మినిష్టర్లు ఏమీ చేయరని నాకు తెలుసు. వెనక గోపాలరెడ్డిగారు కూడా యింతే. అది చేస్తాను, ఇది చేస్తాను, కమిటీని వేశాను అని చివరకు ఏమీ చేయలేదు. హరిజనులమైన మేముకూడా మనుష్యులమని మీ దృష్టిలో వుంటే మీరు హరిజనవాడలకు వెళ్ళి వాళ్ళ కష్టసుఖాలను స్వయంగా చూడాలి. ఈ నాడు హరిజనులు అంతే రిక్షాబండ్లు లాగుకొని బ్రతుకుతున్నారు. అందుచేత ఈ uplift అని చెప్పి, దానివల్ల హరిజనులకు ఏమీ లాభంలేదు. ఈ విషయంలో పంతులుగారు తగిన శ్రద్ధవహించి పని చేస్తారని ఆశిస్తున్నాను. ఇంకను ఎన్నో విషయాలు మాట్లాడవలసి యున్నందున అధ్యక్షులవారిని యింకను కొద్ది టైము యివ్వమని కోరగా, యివ్వజాలకపోయినందుకు చాలా విచారిస్తున్నాను.

* Sri G. NAGESHWARA RAO:— అధ్యక్షా! ఇప్పుడు హరిజన అభివృద్ధికి గాను, 22, 80, 100 రూపాయలు కేటాయించారు. అయితే యీ సొమ్ము హరిజనుల అభివృద్ధికి యేమాత్రము సరిపోదని నా అభిప్రాయము. ఈ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. హరిజన విద్యార్థులు ప్రభుత్వము యిచ్చే స్కాలర్ షిప్పులతో చాలమంది కాలేజీలలో చదువుతున్నారు. మా తూర్పుగోదావరిజిల్లా అమలాపురం కాలేజీలో స్కాలర్ షిప్పులు మొదటి సంవత్సరం విద్యార్థులలో యిద్దరకు మాత్రమే grant చేశారు. ఇవైనా చాల ఆలస్యంగా గ్రాంటుచేశారు. మిగిలిన విద్యార్థులకు రెండవ టర్మ పూర్తిఅవుతున్నా యింకా స్కాలర్‌షిప్పులు గ్రాంటు చేయక పోవడమువల్ల హాస్టలునుండి తొలగించబడడము, అనేక కష్టాలకు గురి కావడము జరుగుతూంది. అందుచేత మిగిలినవారికి కూడా వెంటనే గ్రాంటు చేయాలి.

ఆంధ్ర Medical Colleges లో చదివే హరిజన విద్యార్థులకు సకాలములో స్కాలర్‌షిప్పులు గ్రాంటు చేయకపోవడమువల్ల హాస్టల్ నుండి బయటకు పొమ్మనే పరిస్థితులు, చదువు మానివేసే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయి. అందుచేత ప్రభుత్వమువారు హరిజన మెడికల్ విద్యార్థులందరికి సకాలములో scholarships grant చేయాలని కోరుచున్నాను.

హైస్కూలులో చదివే హరిజన విద్యార్థులు హాస్టల్లో వుంటేనే స్కాలర్‌షిప్పులు యిస్తూన్నారు. లేకపోతే లేదు. ఎక్కువమంది పేద హరిజన విద్యార్థులకు హాస్టల్సులో సీట్లు దొరకక, చదువుకోడానికి డబ్బు లేక అనేక యిబ్బందులు పడుతున్నారు. అందుచేత ప్రభుత్వమువారు హాస్టల్సులో వుంటేనే స్కాలర్‌షిప్పులు ఇస్తాము అనే నిబంధనను తొలగించి హాస్టల్‌లో వున్నా లేకపోయినా పేద హరిజనవిద్యార్థులందరకు స్కాలర్‌షిప్పులను గ్రాంటుచేసే విధానము అవలంబించాలి. యీలు వంటి విధానము అవలంబించినప్పుడే హరిజనవిద్యార్థులకు ఏమయినా మేలుచేసినట్లు అవుతుంది. యీ విధంగా scholarships లేకపోవడం వల్ల చాలమంది విద్యార్థులు middle of the term లోనే చదువు లేకుండా మానివేయాల్సి వస్తున్నది. అందుచేత హరిజన విద్యార్థులకు సకాలములో scholarships grant చేయాల్సినదిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నప్పుడూ ఆంధ్రులు విడిపోయిన తరువాతకూడ అనంతపూర్ కాలేజీలో హరిజన విద్యార్థులకు scholarships grant చేయకపోవడంవల్ల వారిని హాస్టల్సునుంచి వెళ్ళగొట్టబడే పరిస్థితులు ఏర్పడ్డము, అందుచేత అనేకమంది విద్యార్థులు బాధలకు గురికావడము జరిగింది. ప్రస్తుతముకూడా వారు ఎన్నో బాధలు పడుతున్నారు. ఒక్కొక్క సమయంలో ఆలస్యముగా కూడ grants చేయడము జరుగుతున్నది. అందుచేత సకాలములో grants చేస్తేనే గాని సంవత్సరము మధ్యలో చదువు ఆపకుండా వుండుటకు వీలుకలుగుతుంది. ప్రభుత్వము విద్యార్థులకు విద్యాభంగము కలుగకుండా సకాలములో scholarships grant చేస్తారని మొదటి టర్ములోనే grant చేస్తారని ఆశించుచున్నాను. కాకినాడలో పోలిటెక్నిక్‌లో చదువుతున్న ఒక హరిజన విద్యార్థికి స్కాలర్‌షిప్పు రెన్యూవల్ చేయలేదు. పైగా గతములో హాస్టల్‌లో లేకుండా కొన్నిరోజులు బయట

వున్నాడనే కారణంగా ఆ బయటవున్న రోజులకు డబ్బు చెల్లించమని ప్రభుత్వమువారు వత్తిడి చేస్తున్నారు. యీ విధంగా వత్తిడిచేయడము మానివేయ్యాలని, యీ సంవత్సరము స్కాలర్‌షిప్పును రెన్యూయల్ చేయాలని కోరుచున్నాను.

హరిజనులకు ప్రభుత్వము కలగచేసే సౌకర్యాలన్నీ హరిజన క్రైస్తవులకూ కలగచేయాలి. హరిజనులు క్రైస్తవమతము తీసుకున్నంత మాత్రాన్న వీరి ఆర్థికస్థితి ఏమాత్రము మారలేదు. కాబట్టి ఒక బిల్లుగాని ordinance గాని వెంటనే తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. క్రిష్టియనులకు హరిజనులతోపాటు అన్నివిధాల సమానమైన ఏర్పాటులు చేయాలని కోరుచున్నాను. ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో వున్నపుడు యీ విషయములమీద యివే సూచనలను చేశాను. కాని ప్రభుత్వము యింతవరకు ఏవిధమైన చర్య తీసుకున్నట్లు కనపడలేదు.

హరిజన హాస్టల్సు అన్నీ private management క్రింద వుండటంవల్ల హరిజనులకు క్రిస్టియన్లకు సరియైన సౌకర్యములు హాస్టల్సులో వుండడములేదు. Grants రావడంలేదు అనే సాకుతో వాళ్ళను హాస్టల్సులో నుంచి తొలగించడము జరుగుతూంది. ప్రభుత్వము హాస్టల్సుకు యిచ్చే గ్రాంటులలో చాలాభాగము మేనేజర్లు తినేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వమువారు వీరి కష్టములను గుర్తించి private management లను తొలగించి ప్రభుత్వమే హరిజన హాస్టల్సును నడపాలి. లేదా స్థానిక M. L. A. లను ఒక ప్రభుత్వోద్యోగిని విద్యార్థులను మొత్తం 7-8 గురుతో ఒక కమిటీని వేసి ఆ కమిటీ అధ్వర్యాన్ని హాస్టలు నడిచేటట్టు అయినా చూడాలని ప్రభుత్వమువారిని కోరుచున్నాను. యీ విధంగా ఒక కమిటీవేసి హాస్టల్సు మేనేజిమెంటు నడిపినట్లైతే ప్రభుత్వముయిచ్చే డబ్బు చాలవరకు సక్రమముగా యీ హరిజనులకు వుపయోగపడగలదు. ఈ విషయమును ప్రభుత్వము తప్పకుండా యోచించాలని కోరుచున్నాను. నెల్లూరిజిల్లా దర్శితాలూకాలో 5 high schools వున్నవి. వీటికి ఒక హాస్టలుకూడ లేదు. హరిజన విద్యార్థులు ఏవిధమైన సౌకర్యములు లేకుండా అనేక యిబ్బందులు పడుతున్నారు. ఈ schools కు 4, 5 హాస్టల్సు అయినా వెంటనే ఏర్పాటుచేస్తే హరిజనవిద్యార్థులకు చాల వుపయోగపడతాయి. కాబట్టి యీ పని వెంటనే చేస్తారని అభిప్రాయపడుతున్నాను.

The Demand was carried and the Grant made.

DEMAND XXIII—LABOUR INCLUDING FACTORIES

Mr. SPEAKER :—"The question is.

'That the Government be granted a sum not exceeding Rs. 3,31,100 under Demand XXIII—Labour including Factories."

The Demand was carried and the Grant made.

DEMAND XXIV—CIVIL WORKS - WORKS

Mr. SPEAKER :—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 1,54,71,500 under XXIV—Civil Works."

The Demand was carried and the Grant made.

DEMAND XXV—CIVIL WORKS - ESTABLISHMENT AND TOOLS AND PLANT

Mr. SPEAKER :—The question is—

' That the Government be granted a sum not exceeding Rs. 38,76,500 under Demand XXV—Civil Works—Establishment and Tools and Plant."

The Demand was carried and the Grant made.

DEMAND XXVI—CIVIL WORKS - GRANTS - IN - AID

Mr. SPEAKER :—The question is—

That the Government be granted a sum not exceeding Rs. 15,05,000 under Demand XXVI—Civil Works. Grants - in - aid."

The Demand was carried and the Grant made.

DEMAND XXVII—ELECTRICITY

Mr. SPEAKER :—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 48,91,800 under Demand XXVII–Electricity."

The Demand was carried and the Grant made.

DEMAND XXVIII - FAMINE

Mr. SPEAKER ;—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 14,99,200 under Demand XXVII—Famine."

The Demand was carried and the Grant made.

DEMAND XXIX - PENSIONS

Mr. SPEAKER:—The question is—

'That the Government be granted a sum not exceeding Rs. 39,64,200 under Demand XXIX — Pensions."

The Demand was carried and the Grant made.

DEMAND XXX - STATIONERY AND PRINTING

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 7,80,000 under Demand XXX—Stationery and Printing."

The Demand was carried and the Grant made.

DEMAND XXXI - MISCELLANEOUS

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 52,87,900 under Demand XXXI—Miscellaneous."

The Demand was carried and the Grant made.

DEMAND XXXIV - COMPENSATION TO ZAMINDARS

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum of Rs. 8,00,000 under Demand XXXIV—Compensation to Zamindars."

The Demand was carried and the Grant made.

DEMAND XXXV - CAPITAL OUTLAY ON IRRIGATION

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 1,62,71,500 under Demand XXXV—Capital Outlay on Irrigation."

The Demand was carried and the Grant made.

DEMAND XXXVI - CAPITAL OUTLAY ON INDUSTRIAL DEVELOPMENT

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 7,35,000 under Demand XXXVI—Capital Outlay on Industrial Development."

The Demand was carried and the Grant made.

DEMAND XXXVIII - CAPITAL OUTLAY ON ELECTRICITY SCHEMES

Mr. SPEAKER:—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 4,19,25,100 under Demand XXXVIII—Capital Outlay on Electricity Schemes."

The Demand was carried and the Grant made.

DEMAND XL - COMMUTED VALUE OF PENSION

Mr. SPEAKER :—The question is—

"That the Government be granted a sum not exceeding Rs.:3,78,000 under Demand XL - Commuted Value of Pensions."

The Demand was carried and the Grant made.

DEMAND XLI - CAPITAL OUTLAY ON SCHEMES OF STATE TRADING

Mr. SPEAKER :—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 3,71,03,200 under Demand XLI—Capital Outlay on Schemes of State Trading."

The Demand was carried and the Grant made.

DEMAND XLII - LOANS AND ADVANCES BY THE STATE GOVERNMENT

Mr. SPEAKER :—The question is—

"That the Government be granted a sum not exceeding Rs. 1,78,17,600 under Demand XLII—Loans and Advances by the State Government."

The Demand was carried and the grant made.

The Assembly then adjourned to meet again at 6 P. M.

III - GOVERNMENT BILL

The Andhra Payment of Salaries and Removal of Disqualifications Bill—1953

Mr. SPEAKER :—The House will now take up consideration of The Andhra Payment of Salaries and Removal of Disqualifications Bill 1953 (L. A. Bill No. 3 of 1953) as returned by the Governor of Andhra. I have read out the message from the Governor this morning. The House will now proceed to deal with the amendments.

I have promised to give a chance to Sri Vavilala Gopalakrishnaiah to raise a point of order so that he might have the credit of having opposed the Bill.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :-Many, many thanks for the credit you have given me, Sir.

అధ్యక్షా! :—ఇప్పుడు ఈ బిల్లు తీసుకొనివచ్చారు. రికమండేషను పంపడానికి అసలు గవర్నరుగారికి అధికారం లేదని నా contention. గవర్నరుగారు పంపినదాన్ని చదువుతూ 200 సెక్షనుక్రింద పంపారు అన్నారు.

మనీబిల్లును గవర్నరుగారి పునరాలోచనకు పంపుటకు వీలులేదని, ఇది మనీబిల్లు అని వాదిస్తున్నాను. మనీబిల్లు అంటే యేదో వివరంగా తెలియ చేస్తాను. మనీబిల్లు వివరం కాన్స్టిట్యూషనులో Article 199 లో ఉంది.

Art. 199 of the Constitution says:

199 (1): For the purposes of this Chapter, a Bill shall be deemed to be a Money Bill if it contains only provisions dealing with all or any of the following matters, namely,

(a) & (b) ....

(c) the custody of the Consolidated Fund or the Contingency Fund of the State, the payment of moneys into or the withdrawal of moneys from any such Fund;

(d) the appropriation of moneys out of the Consolidated Fund of the State;

ఈ డబ్బు కన్సాలిడేటెడు ఫండులోనుంచి వస్తుంది. కాబట్టి ఇది మనీ బిల్లు అవుతుంది. Only అనే పాయింటుమీద stress చెయ్య ప్రయత్నించ వచ్చునని అనవచ్చు. ఇండియా పార్లమెంటులో చర్చ జరిగినప్పుడు,

"In practice there have been bills which would at first sight appear to be financial bills, which have not been certified by the Speaker as Money Bills. Even only financial bills in some cases are not so certified. The converse is equally true and Bills which do not appear to be financial have been certified as Money Bills."

ఇది ఫైనాన్సు బిల్లుగా ఉంది. ఈ బిల్లును మీరు Salaries and removal of disqualifications etc. bill అన్నారు. కాబట్టి ఇది financial బిల్లు కావచ్చును. Main Point

డబ్బు ప్రధానముగా ఉంది. గాని అప్రోప్రియేషను ఆక్టు క్రిందకు వచ్చింది. ఛార్జి మార్చవలెనంటే అది Money Bill క్రిందకు వస్తుంది. రూ. 27000/- మంత్రుల కోసము అన్నారు. అంటే మంత్రులకు 500/- చొప్పున లెక్క వేసుకొన్నారు అని తెలుస్తుంది. మళ్లా మార్చవలెనంటే Appropriation Act effect చేస్తుంది కాబట్టి ఇది Money Bill అవుతుంది. అంతేకాదు కన్సాలిడేటెడు అకౌంటుకు సంబంధించినది. కాబట్టి ఇది మనీబిల్లు. గవర్నరు దీనిని ముట్టుకోవడానికి వీలులేదు. ఆవిధంగా స్పీకరుగారు రూలింగు ఇవ్వాలని కోరుచున్నాను.

Mr. SPEAKER :— The hon. Member must answer my question. Why did the hon. Member say that this is a Money Bill ?

మీరు Money Bill అని అనడానికి యీ బిల్లు Art. 199 of the Constitution లో ఏ క్లాజు క్రిందకు వస్తుందో చెప్పితే ఇది Money Bill అని రుజువు అయితే త్రోసివేస్తాను.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— 199 C. D. E. క్లాజులు కూడా వర్తిస్తవి,

Mr. SPEAKER :— Does this Bill say that this money shall be withdrawn from the Consolidated Fund? Can the Government draw any money from the Consolidated Fund of the State ? Is there a Consolidated Fund Act passed today ? It is coming only on the 11th January.

Withdrawal of money అని ఉన్నదా ? ఇంకా అప్రాప్రియేషను ఆక్టు ప్యాసు కాలేదు.

Is there a Consolidated Fund Act now ? ఈ రోజువ లేదు కాబట్టి కన్సాలిడేటెడు ఫండులోనుంచి, తీసుకోవాలని ఈ బిల్లులో ఎక్కడైనా ఉన్నట్లు చెప్పగలరా ?

తరువాత Clause (D) లో Charged items Define చేయబడి ఉన్నవి. Ministers' salaries are not a charge on the Consolidated Fund. For Example, స్పీకరు డిప్యూటి స్పీకరు జీతాలు? అలవెన్సులు చార్జిఫండు కాకపోతే Clause (D) క్రిందకు రాదు.

Sri VAVILALA GOPALAKISHNAIAH :— బడ్జటు నడుమను మరేదీ చర్చచెయ్యకూడదని Rule 24లో ఉంది,

9th January 1954]

Mr. SPEAKER:—"199 (d) "appropriation of moneys out of the Consolidated Fund of the State."

(e) "the declaring of any expenditure to be expenditure charged on the Consolidated Fund of the State, or the increasing of the amount of any such expenditure."

Ministers' salaries are not a charge on the Consolidated Fund of the State. The salary of the Speaker and the Deputy Speaker and their allowances are items charged on the Consolidated Fund of the State and the House cannot assent or dissent.

Consolidated Fund మీాదే Discussion చెయ్యవచ్చునుగాని వోటుచేయకూడదు. 199 (E) ఛార్జిచేయబడిన amounts గురించెఉంది.

Sri VAVILALA GOPALAKISHNAIAH:—నా మనవి, చర్చ చెయ్యవచ్చునా, చర్చచేయకూడదా? అనికాదు. First Point Money Bill అవునా కాదా అన్నదే.

Mr. SPEAKER:—There are Money Bills and Bill other than Money Bills. There are Money Bills within the meaning of Art. 199 of the Constitution and there are certain other Bills which are only financial Bills and not Money Bills.

ఇలా ఉన్నాయని ఒప్పుకొంటారా? అది 199 E లో చెప్పబడిన ప్రకారం Speaker, Dy. Speaker జీతాలు, allowances గురించి Assembly ఏమీా నిర్ణయించ నవసరంలేదు. అవి గవర్నరుగారిచే నిర్ణయించబడ్డాయి. అందుచేత ఆ విషయం ఇప్పుడు రాదు. ఇప్పుడు Ministers జీతాలు విషయం దేనిక్రిందకు వస్తుంది? Money Bill, క్రిందకు వస్తుందా? Financial Bill క్రిందకు వస్తుందా?

Sri VAVILALA GOPALAKRISHNAIAH:— నేను నా contention explain చేశాను.

Mr. SPEAKER: మీారు explain చేస్తే నాకు అర్థంకావద్దూ! I have heard the hon Member's contention. He must clear certain points.

Sri VAVILALA GOPALAKRISHNAIAH;— ఇంకొకటి ఏమిటంటే ఈ బడ్జెట్‌లో వచ్చే చర్చ Consolidated

fund కి సంబంధించినది అవుతుంది. ఈ మంత్రుల జీతాలవిషయం కూడా దానిలోకి వస్తుంది దీనికి సంబంధించిన Budget Demand లో కూడా మంత్రుల జీతాలు 500 రూపాయల చొప్పునే చూపించబడి ఉంది. ఇది 24 rule లో ఉన్నది. అందుచేత దీన్ని చర్చించడానికి వీలు లేదు. అసలు తిరిగి Assembly లో ప్రవేశపెట్టకూడదు.

Mr. SPEAKER: మీరు చర్చచేయవచ్చును. నా contention నేను చెప్తాను. నా contention తమరు విన్నతరువాత ఆ point ఎక్కడికి lead చేస్తుందో మీకు తెలిసిందా? Consolidated items మీద discuss చేసుకోవచ్చును. కాని దీనిపై ఓటు చేయ డానికి వీలులేదు. ఈ చర్చ Consolidated amount పైనే అవు తుంది. దీనికి Clause 199 E లో ఎలా ఉన్నదంటే consolidated amount మీద చర్చచేయవచ్చును. ఈ consolidated amount క్రిందకు Speaker's Salary and allowances and Deputy Speaker's salary and allowances, కు మాత్రం సంబంధించినవి వస్తాయి. ఇవి మాత్రం చర్చ అవసరంలేని items. ఇంక Ministers' salaries మాత్రం దీనిక్రిందకు రావు. కాబట్టి Ministers' salaries విషయం, Speaker and Deputy Speaker's salaries and allowances కు సంబంధించిన clause క్రిందకు రాదు. కాబట్టి దీనిని ఇప్పుడు చర్చించవచ్చేమో...

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— Consolidated Fund క్రిందకు ఈ మంత్రుల జీతాల బిల్లు రాకతప్పదు. Money Bill కి సంబంధించినది కాబట్టి ఇది ఒకసారి pass అయినట్లే కాబట్టి దీనిని మరల discuss చేయవలసిన అవసరం ఉండదని నేను చెప్తున్నాను.

Mr. SPEAKER: financial Bills లో రెండు వున్నాయని ఒప్పుకొంటారా?

I am asking the hon. Member, "Are there two kinds of Bills? The term 'financial Bills' includes Money Bills and Bills not defined as Money Bills.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— మీరు ఈ విధంగా కనుక leading యిస్తున్నట్లైతే ఆ points ను

define చేయుడానికి నేను అన్నీ తిరగవేసి వాటిపై argue చేయడానికి చాలా time పడుతుంది. అసలే time అంతా అయిపోయింది.

Mr. SPEAKER : ఇంక మీ time అయిపోయింది.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— Financial Bills రెండు ఉంటాయి. ఇది Money Bill అని నా contention.

Mr. SPEAKER :— Financial Bill అనేది Money Bill కాకపోవచ్చు. Every Money Bill is a financial Bill but not *vice versa*.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఉంటాయండి. ఇది financial Bill న్నా Money Bill న్నా.

Mr. SPEAKER ·— Financial అంటే డబ్బుతో కూడు కున్నవి ; మామూలుగా డబ్బుతోకూడిన Bills వుంటాయి. అవి Constitution లో నిర్వచించబడిన Money Bills కాక పోవచ్చు.

Sri VAVILALA GOPALAKRISHNAIAH :— ఈ మంత్రుల జీతాలబిల్లు financial Bill క్రిందకు వస్తుందా ; Money Bill క్రిందకు వస్తుందా అనేది ఇప్పుడు ఒక Question. ఈ వేళ మనం Removal of Disqualification అనే దానిపై ప్రధానంగా చర్చించుచున్నాము. మనం మంత్రుల జీతాలబిల్లును కూడా, దీనితోబాటు చర్చించాలి అంటున్నారు. కాబట్టి ఇది ప్రధానంగా Money Bill క్రిందకే వస్తుంది. అన్ని ఫైనాన్షియల్ బిల్లులు మనీ బిల్స్ కాకపోవచ్చుగాని, అన్ని మనీబిల్స్ విధిగా ఫైనాన్సు బిల్స్ అవుతవి. ఇది ఫైనాన్షియల్ బిల్లు అయినా కూడా మనీబిల్లే! అయితే ఈ Money Bills అన్నీ Consolidated amount క్రిందకు వస్తాయి.

Mr. SPEAKER :—I don't want to deny Sri Pillalamarri Venkateswarlu a chance to take the credit to himself of having raised this contention but Sri Vavilala Gopalakrishnaiah forestalled him.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఇక్కడ నా credit ఒక్కటే ప్రధానం కాదు. ఇది House యొక్క credit, ఇందులో అందరి credit న్నా, ఈ సందర్భంలో మేము

అందరమూ మీకు సహాయపడుతున్నాము. ఈ విషయంలో ఎక్కువ మంది మాట్లాడవలసి వుంటుంది. దీనిలో Vital point వుంది. కాబట్టి దీనిపై అందరూ మాట్లాడుటకు point of order మీదైనా సరే చాలామందికి అవకాశం యివ్వాలని నేను మనవి చేస్తున్నాను. అందరు సభ్యులు వారివారి ఉద్దేశాలను చెప్పుకోడానికి అవకాశం ఇవ్వాలి.

Sri K. VENKAIAH — ఒక చిన్న మనవి చేస్తున్నాను. మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీరూల్స్ లోని 21 (1) మాటలో ఇలా ఉన్నది.........

Mr. SPEAKER :—I am not permitting the hon. Member and I do not want to convert this into another budget session. అందరూ మాట్లాడడానికి వీలుగాని, అవసరముగాని లేదు. Time చాలా తక్కువగా యున్నది. అయి నప్పటికి ఒక్కొక్క పార్టీ తరఫున ఒక్కొక్కరు మాట్లాడమని కోరు తున్నాను. కమ్యూనిస్టు పార్టీ తరఫున ఏ నాగిరెడ్డిగారో, వెంకటేశ్వర్లు గారో మాట్లాడవచ్చు.

Sri T. NAGI REDDI:— చర్చ జరగబోయేది Vital point కావచ్చు, లేకపోతే సాధారణ విషయమే కావచ్చు. దానిపై నాగిరెడ్డి గారో పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారో ఎవరో, ఒక్కరే మాట్లాడమంటే అందరి ఉద్దేశాలూ ఒక్కరే ఎలా చెప్పగలరు. ఈ విషయమై ఒక్కొ క్కరికి వేరువేరు ఉద్దేశాలు వుంటూ వుంటాయి. నాకు లేని ఉద్దే శాలు వారికి ఎన్నో ఉంటాయి. ఎవరో ఒకర్నే మాట్లాడమంటే, అందరి ఉద్దేశ్యాలు ఒక్కడి బుర్రలో ఎలా వచ్చివుంటాయి? అని నేను అడుగుతున్నాను. అందరి ఉద్దేశాలనూ ఒక్కరు చెప్పడం జరగదు. అందుచేత అందరికీ Point of order మీద ముందుకువచ్చి వారి ఉద్దే శాలను చెప్పడానికి అవకాశం యివ్వవలసిన అవసరం ఉంటుంది. అవకాశం యిస్తే వారి వారి అభిప్రాయములను వ్యక్తం చేసుకోడానికి వీలుటుంది. ఇది చాలా Vital point కాబట్టి దీనిపై అందరూ వారి వారి అభిప్రాయాలను చెప్పడానికి అవకాశం యివ్వవలసి యుంటుంది. అంతేకాని మీరు ఏ ఒక్కరినో మా పార్టీతరఫున మాట్లాడమంటే అదేమీ వీలుగాదు. కమ్యూనిస్టుపార్టీ leader గా నేను ఈ విష యంలో అందరి అభిప్రాయాలను చెప్పలేను. నా పార్టీ సభ్యులు

అందరూ వారి వారి అభిప్రాయాలను యిక్కడ తెలియజేస్తారు. అటు వైపున ఉన్న సభ్యులవలెనే పార్టీతరపున ఎవరో ఒకరు మాట్లాడితే చాలు అని అనుకోను. అంతా Law ప్రకారంగా మాట్లాడడానికి మా పార్టీ సభ్యులు అంతా న్యాయశాస్త్రం చదువుకోలేదు. అటువైపు సభ్యులు చదువుకున్నారేమో కాని, మా సభ్యులు అంతా చదువుకోలేదనుకుంటాను. అందుచేత ఈ విషయంపై వారి అభిప్రాయాలను వ్యక్తిగతంగా ఎవరిమట్టుకు వారిని చెప్పనివ్వాలి వారికి అందుకు అవకాశం యివ్వాలి. ఇదివరలో మద్రాస్ ఎసెంబ్లీ స్పీకర్ గారు ఇటువంటి సందర్భంలోనే ఒక రూలింగ్ యిచ్చారు. ఆయన యిచ్చినటువంటి ruling ప్రకారం ఇలాంటి విషయాలలో ఎవరి అభిప్రాయాలను వారే తెలియపర్చితేనే మంచిది అని వుంది. అందువల్ల మీరు అందరికీ వారి వారి అభిప్రాయాలను తెలియపర్చడానికి ముందుకు వచ్చినవారికి Point of order పైన అయినాసరే అవకాశం యివ్వాలి. మా పార్టీ తరఫున నేను ఈ విషయమై ఏమీ చెప్పదలుచుకోలేదు.

Mr. SPEAKER :—The hon. Leader of the Opposition will at least tell me a rough estimate of the number of members speaking on his side.

Sri T. NAGI REDDI — అధ్యక్షా, ఇదికూడ చాలా కష్టమైనపనే. అసలు నేను ఈ point of order మీద మాట్లాడదలచుకోలేదు. నాకుకూడ మాట్లాడడానికి 2, 3 points ఉన్నాయనుకోండి. అయితే ఆ point మీద మాట్లాడ దలచుకోలేదు. కాని మధ్యలో నాకు ఒక point తట్టింది. మీకు పేర్లు ఇవ్వమంటున్నారు. ఆ విధముగా పేర్లు ఇచ్చినట్లైతే, మొదట నేను మాట్లాడదలచుకోలేదుకాబట్టి నా పేరు ఇచ్చిఉండకపోతే, మరల నాకు మధ్యన ఒక point తట్టినపుడు నేను మాట్లాడుటకు వీలు ఉండదు. ఇతరుల విషయములోకూడ అదేవిధముగా యుంటుంది. నేనంటే ఏదో common-sense తో మాట్లాడదలచాను. ఇతరులు కొంతమంది దీనిని study చేసి, library కి వెళ్ళి గ్రంథాలు ఏవో చూసి prepare అయినటువంటివారు కూడ ఉన్నారు. వారికికూడ మధ్య మధ్యన క్రొత్త points తట్టవచ్చును. ఆలాంటప్పుడు ఎప్పుడు ఎవరు మాట్లాడతారని చెప్పడం సాధ్యంకాదు.

Mr. SPEAKER:—I would make a request to the hon. Members in the Opposition, not to force me to give a chance to every member on their side to speak Leader of the Opposition says the number of members is swelling and points of order are increasing.

Sri PILLALAMARRI VENKATESWARLU.—అధ్యక్షా! విషయములు repeat చేయకుండా point of order మీదనే మాట్లాడుతాము గాని, అనవసరముగా మాట్లాడము. అటువంటిఉద్దేశ్యము లేదు. ఏది సబబు ఏ విధముగా ఆలోచిస్తే సరియైన నిర్ణయానికి రాగలుగుదమనే విషయాన్ని గమనించి, దీనిపైన వివిధ సభ్యులయొక్క అభిప్రాయాలను తెలుసుకొనుటకు వీలుగా మాట్లాడ దలచిన సభ్యుల కందరికి అవకాశ మివ్వమని కోరుతున్నాను.

Mr. SPEAKER:—The hon. Member will please tell me his point.

Sri K. VENKIAH:—అధ్యక్షా, ఈనాటి కార్యక్రమము నకు సంబంధించి రెండు ఎజెండాలున్నవి. మొదటి ఎజండాలో ఉన్నటు వంటిది Budget for the year 1953—54. ఇది ఈరోజు కార్య క్రమంతో పూర్తిఅయిపోయింది. రెండవది Supplemental list of business గా ఇవ్వబడింది. ఈ విధంగా ఒకే దినమునకు రెండు అజెండాలు ఇవ్వడం సక్రమంగాదని మనవిచేస్తున్నాను. ఎందుకనగా rules లో ఈ విధంగా చెప్పబడింది.

Rule 22 (1) of the Assembly Rules says: "A list of business for each day shall be prepared by the Secretary and circulated to all members."

ఈ విధముగా a list of business for each day అని ఉన్నది. అంటే, ఒక దినమునకు ఒక అజెండానే ఉంచవలెనని అర్థమిస్తుంది. కనుక ఈ Supplementary Agenda కు ఇక్కడ అవకాశంలేదు అందువల్ల ఈ చర్య సక్రమంకాదని నా అభిప్రాయం. దీనికి మీ రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా, ఈ Bill Money Bill అవునా కాదా అని ఆలోచించ వలసి యున్నది.

Mr. SPEAKER.—That point has already been clarified.

9th January 1954]

Sri PILLALAMARRI VENKATESWARLU:— దానినే మరోవిధంగా, మరో angle లో ఆలోచించి చెప్పుతున్నాను. ఇది మీా అందరికీ, అంగీకారంగా ఉంటుందను కొంటున్నాను. ఇప్పుడు ఇది Money Bill అవునా కాదా అనేటటువంటిది ప్రధానంగా తెలుసుకోవలసి యున్నది. మనము ఇదివరకు ఎన్నో Money Bills చూచాము. అంతేకాకుండా ఈ Appropriation Bill కూడ చూస్తున్నాము. కనుక ఈ Money Bills యొక్క స్వభావం ఏమిటో మనము బాగా ఆలోచించవలసిన అవసరమున్నది. ఇది "A Bill to provide for the salaries and allowances of Ministers, the Speaker and the Deputy Speaker, Parliamentary Secretaries and Members of the Legislative Assembly of the State of Andhra and for the removal of certain disqualifications." అని ఉన్నది. దీనిని ఏ రూలు క్రింద ఏ సెక్షను క్రింద ప్రవేశపెట్టారని అడుగుచున్నాను. ఇది మామూలుగా Minister - in - Charge నుంచి గవర్నరుగారి Message లేకుండా, Cabinet తరఫున రాలేదు మామూలుగా అయితే ఉదాహరణకు తుంగభద్రా ప్రాజెక్టు బిల్లుగాని, Estate Land Abolition Bill గాని, Forest Bill గాని, Rent Reduction Bill గాని, ఇటువంటివి Concerned Minister, గవర్నరు గారి message లేకుండనే, straight గా ప్రవేశ పెట్టటం చూస్తున్నాము. ఇంతకుపూర్వం ఆ practice ఉన్నది. కాని ఇక్కడ ఈరోజున ప్రవేశపెట్టిన బిల్లు అటువంటిదికాదు దీనిని గవర్నరు యొక్క special message తో తీసుకువచ్చి పెట్టారు. ఆలాంటి Bills కూడ, అనగా గవర్నరుగారి message తో ప్రవేశపెట్టబడు చుండెడివి "On the recommendation of the Governer" అని సూచించుచున్న వాటినికూడ చూస్తున్నాము. ఆలాంటివి ఒక ప్రత్యేక section క్రింద తీసుకువచ్చి పెడుతున్నారు. ఈ Bill ఏ section క్రింద పెడుతున్నారో, గవర్నరు message ఏవిధంగా ఉందో దాన్ని చదువు తున్నాను.

"In pursuance of Art 207, clause (3) of the Constitution of India, I, C. M. Trivedi, Governor of Andhra, hereby recommend to the Andhra Legislative Assembly the consideration of the Andhra Payment of Salaries and Removal of Disqualifications Bill, 1953."

కనుక మామూలుగా Money Bills కాకపోయినట్లైతే గవర్నరు recommendation తో పనిలేదు. మద్రాసు అసెంబ్లీలో జరిగినటువంటి విషయాన్నికూడ తెలియజేస్తాను. మద్రాసులో కూడ ఇటువంటి బిల్లు ద్వారానే మన జీతాలు pass చేసుకొన్నాము. ఆ సందర్భములో ఒక ordinance పెట్టడం, తరువాత గవర్నరు ప్రత్యేక message తో ప్రవేశపెట్టడము చూశాము. ఆ message కూడ చూపిస్తాను. అది ఈ విధంగా ఉన్నది.

"Mr. SPEAKER — I have to announce to the House that I have received the following messages from His Excellency the Governor of Madras.

(1) xx xx

(2) In pursuance of Article 207, Clause (1) of the Constitution of India, I, Krishna Kumarsinhji Bhavsinhji, Governor of Madras, hereby give my recommendation to the introduction in the Madras Legislative Assembly of the Madras Payment of Salaries and Removal of Disqualifications Bill, 1951, and in pursuance of clause (3) of the said Article, I also recommend to that Assembly the consideration of the said Bill."

దాంట్లో Article 207, (1) and (3) క్రింద ఆబిల్లును మద్రాసు అసెంబ్లీలోకి తీసుకువచ్చి introduce చేయడం జరిగింద. అయితే ఈ బిల్లు ఈ వేళ Article 207, Clause (3) క్రింద తీసుకువచ్చి పెట్టారు. ఈ సందర్భంలో Clause (1) and (3) ఏమి చెప్పుతారో, తెలియజేస్తున్నాను.

207 (1) of the Constitution, says —

"(1) A Bill of amendment making provision for any of the matters specified in sub clauses (a) to (f) of clause (1) of article 199 shall not be introduced or moved except on the recommendation of the Governor, and a Bill making such provision shall not be introduced in a Legislative Council.

(3) A Bill which, if enacted and brought into operation would involve expenditure from the

Consolidated Fund of a State shall not be passed by a House of the Legislature of the State unless the Governor has recommended to that House the consideration of the Bill ''

కనుక మనము చూస్తున్నది ఏమిటంటే ఈ బిల్లును మద్రాసు అసెంబ్లీలో Clause (1) and Clause (3) క్రింద తీసుకువచ్చిపెట్టారు. కాని ఇక్కడ, దీంట్లో Clause (1), mention చేయకుండా, Clause (3) క్రిందమాత్రము పెట్టారు. అంటే యీ బిల్లుపాసు అయితే Consolidated Fund లోనుంచి expenditure చేయాలని అవుతుంది. ఇప్పుడు Article 199 (c) refer చేయబడి అందులో clear గా ఉన్నది.

199 (c)

"the custody of the Consolidated Fund or the Contingency Fund of the State the payment of moneys into or the withdrawal of moneys from any such Fund.''

దీనికి సంబంధించి మంత్రుల జీతాలుగాని Speaker జీతంగాని మెంబర్ల జీతాలుగాని ఈ Consolidated Fund నుంచే draw చెయ్యాలి. Consolidated Fund లేనప్పుడు గవర్నరుగారు certify చేయడం జరిగింది.

Sec. 43 (1) of the Andhra State Act says :—

"The Governor of Madras may, at any time before the appointed day, authorise such expenditure from the Consolidated Fund of the State of Andhra and the Consolidated Fund of the State of Madras as he deems necessary for a period of not more than 4 months beginning with the appointed day pending the sanction of such expenditure by the Legislature of the State of Andhra or the State of Madras, as the case may be,''

Andhra State Act Consolidated Fund లో నుంచి నాలుగు నెలలవఱకూ గవర్నరు ఖర్చుపెట్టవచ్చును. Consolidated Fund ఉన్నది. దానిలో sanction ఐనది. Consolidated Fund లేకపోతే ఎట్లా ఖర్చుపెట్టగలం? అది లేకపోతే మనం జీతాలు తీసుకుండే

వాళ్ళమే కాము. మనకు ఈ కుర్చీలూ బెంచీలు వచ్చేవి కావు. Madras Government sanction చేయడం ఐనది. దాన్ని ఖర్చుపెడుతున్నాం. ఇప్పుడు జరిగేది 3 వ Sub-Clause క్రింద అని చెప్పారు. అది Money Bill అని Speaker చెప్పారు. అది మీ దృష్టికి తీసుకువస్తున్నాను. Madras లో ఈ బిల్లు ఒక message తో Council కు పంపారు, అందులో యీ విధంగా వుంది.—

"Mr. CHAIRMAN: I have further to announce that I have received the following messages from the Hon. the Speaker, Madras Legislative Assembly, dated 31st August 1951.

(1) I transmit a copy of the Madras Payment of Salaries and Removal of Disqualifications Bill, 1951 as passed by the Assembly on the 31st August 1951 and signed by me for the recommendations of the Council.

(2) I certify that this is a Money Bill within the meaning of Article 199 of the Constitution of India.

Art. 199 (g) "Any matter incidental to any of the matters specified in sub-clauses (a) to (f)."

దీంట్లో Madras Speaker కు ఏవిధమైన అనుమానం రాలేదని తేలింది.

దేని క్రింద తీసుకువచ్చారు? Consolidated fund 3 (1) (7) క్రింద Madras లో pass చేయడం జరిగింది. Clause 1 for the introduction of Consolidated fund. ఖర్చుచేయుటకు clause 3 ఉపయోగపడుతుంది. 199 తో పోల్చి చూచినప్పుడు ఒక విషయం కనిపించుతోంది. అది చదివి చూపించుతాను చూడండి. "A Bill shall be deemed to be a Money Bill if it contains only provisions dealing with all or any of the following matters, namely ఏమిచేసినారు A, B, C, D చివఱకు G లో ఏమి వ్రాసినారు. Any matters A to F అని mention చేసియున్నది. ఇప్పుడు ఇదిమాత్రం Consolidated Fund అని చెప్పబడియున్నప్పుడు అది Consolidated Fund కు సంబంధించిన విషయం. ఇది Money Bill మాత్రమే అవుతుందిగాని, కాదని అనుకోవడం పొరపాటు. మరో విషయం కూడా తమదృష్టికి తీసుకురాదలచినాం. ఇది Money Bill కాకపోయేటట్లయితే గవర్నరు ముద్రతో ఎందుకుపంపించారు. గవర్నరు

ఎలాంటిబిల్లు పంప్రతాడు? Madras Legislative లోనే కాదు. భారతదేశంలోనేకాదు ప్రపంచంలో ఎక్కడనైనా గవర్నరు ప్రత్యేకంగా recommendation తో ఎందుకు పంపుతాడో. Money Bill కాక పోతే, ఇంకొక బిల్లు introduce చేస్తారా? అదృష్టవశాత్తో, లేక దురదృష్టవశాత్తో ఈ Assembly Session మన salaries తో start ఐనది. కానప్పుడు 20 clause క్రింద వస్తుంది. దాని అర్థం ఏమిటి? లేకపోతే ఇంకోమార్గంలేదు. ఇంకొక విషయం. మనం May's Parliamentary Practice నుంచి తీసుకుంటున్నాం.

Page 79 లో Money Bill అంటే ఏమిటో, దేనిని Money Bill గా construe చేస్తున్నారో చెప్పారు. అది Russia నుంచో. China నుంచో వచ్చించికాదు. సంజీవరెడ్డిగారు దీనికి ఒప్పుకోవచ్చును.

(page 779 of May's Parliamentary Practice - 14th Edn.)

"The ordinary parliamentary signification of the expression is not very strictly defined. Without inquiring into its earlier meanings, a money bill has meant, since the establishment of modern financial procedure (that is to say for the last hundred years or more, primarily a bill originating in a Committee of the whole House appointed with the royal recommendation. But it is also sometimes used as meaning a bill originating in the Committee of Ways and Means. Thus, in its widest sense, it means a bill the main purpose of which is either to impose a charge upon public funds or to impose a charge upon the people, i.e. a tax."

మనజీతాలు కూడా Charge upon Public funds క్రింద వస్తాయి.

"A parliamentary Money Bill may be certified by the Speaker as a Money Bill if its provisions deal only with the imposition of charges, but it will not be certified if it contains provisions dealing with any other matter except subordinate matters incidental to such charges""

May's Parlimentary Practice లో కూడా Money Bill అంటే ఏమిటో ఖచ్చితంగా చెప్పాడు. తరువాత 'disqualification of the member ఒకటి వున్నది అని సంజీవరెడ్డిగారు సూచిస్తున్నారు. "And the removal of such disqualification" అన్నారు. అదికూడా incidental matter సంబంధంలేనిది కాదు. దీన్ని బట్టి ఇది ఖచ్చితంగా Money Bill అని అర్థం అవుతుంది. దీన్ని Money Bill కాదని గవర్నరు message లేకుండానే సంజీవరెడ్డిగారు ప్రవేశ పెట్టలేక పోయినారు.

Sri B KRISHNAMURTHY RAO -On a point of order, Sir, సంజీవరెడ్డిగారి explanation లేకుండా జవాబు చెబుతున్నారు.

Sri T. NAGI REDDI — సంజీవరెడ్డిగారంటే మంత్రిగారని అర్థం.

Sri PILLALAMARRI VENKATESWARLU :— ఊరుకోండి, కృష్ణమూర్తిరావుగారికి జవాబుచెప్పేది ఏమిటి; దీన్ని Money Bill గానే ప్రవేశపెట్టినారు. నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రం దీని విషయం serious గా ఆలోచించకుండా ఆఫీసువారు ప్రవేశపెట్టినారు. ఏదో haphazard manner గా దీనిలో వున్న పేరు చూసుకున్నా members salaries కి వున్న disqualifications తొలగించడానికి అని వుంటే తొలగిస్తారు. దీన్ని దృష్టిలో పెట్టుకోకుండా ఇది Money Bill కాదు అనడం సరికాదు. "charged amount" అనివున్నది. అదిస్పీకరు డిప్యూటీస్పీకర్ల జీతాల విషయం కూడా ఈ బిల్లులో వున్నది. కొంత charged; కొంత charged కానిదిఅంటున్నారు. ఏ ఇతరబిల్లు ఈ విధంగా వుండదు. ఈ బిల్లు Art. 196 క్రింద ప్రవేశపెట్టబడింది. దీన్ని దానిక్రిందనే ఎందుకు ప్రవేశపెట్టినారు? మీరు ఈబిల్లును ఎలాగైనా ఎప్పుడైనా Pass చేసుకుంటారు. సందేహం లేదు. ఇచట సరియైన traditions స్థాపించవలసిన అవసరం వున్నది. ఈ House అభిప్రాయాన్ని గౌరవించి సరియైన traditions స్థాపించడానికి వీలైన నిర్ణయం చేయాలి. విశ్వనాథంగారికి అంతా తెలుసును. ఈ 1000 పేజీలలో ఎక్కడ ఏమివుందో వారికి తెలుసు. Practice, చట్టం, Commonsense అంతా నేను చెప్పినదానికి అనుకూలంగా వుంది. మళ్ళీ session లో దీనికి అభ్యంతరం లేకపోతే ప్రవేశపెట్టవచ్చు,

ఈ బిల్లును తిరిగి ఇప్పుడు ఈ రూపంగా ప్రవేశపెట్టకూడదనే నేనుఅనేది. ఈ విషయంలో గవర్నరుగారికి Cabinet సరియైన సలహా ఇవ్వలేదని చెబుతూ ముగిస్తున్నాను.

Sri K. KRISHNA RAO:—అధ్యక్షా, financial Bill అనేది ఒకటి Money Bill అనేది ఒకటి అనే distinction draw చేయడం జరుగుతుంది. Art. 207 (1) అనేది Money Bill కు సంబంధించినది అని, Art. 207 (3) అనేది financial Bill కు సంబంధించినది అని అగుపిస్తూంది. అయితే Financial Bill అంటే Appropriation Bill అని తెలుపవచ్చు. కాని నిజానికి finance Bill అనేది much more a Money Bill. Money Bill ను 1000 చేత గుణిస్తే అది financial Bill అవుతుంది. అంటే Appropriation Bill అనేది, నూరురెట్లు Money Bill అన్నమాట.

ఈ విధమైన distinction constitution లో ఎక్కడా లేదు. యీ విషయం Article 207 పరిశీలిస్తే తెలుస్తుంది. ప్రతి బిల్లుకు మూడు stages వుంటాయి. Introduction consideration and passing అని ఆ విధంగా అర్థంచేసుకొంటే, Art. 207 (1) introduction కు సంబంధించినది. Money Bill, financial Bill అని Constitution లో ఎక్కడ ఎవిశేషమైన distinction draw చేయబడలేదు. Introduction కు సంబంధించినంత వరకు Money Bill అనండి financial Bill అనండి Art. 207 (1) వర్తిస్తుంది. Introduce అయినంత మాత్రాన pass చేయడానికిలేదు. Pass చేయడం Art. 207 (3) క్రింద జరగాలి. ఈ రెండు sub-clauses వకదానికి వకటి విరుద్ధమనికాని, అవి separate అనికాని చెప్పవీలు లేదు 207 (1) and 207 (3) the one is the complement of the other. యీ విషయం, యిటువంటి బిల్లునే, ప్రవేశపెట్టేముందు, మద్రాసు శాసనసభకు Governor గారిచ్చిన message లో clear గా వుంది.

"Mr. SPEAKER — I have to announce to the House that I have received the following messages from His Excellency the Governor of Madras,

(2) In pursuance of Article 207, Clause (1) of the Constitution of India, I, Krishna Kumarsinhji Bhavsinhji, Governor of Madras, hereby give my recommendation to the introduction in the Madras Legislative Assembly of the Madras Payment of Salaries and Removal of Disqualifications Bill, 1951, and in pursuance of clause (3) of the said Article, I also recommend to that Assembly the consideration of the said Biil. "

"Art. 199 (c) the custody of the Consolidated Fund or the Contingency Fund of the State, the payment of moneys into or the withdrawal of moneys from any such Fund."

"It is an interpretation or corollary to Art. 199 (c)."

Art 207 (3) ప్రకారం ."A Bill which if enacted and brought into operation would involve expenditure from the Consolidated Fund of the State"

Art 207 (3) is complement or a corollary to Art. 199 (c) గా భావించవలసి వుంటుంది. Money Bill అనేది Art. 207 (1) కు సంబంధించినది ; Art. 207 (3) ఏదో imaginary financial bill quite apart from the Money Bill - కు సంబంధించినది అనే వ్యాఖ్యానానికి అవకాశం Constitution లో ఎక్కడా లేదు. దీనికి authority Governor of Madras ఇచ్చినదే. Speaker గారు ఏమైన distinction చేసారా ? ఇలావుంది.

"Mr. CHAIRMAN ;—I have further to announce that I have received the following messages from the Hon. the Speaker, Madras Legislative Assembly, dated 31st August 1951.

(1) I transmit a copy of the Madras Payment of Salaries and Removal of Disqualifications Bill, 1951 as passed by the Assembly on the 31st August 1951 and signed by me for the recommendations of the Council.

(2) I certify that this is a Money Bill within the meaning of Article 199 of the Constitution of India.

Subsequent message లో ఏమి చెప్పారంటే Art. 207 (3) క్రింద అని Governor దానిని Council కు పంపారు. Council

consider చేయాలి అని Governor గారు పంపించారు. ఇక్కడ కూడా perfectly clear గా వుంది కాని ఎక్కడా ఏమీ clarity లోపంగాని confusion కు తావుకాని లేదు. Art. 207 (1) introduction of the Bill కు సంబంధించినది ; Art. 207 (3) consideration కు సంబంధించినది. Two distinct stages of a Bill తర్వాత గవర్నరు, Money Bills కు assent, refuse చేయకూడదు అనే విషయముయొక్క importance చాలా గొప్పది. 1935 Act తీసుకుంటే Governor assent విషయములో financial Bill విషయంకాని except financial Bill అని ఆ ఆక్టులో కాని ఏమీలేదు. Art. 200 లో " if it is not a Money Bill " అని Constituent Asesmbly నిర్ణయించింది. మన constitution చాలా విషయాలలో 1935 కి copy యే. కాని అనేక alterations చేశారు ; deliberate గా చేసారు. మన దేశ చరిత్రలో councils, taxes ను తగ్గించడం, ఆ taxes హెచ్చింపమని Governor - General, అట్టి బిల్లులను తిరిగిపంపడం 1935 ఆక్టు క్రింద అంతకుముందు జరిగిన ఘటనలు ఉన్నాయి. దీనిపై, ఉదాహరణకు, Salt tax గూర్చి తీవ్రమైన ఆందోళనవచ్చింది. యీ ఆందోళన జాతీయోద్యమపోరాటం, వీటి ఫలితంగా, taxation measures గూర్చి, Assembly నిర్ణయిస్తే, దానిని assent refuse చేయడానికిగాని, Reconsideration కు తిరిగి పంపడానికిగాని గవర్నరుకు అధికారం లేదని Money Bills విషయంలో 1935 ఆక్టులో లేని నూతన షరతును Constitution లో ఏర్పాటు చేశాను.

దీనికి rights of the Assembly తో సంబంధం వుంది ఇది చాలా స్పష్టంగా వుంది. యీ Bills ను మనం చేస్తే, తర్వాత ప్రమాదాలకు దారితీస్తుంది. రేపటిదినం భూమిపన్నుపై Surcharge, Bill రావచ్చు. దానిలో tax rate మనం తగ్గించి ప్యాసుచేయవచ్చును. అప్పుడు ఆ Bill ను పన్ను హెచ్చుచేయుటకు reconsider చేయమని తిర్గి Assembly కి, గవర్నర్ పంపుటకు ఏవిధంగా వీలులేదో, reconsider చేయుమని తిరిగి మనకు పంపుటకు గవర్నరుకు ఎట్టి అధికారం లేదు. అదే విధంగానే, యీ బిల్లుకు assent refuse

చెయుటకుగాని, ఒక విషయంలో ఒక tax వక rate of expenditure ఇంత వుండాలని నిర్ణయించి అసెంబ్లీ ప్యాస్ చేసిన తరువాత తిరిగి దాని విషయమై reconsider చెయ్యమని గవర్నరు చెప్పడానికి అవకాశం లేదు. కాబట్టి దీనిని rule out చెయ్యమని కోరుతున్నాను.

Sri R. LAKSHMINARASIMHAM DORA :— Mr. Speaker, I may be permitted to say a few words. The Bill before the House is in two parts, one relating to fixing of salaries for Ministers and the other relating to removal of disqualifications. These two parts compose the Bill. That we must be certain about. I am sorry we are discussing a matter not tenable and relevant to the point at issue. Hon. Members have been quoting several sections which are only appropriate for Bills being transmitted from one House to another. For our purpose we have got a specific section, i. e. Article 200 of the Constitution. When one part of the Bill which relates to the fixing of salaries is a Money Bill, the argument that it is a Money Bill is tenable. Still we have got the other argument. If it is *only* a Money Bill - the word 'only' should not be lost sight of. Let us concede the argument put forth by my friends that one portion of it is a Money Bill because it authorises the drawing of moneys from the Consolidated Fund for payment to the Ministers. But still we have got the word 'only' there. If the Bill is confined only to the item of salaries, all these arguments would have been relevant. But we have got one more part 'removal of disqualifications, So taking these two parts together, the Speaker has got to give his ruling that it is only giving power and it is within the competence of the Governor to remit the Bill for reconsideration. Therefore, I submit that all these arguments are unnecessary. Article 200 is definite on the matter. If it is only a Money Bill, the Governor is precluded from remitting it for reconsideration. Where it is not *'only a Money Bill'* the Governor is within his rights to remit it to this House for reconside-

ration. I therefore request the Speaker to give a ruling that it is not '*only a Money Bill*' and that it is within the competence of the Governor to remit it to this House for reconsideration.

Sri PILLALAMARRI VENKATESWARLU :—కౌన్సిలుకు గవర్నరు message పంపించలేదు. వచ్చింది అంటున్నారు. అది ఏ మాత్రమూ కాదు. బిల్లు ప్రవేశపెట్టేముందు చెప్పారు. ఈ message చదవబడింది, ఆయన చెప్పినట్లు కౌన్సిలుకు గవర్నరు గారు పంపించలేదు.

Mr. SPEAKER :—I have heard enough. I am not allowing any further discussion on this. Opposition లో వున్న మెంబర్లు ఈ విషయంలో చాలా శ్రమపడ్డారు. ఎంతో శ్రద్ధ తీసుకుని authorities quote చేశారు. Law ప్యాసయినవారు కాకపోయినప్పటికి ఇంత శ్రమ తీసుకున్నందుకు సంతోషిస్తున్నాను. అయితే legal training వారికి లేకపోవడంవల్ల కొంతవరకు సరిగా చెప్పలేకపోయినప్పటికి వారి కృషి చాలా హర్షింపదగ్గది. సభవారి ఎదుట వున్న ప్రశ్న ఏమంటే ఇది Money Bill అవునా కాదా. Money Bill అయితే మాత్రం గవర్నరుగారు దీనిని తిప్పి పంపించడానికి వీలులేదు. ఈ సభ దానిని ప్యాస్ చేయడానికి వీలులేదు. ఇది నిర్వివాదమైన విషయం. ఇది Money Bill అని వాదోపవాదాలు తీవ్రంగా జరుగుతున్నాయి. ఈ బిల్లును వెనుకనే ప్రవేశపెట్టారు. ఇది శెక్షన్ 207 (3) క్రింద ప్రవేశపెట్టినట్లు గవర్నరుగారి recommendation వుంది. "Recommended to the Legislative Assembly the consideration of the Andhra Payment of Salaries anb Removal of Disqualification Bill; 1953 in pursuance of Art. 207 of clause 3 of the Bill."

శ్రీ కృష్ణారావుగారు మాట్లాడుతూ financial Bill అన్నా Money Bill అన్నా ఒక్కటేనని దానికి distinction without any reference to Art 207 వ ఆర్టికల్‌లో financial Bill అని ఉపయోగించారు అన్నారు. ఇక్కడ financial Bill అన్నా, Money Bill అన్నా యీ రెండూ డబ్బుతో సంబంధించినవే కాబట్టి ఈ రెండూ ఒక్కటే అంటున్నారు. శాసనసభలో Bills ప్యాసు చేసే

టప్పుడు మనకింతకంటె లా తెలియవలసిన అవసరం లేదు. చట్టంలో ఎక్కడెక్కడ ఏ మాట ఉపయోగించాలో తూచి వెయ్యాలి. బంగారం తూచే త్రాసుకైనా తేడా వుండవచ్చేమోగాని, చట్టములలో వున్న మాటలను తూచేదానికి అంతకంటె సున్నితమైన త్రాసు కావాలి. దీనిని లా డిపార్టుమెంటు తీసుకురావాలి. అందువల్ల శాసనసభ ఒక చట్టం ప్యాసుచేస్తే ఏ మాటా పొరపాటుగా ఉపయోగించారనడానికి వీలులేదు. కాని ఒక్కొక్కసారి ఒకమాటను ఒకచోట ఒకతరహాగాను వేరొకచోట మరొక తరహాగాను ఉపయోగిస్తే బహుశః ఉపయోగించ వచ్చు. అదే విధంగా ఒకేఅర్థంతో వున్న విషయాన్ని ఒకచోట Money Bill గాను వేరొకచోట financial Bill గాను జరగడం సంభవించదు. Money bill ను 199 ఆర్టికిల్ మాత్రమే define చేసింది. 207 (1) వ ఆర్టికల్ financial Bill కు సంబంధించింది మాత్రమే. ఒకచట్టానికి అర్థంచెప్పవలసి వచ్చినప్పుడు వారు ఆ మాటయొక్క అర్థం పూర్తిగా తెలుసుకుని ఆ యీపదాలకు ప్రత్యేకంగా నిర్వచనం వున్నదని చూచుకోవాలి.

